UNIVERSAL LIBRARY
OU_206038
UNIVERSAL LIBRARY

OSMANIA UNIVERSITY LIBRARY

Call No T.81.6 S94S Accession No

Author సుబ్రహ్మణ్య : దేవర

Title

This book should be returned on or before the date last marked below

వెల 1—4—0

# [illegible]

విద్వత్కవిరత్న
ముత్య సుబ్బారాయ దైవజ్ఞమణిచే
రచియింపబడి

సహృజకవితాదురీణ కావ్యకళాపోషక అభినవభోజ
శ్రీ భూపతిరాజు రామకృష్ణరాజుగారి
ప్రోత్సాహ సహాయ్యములవలన


పాలకొల్లు, భానూ ప్రెస్ నందు ముద్రింపబడియె.





**1955**



(సర్వహక్కులు రచయితవే)



వెల 1—4—0

# పరిచయము

'మహాకవి' 'విద్వత్కవిరత్న' శ్రీముత్యసుబ్బారాయ 'దైవజ్ఞమణి' గారికవిత రసవచ్ఛబ్దశోభితంబును మృదుమధురము భావప్రౌఢి సంవిధాననైపుణియుఁ గల దని వీరి బిరుదములే వీరిచే నిదివరకు రచింపఁబడి విద్వన్నుతిఁగన్న 'భక్తితత్త్వసుధాలహరి' 'హితైషిణి' 'విదుషి' 'నిశ్శ్రేయసానందము' మున్నగు గ్రంధ రాజములే తెలుపక తెలుపును. వీరియిప్పటి రచనయగు 'సంవర్ధనము' అనునీసద్గ్రంధమును సోదర సోదరీలోకమునకుఁ బరిచయ మొనరించుటకు సంతసిల్లుచున్నాఁడను. ఇందలి కవిత్వము సరసమును, సమంజసలును, సన్మార్గబోధకమును, సమ్యగ్గారామండితమును నైతిర్దుష్టమును నిఖిలవిబుధరంజకము ననుట నిర్వివాదము పాండితీ గరిమఁ దొరఁగి కవిత పెడదారిఁబట్టి వాసి బాసినయీకాలమున నిట్టిసద్గ్రంధములఱుదు. గతానుగతికముగా నపారమార్థికమార్గమున విశృంఖలముగా బోవుచున్న నేటిభారతజాతి కిది గొప్పసందేశము నొసఁగఁగలదు. ఇక్కాలమునని ట్టి యుద్గ్రంధములనునుఁ సుకవితల్లజులనుఁ గడుంగడు నవసరము సాధారణజనులు మొదలు బాధ్యతవహించు ప్రజ్ఞావంతులవఱకు సమస్త స్త్రీపురుషులు గుర్తించి వర్తించవలసిన చక్కనివిషయములు సుధా మధుర ధారాశుద్ధితోనిందు చిత్రింపబడియున్నవి.

ఇట్టిగ్రంధములవలన నేగదా 'విశ్వశ్రేయఃకావ్యం' అనుటొప్పుచున్నది ? యిది విద్యార్థులకేగాక ధర్మపిపాసువులెల్లరకు మార్గదీపకమై యలరారి దేశాభ్యుదయమున కెంతయుతోడ్పడును. అనేక భాషాకోవిదులును, విశేషశేముషీవిశాలురును ధర్మప్రబోధక కావ్యరచనాధురీణులునగునీగ్రంధకర్తయితోధికముగా దేశ భాషాసేవల చేయగలశక్తిసామర్థ్యముల ప్రోత్సాహసాహాయ్యము లనుపరమేశ్వరుడును ప్రజానీకమును వరలింపఁజేయఁగలరనినావిశ్వాసము.

శ్లో॥ గంభీరం సరసం ప్రగాఢకవితారామం కవీ నా మపి
స్వాద్యం పూజ్య మిదం విభాతి నితరాం సంవర్ధనీనామకం
భవ్యాలంకృతి శోభితం రుచిరవాఙ్మాధుర్యయుక్తం సుధా
ధారాసేక మివ ప్రశస్త మనసా మానందసంధాయకం

శ్లో॥ చిరం జీయా దేషా ఘనగుణగణానా మతిశయాత్
చిరం జీవ్యాత్ పృథ్వ్యాం, విబుధ ! భవదీయా సుకవితా !
గిరాం దేవీ విద్వద్ద్విజవర కపేశాన రసనా
సరోవీచీహంసీ జయతి జగతీ భాగ్యవిభవా

శా॥ సత్యంబైన కవిత్వ ధర్మముల మీ సంవర్ధనం బెంతయే
నత్యానందముఁ గూర్చు సద్రచన నైమె స్వాంతంబులన్ దేర్చుటన్
స్తుత్యం బంచు వచించు నార్యతతి సంతోషాదరాశక్తులై
యత్యంతామల ముత్యవంశ్య గుణగేయా! సుబ్బరాయాహ్వయా !

D. A సోమయాజి M A
Head of M. Dep W D. B. కాలేజి
ఐ ము ప ల ల

మ॥ లలితంబున్ సరసంబుఁ బ్రౌఢ మమితోల్లాసప్రదంబున్ విని
ర్మలమున్ మోహనమున్ సమంజస మసామాన్యంబు మాన్యంబు ని
స్తులగంభీర మలంకృతిస్ఫురితమైనీ కైయిత యు
జ్జ్వలవృద్ధిన్ గనె ముత్యవంశమణి ! సుబ్బారాయధీరాగ్రణీ !

కవిరత్న, అవధానిపంచానన
శ్రీ. కాకర్ల కొండలరాయశయావధాని

ఈ 'సంవర్ధన' పద్యకావ్య మామూలాగ్రముగ నరయుభాగ్యము కలిగినది. ధారాళమగుశయ్యతో, సుఖావగన్యము లగుపదములతో మనోజ్ఞ మగుభావములతో ఆరంభము నుండి తుతిదాఁక నేక విధమున నున్న యిట్టి కావ్యము లరు దని చదివినప్రాజ్ఞులు గ్రహింపకపోవరు. ఇందలికథ యంతయు స్వకపోలకల్పితము. ప్రకృతమున దేశమునందు బొడఁగట్టు ననేకదోషముల కిది దివ్యౌషధము. భారత జాతీయత కాలవాలను, నైతిక, ధార్మికవిషయముల కాటపట్టునై యీకావ్యము గ్రంథకర్తకుఁగల దేశాభిమానము ధర్మాసక్తిని బ్రకటించుచు నీకావ్యము నూతనమార్గమున నడచినది. కావ్యమునిర్వచనమయ్యుఁ బఠితకు వచనకావ్యము చదువునప్పటిసౌలభ్య మాద్యంతము లభింపకపోదు. అనేకబిరుదముల నంది బహుస్వకపోల కల్పిత పద్యకావ్యములకు ధర్మప్రబోధకగ్రంథములను అమలినధారతో నాకర్షణీయముగ రచించి బహుకాలమునుండి యాంధ్రలోకమునఁ బ్రఖ్యాతివహించిన యిక్కవినిగూర్చియుఁ గావ్యమునుగూర్చియు నేఁడు ప్రసంగింప బూనుట పరిహాసాస్పదము కాకమానదు.

భాషనిస్పష్టము, మఱియు లలితము, భావములు పవిత్రతమంబులు దేశభక్త్యుద్దీపకములు. యిట్టికావ్యములు విద్యార్థిలోకమున కెంతయునుఁపకారము లని వేఱె చెప్ప నక్కఱలేదుగదా! విశ్వవిద్యాలయ పాఠ్యపుస్తకనిర్ణయసమితివా రిట్టికావ్యముల కవలంబ మొసఁగుచో విద్యార్థిజనముల కుపకరించుమాత్రమే కాక గ్రంథకర్తకును ప్రోత్సాహ మిచ్చినవా రగుదు రని నావిశ్వాసము.

ఇట్టిప్రోత్సాహమే కలుగుచో నీకవి యింకను నెన్నికావ్యకుసుమములచే నాంధ్రసరస్వతి పాదకమలములఁబూజించునో కదా !

విద్వత్కవిశేఖర, కవితాభూషణ
విద్వాన్, వెంపరాల సూర్యనారాయణశాస్త్రి
శ్రీకోనసీమభానోజీరామర్సుకళాశాల పండితుడు
అమలాపురం.

1. భక్తితత్త్వసుధాలహరి:-సు - 350 పద్యములు. భక్తిత్రయస్వరూపము, దేహత్రయవిచారము, అవస్థాత్రయవిమర్శనము, జీవేశ్వరనిర్ణయము, నిగ్రహవివరణము, మాయానిర్వచనము, కర్తృనిరూపణము, యుక్తపురుష లక్షణము మున్నగు జ్ఞేయవిషయము లనేకములు సనవాధానముగా ననేకవేదాంతక్లిష్ట సందేహములు, సులభముగను సురుచిరముగను విశేషపరిభాషాపదరహితముగ ప్రార్థనారూపమున రాయబడినది. వెల రు 0-12-6

2. హితైషిణి :- సు-550 పద్యములలో 6 గుచ్ఛముల గ్రంథము. ఆత్మవిద్యా విశేషమేమి ? దానిపొందుటెట్లు ? రాగద్వేషాదులననేమి ? ఏఘనులుసైతము వీని వలన యెట్లుపాడయిరి? నిర్మలత అననేమి ? ప్రతిజీవియు ఆనందమునే ఏలకోరును సాధారణముగా తదన్యములనే ఏలపొందుచుండును? ఆనందముయొక్క సత్యస్థానమేది ? తదాప్తిసాధనమేది ? మానవాతీతమగు నొకశక్తికలదనినమ్మనేల ? తాదాత్మ్యమననేమి ? జీవునికి ప్రపంచములో సంబంధమేమి ? జ్ఞానభూమికలనెట్టిది ? మతమననేమి ? దీనికి ప్రస్తుతవైజ్ఞానిక ప్రపంచమునగల స్థానమెట్టిది ? దీనికిని మానవాభ్యుదయమునకు గల సంబంధమేమి ? కవినాయక నృపులకర్తవ్యమెట్టివి ? సంపూర్ణమానవలక్షణమేది ? ఈ మున్నగు సంగతులు తేటతెల్లముగ నిందు తెల్పబడినది. చక్కనియుపమానములతో సరసమగు శైలితొ సన్నుతిగన్నది.

వెల రూ 1-0-0

3. నిశ్శ్రేయసానందము ;- సు – 500 పద్యములతో 5 ఆశ్వాసములకథ. కుటుంబజీవనమున ఆదర్శప్రకారప్రవర్తనముసాధ్యమా యనువిషయము చక్కని స్త్రీ పురుష నియమములు నీతులతో సరళముగా ననేక సద్విషయ సంకలితమై యొప్పును. వెల రూ 1-0-0

4, విదుషి :- సు 800 పద్యముల ఏడు ప్రకరణములనవల. సాధారణ దైనందిన జీవితమున జ్ఞానశాస్త్రప్రోక్తమార్గముల సంచరించుట సాధ్యమాయను విషయమును చక్కగా తెల్పుచు ననేక నైతిక, సాంఘిక, ధార్మికాది క్లిష్టసమస్యల విపులీకరించి కథలోని సర్వపాత్రల చివర ఆధ్యాత్మిక పరముగా సమన్వయించిన సరసమును సమజసము నైన సచ్చరిత్రము వెల రు 2-0-0

వలయువారు

ముత్యసుబ్బారాయుడు

పాలకొల్లు.

(పశ్చిమ గోదావరి జిల్లా.) అని వ్రాయవలెను

# విజ్ఞప్తి

## మిత్రాన్వయము

క॥ శ్రీ పెఱుఁగ, యశము వరలన్
బ్రాపించి యెసంగ నాఁడునాఁటికి వసతుల్
భూపతిరాజాన్వయు లిల
దీపింతురు క్షాత్రవంశదీపకళికలై 1

మ॥ మఱియున్ సింహపురీసమీపమున గ్రామంబుల్ సహస్రంబు లిం
పు రహింపన్ బదునైదువందల సమల్ పూర్వంబు పాలించి రం
టరయన్ భూపతిరాజరాజులుగ నాఖ్యన్ సార్థకంబై కడున్
వరలన్ భూపతిరాజనామము ఘనప్రఖ్యాతి నుల్లేఖ్యమై 2

మ॥ తగ నం దిద్దరు సోదరుల్ క్రమత సిద్ధాంతాహ్వయగ్రామ మే
గి గురుప్రాభవ మంది రాపయిని సక్తిన్ జేరి రందొక్క రి
ఖ్యుఁ గడున్ బొందగ ఖండవల్లి, నటులే మోదంబునన్ వచ్చి ని
ల్చెఁ గుటుంబాన్వితుఁడై కుముదవల్లిన్ దద్వితీయుండిఁకన్ 3

ఉ॥ భూపతిరాట్కులాబ్ధిపరిపూర్ణహిమాంశుఁడు రామకృష్ణరా
జేపున భూమిఁ బెంపఁ దలఁ పెంతయు భాసిల బల్లిపాడునన్
బ్రాపు వహించెడిన్ గుముదవల్లిని వీడ్కొని పూర్వమందుఁ ద
న్నైపుణికిన్ గృషీవలు రనంతముదంబుధి నోలలాడఁగన్ 4

గీ॥ కటకసంస్థాన మందు నఖండయశముఁ
బడసి యున్నట్టి మంతెనాన్వయమువారి
మేనయల్లురై మించు నమేయఘనులు
వీరు సత్యసంధులు దానవీరవరులు 5

కం॥ అన్నిట వీరల కన్నను
మిన్నగఁ గడువన్నెఁ గన్న మిండఁడు కృష్ణా
ఖ్యన్నుతుఁడు తత్సుతుఁడు కొనె
నన్నారిన్ లక్ష్మినరసమాంబన్ సతిగన్ 6

ఉ॥ ఉన్నది లేదు నాక తమ కున్నసమస్తము సద్ధికోటికిఁ
మిన్న కొసంగుచుందు రను మేలియశంబునుఁ బొందు వీర ల
త్యున్నతకీర్తిఁ దా తనయు నొంది రహో! పెదరామకృష్ణరా
జున్నవమోహనాంగుని విశుద్ధగుణాన్వితధీరసంగునిన్ 7

సీ॥ ద్వారకాతిరుమలఁ దనరారుసత్ర మే
చిన్మాత్రు వితరణచిహ్న మగునొ
శివదేవుచిక్కాలఁ జెలఁగుదేవు రథ మే
ధీరాత్ము దాతృత్వదీప్తఫలమొ
ధర నెన్నొ యుభయగోదావరీమండలాం
తరశిలాపథము లేదను ఘనత
యన్నదానాదిదానానీకపరితృప్త
జననుతి కేయశస్వాంతుఁ డిరనొ

గీ॥ ఇట్టి గుణతేజుఁ బెదరామకృష్ణరాజు
ఘూదనార్జనపరుని సమ్మోదకరుని
గాయకకవీంద్ర పండితకాండగణ్యు
క్షత్రియవరేణ్యుఁ గూర్చి పల్కంగఁ దగదె

ఉ॥ ఆయమలాత్మపుత్త్రుఁడు బుధాంచితమిత్త్రుఁడు నైనసూర్యనా
రాయణరాజనాముఁడు స్ఫురద్గుణధాముఁడు సత్యకాముఁ డా
ధీయుత రాఘవాఖ్యయువతీమణిఁ జేరి సుఖాలఁ గేరి య
త్యాయతలీలఁ దేరె స్వకులాగతకీర్తినిఁ బూర్తిఁ బెంచుచున్ 9

గీ॥ విమలదంపతులై యొప్పు వీరి తనయుఁ
డిపుడు వాండ్రములంకలో నెసఁగు నట్టి
యాశ్రితామలభూజుఁడు నపరభోజుఁ
డిద్ధతేజుఁ డీశ్రీరామకృష్ణరాజు 10

మ॥ ఘనచిత్తుండును శాంతరూపుఁడును శ్లాఘాపాత్రుఁడై యొప్పు నీ
యన మాతామహుఁగా నెఱుంగ నగు నుద్యత్కీర్తి నేలూరిపా
టినివాసున్ నరసింహరాజజగజెట్టిన్ మంతెనాఖ్యాతవం
శ్యుని లక్ష్మీనరసాంబికావిభుని దైవోపాసనాశీలునిన్ 11

మ॥ ప్రతిభన్ బిన్నమరాజవంశమణియై భాసిల్లు భవ్యుండుఁ గీ
ర్తితలక్ష్మీనరసాంబికాహృదయనీరేజార్కుఁ డర్థాఢ్యుఁడున్
జతురాత్ముండుపమాక వేంకటపతిరాజశ్రేష్ఠుఁ డౌ శిష్టస
మ్మతనిష్ఠాళిగరిష్ఠుఁ డొప్పెడిని శుంభల్లీలమై మామగన్ 12

గీ॥ నడిమిలంకను వెలసి యనంతకీర్తిఁ
దనరు ఘనులు పిన్నమరాజు దంపతులకుఁ
గలిగి యున్నసుభద్రాఖ్యఁ గాంత కరము
నెలమిఁ గైకొనె మనరామకృష్ణరాజు 18

కం॥ పతిపెదవి కదల కుండఁగఁ
బతిమతిలోఁ దోఁచురీతి వర్తిలి పతికిన్
బతికుల మంతటికిని స
మ్మతి హితగౌరవతతులను మానిని పెంచున్ 13

గీ॥ ఆసుభద్రామహాదేవి యమృతహస్త
మామెయాదర మనుకంప నత్యమలత
నయ వినయ సత్య శీలాద్యనంతగుణము
లెత్తి పొగడనిబందుగుల్ హితులుఁ గలరె ? 15

గీ॥ కాంచఁగల రామెసద్గుణగణము లెల్లఁ
దన్మనఃకాంతుసద్రచితంబ యగుచుఁ
గ్రాలు నల "వేణుగాన" సత్కావ్యమందుఁ,!
బతిమతికి నెక్కు సతి కాదె పరమసాధ్వి! 16

చం॥ చతురవచోవిలాసి గుణసాంద్రుఁడు వేంకటనృసింహరాజధీ
యుతుఁ డనుజుఁడుగా వెలయు నొప్పగు సద్గుణరాజితాత్మ ల
య్యతులపవిత్రి వేంకటనరసాంబ సుభద్రయు సుందరాంబయున్
జతురుఁడు రామకృష్ణుని కెసంగిరి సాధ్వులు సోదరీమణుల్ 17

సీ॥ నిరతతారకమంత్రనియతి వేంకటసత్య
సూర్యనారాయణాఖ్యార్యనుతుఁడు
గణనీయసుమతి వేంకటకృష్ణరాజును
సరస సీతారామచంద్రరాజు
రాజవిద్యార్జనాగ్రధితమానసుఁ డౌచుఁ
గ్రాలెటి బలరామరాజవరుఁడు
విబుధాళివిఖ్యాతవిమల వివేక గు
ణప్రవీణుఁడు విశ్వనాథరాజు

గీ॥ వంశవిఖ్యాతివర్ధకప్రబలసుగుణ
రంజితుఁ డుదయభాస్కరరాజఘనుఁడు
పుత్రవరు లౌచుఁ గ్రాలఁ సమ్మోదజలధి
నెంతయునుఁ దేలు మనరామకృష్ణరాజు 18

మ॥ అలలక్ష్మీనరసాంబ, రాఘవమ, సమ్యగ్వర్తి యానచ్యుతాం
బ, లసల్లక్షణ సుందరాంబయును శుంభత్పుత్రికల్ వీరి కు
జ్జ్వలధీయుక్తపవిత్ర లౌనుభయవంశఖ్యాతిసంవర్ధనా
మలసద్వర్తన లౌపతివ్రతలు సంపత్ప్రాభవోపేతలున్ 19

ఉ॥ ఇంతులమేలుబంతి యగు నెంతయు వింతగ నింత నంత నీ
చెంతనుఁ గాంతియున్ విమర చింతన నుంత కొరంత లేక నీ
మంతిని గ్రాలుచుంట ననిమాన్యులె యెంతురుసూర్యకాంతమున్
బంతముఁ బట్టి యీమహితు పంచమపుత్రి గుణాలనేత్రినిన్ 20

కం॥ విమలగుణరూపవిశ్రుత
'విమలా'ఖ్య తనూజ మిగులఁ బిన్నవయసునం
దమరత్వ మొందె, వ్రాసిరి
'విమలా స్మృతి' పేరఁ బద్యవితతిని వీరల్ 21

సీ॥ మొదట భ్రాతకుఁగాను వదలి పిదపఁ బాదు
కల నిచ్చి రాజ్య మాఁకట్టికొంట
తాను భార్యనుఁ గూడి తమ్మునిసి నొంటిమై
వనికి రా నిచ్చుగర్వంపుఁబనికి
నెత్తిపా లిచ్చెడి యింతిఁ బూతన ప్రాణ
ములఁ దోడ్కొనిచిన పోతరమున
నుచ్చఁ బూనియును నామయవంతుఁడై ప్రభు
త్వము విడక నరాళి వ్యథల నిడుట

గీ॥ రామ కృష్ణ రాజు లెట్టు ధరణి జనించి
ప్రథితరాజన్యగానప్రభవము లొంది
నారి విడు ఖగన్నై లంకఁ జేరి కడల
నిట్టు లొప్పెడి శ్రీరామకృష్ణరాజు

కం॥ మురళీకృష్ణశతకమును
సరసగతిని 'వేణుగాన'సత్కావ్యంబున్
విరచించినకవిశ్రేష్ఠుం
డరయఁగఁ గృతిపతియుఁ గర్త యై విలసిల్లున్ 23

కం॥ వరవారణాసికులభా
స్వరుఁ డౌ నరసింహశాస్త్రి వ్రాసిన గణనీ
యరచన "యయాతిచరిత్రము"
సరసతఁ గృతిఁ గొనిరి వీరె సౌమ్యులు మెచ్చన్ 24

గీ॥ 'సమాజకవితాధురీణుఁ' డన్ సౌరు, నెల్ల
'మొదలఁ గావ్యకళాపోషకుఁ' డను పేరు

నటులె 'యభినవభోజుఁడే' యనెడి బిరుద
మిద్ధగతి నొందె శ్రీరామకృష్ణరాజు 25

గీ॥ పూఁదుపురి నొకసుకవిసన్మానసభకు
వీర లధ్యక్షులుగ వచ్చి వెడలు వేళఁ
బూర్వమైత్రిని మద్గృహంబునకు వచ్చి
యని రిటులు ప్రసంగవశంబున ననుఁ గాంచి 26

సీ॥ "జ్యోతిషప్రజ్ఞ ప్రసంగంబు వచ్చెనా
క్రిక్కిఱింతు రెదిరి గర్వంబు నెల్ల
హూణభాషావాద మొదవంగఁ గలిగెనా
యబ్బురం బందింతు రఖిలజనుల
నాశుకవిత్వావకాశంబు తనరెనా
మెప్పు నొందఁగలారు మేటిసభల
చిత్రవిచిత్రమౌ చిత్రపరిశ్రమల్
నెఱపఁగ మీ మతి మెఱయు మరియు

గీ॥ పటుతరాద్వైతవిజ్ఞానభవ్యదివ్య
గాఢవిషయసద్బోధన కాలములను
నిస్తులానందలహరినిన్ దేల్చి బుధుల
మిగుల మెప్పించి చొక్కించి మెలఁగఁగలరు 27

గీ॥ ప్రథితరీతి "విద్వత్కవిరత్న" మనియు
నలఘు "దైవజ్ఞమణి"యు "మహాకవి" యని
బహుబిరుదు లొందితిరి, ముత్యవంశగేయ!
సుజనకాండవిధేయ! శ్రీసుబ్బరాయ! 28

గీ॥ అమల "భక్తితత్త్వసుధాలహరి"యు "విదుషి"
యు నల "నిశ్శ్రేయసానందమును" "హితైషి
ణి" యును మున్నగు కృతుల నెన్నిక రచించి
విబుధవరుల మన్నన లంది వెలసినారు 29

కం॥ ధారాశుద్ధియు భావగ
భీరత మృదుమధురపటిమ విపులత ప్రౌఢిన్
సారస్యముఁ గల మీకవి
తారీతి రచింపు డొకకథన్ నిపుణమతిన్ 30

కం॥ తద్రీతి మీ రొనర్చెడి
త్వద్రచితగ్రంథ మేను ద్వరలోఁ దమినిన్
భద్రముగ మీదుపురినే
ముద్రింపించెదను మిత్త్రమోదం బలరన్ 31

చం॥ వనము తటాకమున్ నిధి ప్రబంధము దేవళ మగ్రహారమున్
దనయుఁడు నాగ నే డగు విధమ్ముల సంతతు లుర్విఁగీర్తిని
ల్పిన వరకుండు మర్త్యుఁడుదివిన్, మితమైయొకచోఁ గ్రమంబునన్
జనఁగలకీర్తి నే, కద యొసంగుఁ బ్రబంధము తక్కనన్నియున్!

సీ॥ రమ్యహర్మ్యసుఖాప్తిఁ గ్రాలు జితకుబేర
పాళికిఁ బుట్టిల్లు పాలకొల్లు
సకలకళాప్రపోషణచణ మయ్యు సం
పద్వృద్ధి వర్ధిల్లు పాలకొల్లు
అవిరళదానధర్మానీకసద్యశో
భరితమై భాసిల్లు పాలకొల్లు
వర్తక నర్తకకీర్తిఁ బూర్తిఁ గొన బొం
బాయి యే నాఁ జెల్లు పాలకొల్లు

గీ॥ పృథుల పశ్చిమగోదావరీ సమాఖ్య
మండలాంతర్గతం బయి యుండి పెల్లుఁ
దల్లలితఫలతతి కెల్ల దుల్లసిల్లు
ప్రథితసంతానముల కిల్లు పాలకొల్లు!

కం॥ లక్ష్మీలక్షణలక్షిత
లక్ష్మను భాసిల్లుపురిఁ జెలంగెడిమీ కిం

కీ ర్త్యాస్థలి సుం త్తైనను
లక్ష్మీస్సాహాయ్య మేల లాతుల వలనన్ ? 34

కం॥ ఐనను మీరు రచించిన। వాని సమస్తంబు మిగుల వరుసం దలిర్పన్
బూనిక మాతృశ్రియులే। కా నల్వుగ ముద్రణంబు గావించిరొగిన్"

మ॥ అని యా ధీరుఁడు పల్కె నొక్క కథ నేఁ బ్రారంభముం జేసి వెం
టనె వాకృచ్చితిఁ దీనిఁ బద్యముల నంతిన్ వీని నాలించి య
చ్చనకున్ వెచ్చమునిచ్చి యచ్చముగ మచ్చున్ జూపెఁబొచ్చెంబులే
ని నిరాడంబరసచ్చరిత్రమునకున్ విద్యామహాసక్తికిన్ 38

కం॥ అత్యల్పకాలమందు న। గత్యముగా నప్రయత్నగతి వ్రాయుట స్థా
లిత్యముదొరలినవిబుధ। స్తుత్యులుమన్నింపఁగోరుదును వినయమునన్

కం॥ వ్యక్తుల నెవ్వరి మదిఁ గొని। సక్తినిది రచింపఁ బడమి సర్వజనుల స
ద్భక్తిని వేడెద నిం దెది। వ్యక్తులపైఁ బెట్టుకొనక వాస్తవమరయన్

మ॥ పరమేశుండు దయావలోకనమునన్ వర్ధిల్లఁ గాఁ జేసి యు
ర్వరఁ గాపాడుసుగాత వీరలను దద్వంశీయులన్ భూరిభా
స్వరసంపత్ పరితోషితాత్ములుగ విద్యాత్ప్రాభవోపేత భా
సురమర్యాదల దానశౌండిమను సంశుద్ధాయురభ్యున్నతిన్ 39

శ్లో॥ సూర్యేందావారబుధేజ్య శుక్ర శని రాహ్వాదిగ్రహాశ్చ, త్రియ
స్త్రింశత్కోటిసురా, దిగీశ్వరగణాః, బ్రహ్మాదిమూర్తిత్రయం
దీర్ఘాయుర్ధనభూమ్యనామయయశఃపుత్రప్రభావాన్ భృశం
తన్వానః పరిపాలయన్తు కృపయా తం తత్ప్రజాం సంతతం 40

చం॥ రయము నయమ్ము సుం బ్రియము రాజిలఁ బుస్తకమచ్చువేసి శ్ర
ద్ధయు ఘనగౌరవం బెసఁగఁ దత్క్షణమిచ్చిన భానుముద్రణా
లయపతిఁ గామిశెట్టిసుకులప్రవరుం డగు రామచంద్రభూ
రియశుని శ్రీశు డోముఁ గడుఁ బ్రేమ నొసంగి సుఖాయురున్నతుల్

ముత్య సుబ్బారాయుడు

# కర్తృవంశము

శా॥ శ్రీమద్వేదశిరఃప్రబోధితవచశ్శ్రీభోధనాధుర్యుఁడై
ధీమత్ స్తోముఁడు సర్వకర్మవిదుఁడున్ దీవ్యత్తపశ్శాలి స
ర్వామర్త్య స్తుతభూరిసద్గుణగణోద్యత్ప్రాభవభ్రాజితుం
డై మాన్యేశ్వరుఁడౌ వశిష్ఠుఁ డతులఖ్యాతి న్వెలుంగొందెడున్ 1

గీ॥ అతివిమల మైన శాంతశ మాదిసుగుణ
మంజరీకర్షిత సకలామర్త్యమర్త్య
భోగజాలురై యశమునుఁబొందఁగనిరి
ధీవిశాలత మించు మైత్రావరుణులు. 2

గీ॥ వేద వేదాంగ వేదాంతవివిధమార్గ
విమల బోధనవర్తనసుమహితచరి
త్రాఢ్యుఁ డన నొప్పి కడు మెప్పు నొంది మిగుల
నెగడి పొగడునుఁ గాంచె. గౌండిన్యమునియు. 3

శా॥ ఏగోత్రంబిల వీర లాదిఋషులై యేపార నొప్పారు నా
త్యాగౌదార్యరమాపునీతవిలసత్కౌండిన్యగోత్రంబునన్
జాగున్ ముత్యసమాఖ్యుఁగ్రాలు నొకవంశం బందు జన్మించె నెం
తే గో మొందుచుఁ బుల్లయాహ్వయుఁడు సర్వేశప్రపత్తిన్ గతుల్

చ॥ అల హిమశైలజామృదుహృదంబుజ నాయక పాదవారిజా
తలలిత బంభరుండయి సదా నిగమాగమ దివ్యపాండితీ
విలసితుఁడైన యవ్విమలవిప్రునికిన్ నరసాంబకున్ మహో
జ్జ్వలమతు లిర్వు రాత్మజులు సంభవమందిరి దృగ్యుగంబునాన్ 5

చం విమలవివేకి యవ్విదిత వేద్యుఁడు వేంకటరామసోమయా
జి మొదటిపుత్త్రుఁడై యశముఁజేకొని యజ్ఞముజేసి మించెఁ, దా
నమలమతిన్ ద్వితీయుఁడు మహత్తర సూనృతవాగ్విలాసియై
విమలయశోన్నతిన్ గనెను వేంకటరామసమాఖ్యుఁడెంతయున్ 6

కం॥ ఆ వేంకటరామునకును
నా విమలుని వెలఁది సుబ్బమాంబకుఁ గొడుకున్
దేవీత్రితయం బన మువు
రావిర్భావంబు నంది రాత్మజలు లలిన్ 7

గీ॥ ధాతకరువులలోన విఖ్యాత దాన
ధర్మములుఁ జేసి మించిన దైవసముఁడు
మాన్యగుణుఁడు సుబ్బారాయ మహితకీర్తి
యలమి వేంకటరాముని జ్యేష్ఠసుతుఁడు. 8

ఉ॥ శ్రౌతమునందు స్మార్తమునఁ జక్కనిపాండితిమించి సర్వసం
ప్రీతిమెలంగి క్షీరపురిఁ బెద్దగఁ గ్రాలిన సుబ్బరాయ వి
ఖ్యాతుని కల్ల సోమమ్మయు నా నరసాంబయు లక్ష్మిదేవియున్
బూతలు సోదరీమణులు భూరియశఃపరిపూర్ణ లెంతయున్ 9

శా॥ స్ఫారోదారము నింద్రసేవిత ఝరీసంపృష్టగోదావరీ
తీరం బందుఁ బవిత్రమై మిగుల నుద్దీపించుచున్ బ్రఖ్య పం
చారామంబులలోఁ ఘనంబయిన క్షీరారామ సప్పట్టణం
బై రాజిల్లు నివాసమీవిమల విఖ్యాతప్రభాభాసికిన్ 10

సీ॥ "భూసురాన్వయ శుక్తిముక్తాఫలంబు నా
జనియించి యామ్నాయసమితి నెల్ల
సాంగార్థముగఁ దాము చదివి శిష్యాళికి
నధ్యాపనము చేసి రార్యసభల
కాటకంబున నొక్క కణమైన యర్థుల
కిడని చో దివ్యాన్న మిడిరి వీరు
వేంకటరామాఖ్య వెలసె నెవ్వారు ధాత్రి
వితరణమ్మున గర్ణు వెరఁగుపఱచి 11

గీ॥ ఆయనకు సుబ్బరాయాఖ్యు డవతరించె
జీర్ణ దేవళముల బాగుచేయుటలును
పేదలకు వివాహములు గావించుటలును
పెరకు సాయపడుటలును వీరి వేడ్క." 12

శా॥ ఆవంకన్ సుకవీంద్రు లెందఱో తదీయంబౌ చరిత్రంబు సం
భావింపన్ గనియున్ నిగర్వియగు సుబ్బారాయ ధీశాలి సీ
తా వామాంగిని సాధ్విగాఁ గొని సుపుత్రీ శ్రేష్ఠులన్ ముగ్వురన్
దావాహ్నిత్రయ మట్లు కాంచి ఘనమోదం బొప్పఁగా వర్ధిలెన్

శా॥ శ్రౌతస్మార్తములందు వైద్యమునఁ జంచద్ధర్మశాస్త్రంబునన్
జ్యోతిశ్శాస్త్రమునందుఁ బ్రజ్ఞఁ గడు విజ్ఞుల్ మెచ్చఁగాఁ బొంది వి
ఖ్యాతిన్ గాంచెను రామలింగలసదాఖ్యన్ జ్యేష్ఠుఁ డాముగ్వురన్
జేతోమోదముగాఁగ జేకొనితమిన్ శ్రీసుబ్బమాంబాసతిన్ 14

ఉ॥ కోరితనంతనే నడచి కూరిమిఁ జాపపయిన్ బరుండి వే
నూరికిఁ బోయివచ్చు నొక యోధునిమాదిరి బంధుమిత్రులన్
జీరి యొకక్కరిన్ గని ప్రసిద్ధములౌ హితముల్ వచించి యే
వారును బల్కరించకుడు వంతను చెందకుడంచుఁ బల్కి సు
స్ఫారమనంబుతో నుపనిషత్పఠనంబొనరించి ప్రాణముల్
ధీరత వీడు నీఘను సుధీమహిమోన్నతి ప్రస్తుతిన్ గనెన్ 15

కం॥ ఆ ముగ్వురిలో గనిష్ఠుం
డౌ మాన్యుఁడు వేంకటరామయాఖ్యుఁడు వెలయున్
గామేశ్వరీ సతీయుతుఁ
డామోదకరాంతరంగుఁడతిధృతిఁ ఘనుఁడున్ 16

చం॥ నిజపురి కేబదామడను నిల్వగనైన వృత్తి పైకొనంగ న
క్కజముగ నప్రయత్నముగఁ గానగనౌ తన దత్తపుత్త్రితోఁ

డఁ జను వుమీఱఁబల్కుచు హతాద్విధి, శాంతముమీరఁ దారకో
గ్రజపముతో మృతింగను నఖండపవిత్రుఁడు తన్మహాత్ముఁడున్

ఉ॥ స్థాయదమేయకీర్తియు నవార్యమనసనుదార్ఢ్యశోభితుం
డాయతలౌకికాగ్రణినిరంతర తారకనామచింతనా
మేయ మతిప్రభాసురుఁడు మేదురవర్తనుఁడైన సూర్య నా
రాయణమూర్తి మజ్జనకు డందున మధ్యముఁ డుత్తమాత్ముఁడున్

చం॥ తలగడ ఎత్తు సాల దిట దాపుగనుండు మటంచుఁ బిల్చి ని
శ్చలమతి నాయొడిన్ దలనుఁజక్కఁగఁజేరిచి జ్యేష్ఠసోదరుం
డెలమిని వేదశిష్యములు నింకొకప్రక్కనుఁ దారకంబు నేఁ
బలుకుచునుండ సర్వహితబంధులుఁ జుట్టును జేరినిల్వ గుం
డెళపయిఁజేయి వైచికొని రీవిగ శాంతమనంబుతోఁడఁ బ్రో
జ్జ్వలగతిఁ దానుఁదారకముఁబల్కి యకుంఠితహాసవక్త్రుఁడై
యలఘువిధిన్ శరీరమును హాయిగ స్వీయగృహంబునందు ని
స్తులగతివీడు మజ్జనకుఁ దోరపుఁబుణ్యముఁ బ్రస్తుతించెదన్ 19

ఉ॥ న్యాయపథానువర్తిని యనంతమహీసురదేయునిస్తులా
మ్నాయచయున్ దపోనిధి ననారతవైదిక ధర్మశీల ధౌ
రేయు సమస్తసద్గుణగరిషు విశిష్టుఁదుష్టు నూర్యనా
రాయణ దీక్షితాహ్వాయు ధరామరవంశవరిష్టుఁ దండ్రిగన్ 20

ఉ॥ వేదనగంబుఁగాగ బృధివీతల మందు సమస్తదిక్కులం
దాదరగౌరవాదుల మహత్తరుఁడౌ కనకావధానియున్
మేదురకీర్తియుక్తుఁడు నమేయమహోత్తమ ధర్మకార్యదీ
క్షాదళితాఘుజాలుఁడగు కామయయున్ బినతండ్రిలౌతగన్ 21

సీ॥ జ్యోతిష భైషజ్య సత్కవిత్వకళాప్తిఁ
గ్రాలెడి వేంకటరమణమూర్తి

అమలిన సంస్కృతవ్యాకరణాది శా
స్త్రముల బోధించిన రామమూర్తి
అతులోపనిషదర్థతతిని హిందీఁ బ్రిజ్ఞ
నలరారు సూర్యనారాయణుండు
ఆస్థానమున భూరియశమందుచున్న సం
గీతశాస్త్రజ్ఞుండు కృష్ణమూర్తి 22

గీ॥ భాగ్రితలుఁగఁగాగ్రిలఁ గాల్నాధభట్ట వంశ
దీపమైన కామేశ్వరీదేవి తనదు
సాధ్విఁగాఁగఁ జేకొనుచు మజ్జనకుఁడెలమి
సర్వవిధ సౌఖ్యజాలము లుర్విఁగనియె 23

ఉ॥ ఈశ్వరభక్తినిన్ గడు నిజేశ్వరభక్తినిమించి సౌమ్యగా
విశ్వనుతాఖిలార్యగుణపేటిగ మేటిగ సాటివారిలో
శాశ్వతకీర్తినిన్ గనిన సాధ్వికి నాజనయిత్రియైన కా
మేశ్వరినిన్ మదీయపిత నెంతయుభక్తిఁ దలంచిఁ మ్రొక్కుదున్

క॥ వినయముభక్తియురక్తియు। బెనగొన బిట్టభినుతింతు విమలతరయశో
ధనులును విజ్ఞానఖనులు। ననగా ఘనవినుతిగన్నఁయట్టి పితరులన్

శా॥ శ్రీరామున్ హృనయాభిరాము త్రిజగజ్జేగీయమానపవిత్రా
పారాముఁ బరధీలలాము మునిసమ్యక్స్తోము సీతాసతీ
స్ఫారానందదనాము నీలజలదశ్యాముస్ బలోద్దాము దు
ర్వారారాతివిరాముఁ గొల్తు జయసంపద్వృద్ధు లేపొందఁగన్ 26

కం॥ ఏవిఘ్నము లేకుండఁగ
వే విజయము కలుగుకొఱకు వివిధవిబుధ సం
సేవితపావన మగునీ
శ్రీవిఘ్నేశ్వరపదంబుఁ జేరి నుతింతున్ 27

గీ॥ మతిని సమ్మతి నిలిపి సన్నుతి నొనర్తు
నతులితాజ్ఞానతిమిర మార్తాండకిరణ
మైన భారతీ దివ్యాంఘ్రి లభినుతింతు
నమలమృదుకవిత్వప్రవాహంబు దొరఁగ 28

ఉ॥ సద్గురువర్యులన్ మిగుల సన్నుతిఁ జేసి నవీనపూర్వభా
స్వద్గణనీయధీరకవిపండితమాన్యులకున్ సభక్తి ను
ద్యద్ఘనినిన్ నతిన్ సలిపి తత్సుఖకోరిక తీఱ నీరహిన్
సద్గుణబోధకం బయి యెసంగఁగ నీకథఁ దెల్పఁ బూనితిన్ 29

కం॥ శ్రీకాకుత్స్థకులాంబుధి
రాకాచంద్రునకు సుజనరంజనకరను
శ్లోకగుణసాంద్రునకు తత్
ప్రాకటరఘురామనామరాజేంద్రునకున్ 30

కం॥ లోకనుతామలసుగుణా
నీకున కైకైకున కతినిర్భీకునకున్
లోకాలోకాలోకా
స్తోకశ్రీకునకు విమలసుశ్లోకునకున్ 31

కం॥ పావనపావనమునిజన
సేవితనామునకు సకలజీవసగణసం
జీవనధామునకు బుధా
శీవరకామునకు మైథిలీరామునకున్ 32

గీ॥ అడుగుఁదమ్ముల కెఱఁగి తదర్పణముగ
నయవినయభక్తిరక్తులు నలువెసంగఁ
బలుకఁ బూనినయట్టిసంవర్ధన మను
కథకుఁ బ్రారంభ మది యెట్టికరణి నసిన 33

# సంవర్ధనము.

## ప్రథమ సముల్లాసము.

కం|| శ్రీహనుమన్నిజనమితా!
కామక్రోధాదికుగుణకాండలవిత్రా!
ధీమద్వినుతపవిత్రా!
శ్యామలజీమూతగాత్ర! సరసిజనేత్రా! 1

### రామపుర, లీలాపురములు

శా|| శ్రీయందున్ విభవప్రభాసబలసంసిద్ధిన్ సమానస్థితిన్
గేయం బొందు సమీపరాజ్యములు జాగెన్ రెండు పూర్వంబు ప్రా
లేయాహార్యమునొంత, రామపురముం లీలాపురమ్మున్ మహా
మేయఖ్యాతిని ముఖ్యపట్టణములై యేసే లీయ క్ష్మామండలిన్ 2

మ|| వరలున్ రామపురాధినాథుఁ రఘువర్మ భాసిల్లి వీరేంద్రకే
సరి నాఁ బండితమండనుండు సకలాశాదేశవిఖ్యాతుఁడై,
వరలీలాపురి పాల నేలె నల జస్వంతాఖ్యభూపాలుఁ డి
ద్దరు సమ్మోదకరాంతరంగులును సంపూర్ణానుకంపాత్మకుల్ 3

మ|| ప్రజచేతన్ దమి నెన్నఁగాఁబడి ప్రభుత్వం బొంది జస్వంతుఁ డ
క్కజ మొప్పన్ నిజపక్షపాతులకె ముఖ్యంబైనమంత్రాంగ రా
జిఁ జరింపన్ నియమించి యేలెఁ గదు వాసిన్ రాజ్యమాదర్శ మా
ప్రజలన్ సర్వసమానసౌఖ్యములఁ దేల్పన్ దన్ను నన్నింటిలోన్. 4

సీ॥ ప్రథితపీఠేంద్రకేసరిరాజ్య మట్లు
కాక జస్వంతమేదినీకాంతురాజ్య
మఖిలజనసమత్వాశ్రయం బందు వరలు
నట్టి గణకూటమై బిట్టు నలరు మఱియు 5

మ॥ అలనీరేంద్రు నమాత్యుఁ డమ్మతిమదాఖ్యన్ గ్రాలుచున్నట్టియు
జ్వలకీర్తిప్రభవాభిశోభితుఁడు విద్వత్పోషి మంత్రాంగయు
క్తుల; జస్వంతునిమంత్రి ధీరమణియుక్ దోరింపుఁ బేరెక్కఁ ద
త్ఫలసంధాయకదానసద్గుణములన్ దక్షుల్ కడున్ మెచ్చఁగన్ 6

ఉ॥ ఎంతటి క్లిష్టమై యొసఁగునిర్ధనసమస్యలు నైనఁ దీర్పఁగా
నుంత శ్రమంబు నొందమినిఁ జొక్కపుటూహల లీలఁ దెల్పి యా
వంత కొఱంత లేనిగతి హాయిగ రాజ్యము నేల నర్హమా
మంతిసముల్ వచించి మతిమంతుఁడు పేర్వడె నెల్లవారిలోన్ 7

చం॥ అకలుషధీరధీపటిమ సా[illegible]క సాంఘిక రాజకీయ నై
తిక మత ధార్మికప్రభలఁ దెల్లముగాఁ గనఁ జాలి వర్తనన్
బ్రకటితలీల నిల్చి నిలుపన్ గడు వైదుషిఁ గ్రాలు నిట్టిమం
త్రికి నెన యొందు లేమి ధరణీస్థలిఁ దద్యశ ముల్లసిల్లెడిన్ 8

ఆ॥ ప్రాంతరాజ్యములను పాలించురాజులు
సచివులు, మతిమంతుఁ జక్కఁ జేరి
వారి వారి మదులవరలు సంశయవార
ముల నివారణంబు సలిపికొనిరి. 9

మ॥ సరివా రెల్లరు మంత్రిధీపటిమ కాస్థన్ దిగ్భ్రమాసూయలన్
బొరలన్, బూజ్యులుఁ బెద్దలున్ మిగుల సన్మోదమ్మునుం బొంద, నం
దఱుపిన్నల్ దదమేయసచ్చరిత మాదర్శంబుగాఁ గొంచు ను
ద్వార వారింగడు దిద్దుకో సచివుఁ డార్యస్తోమముఁ బ్రెడె యొప్పెడిన్ 10

## లేఖ

మ॥ అది వీరేంద్రహరీంద్రు మేడదరి దివ్యంబౌ మహోద్యాన, మ
య్యది చంద్రోపలవేది. రమ్యరుచు లత్యంతంబునుం జిమ్ముచు
న్నది, వీరేంద్రమహీపుఁ డందున సుఖానందాసనాసీనుఁడై
యెదియో యోజనసేయుఁ దీవ్రగతి నెంతేమాన మేపొందగన్ 11

శా॥ ఆనందప్రదస్థానతత్ స్థలుల దృశ్యశ్రేణి యాతేని సుం
తే నాక్షణసేయలేదు మహీపుం డెంచన్ విజృంభించియున్
దా నేరీతిని నిర్ణయస్థితిని నొందన్ లేమినింబోలు దూ
రానన్ నిల్చినభృత్యుఁ బిల్చి సచివున్ రప్పింపఁగాఁ బంచినన్ 12

కం॥ విలు విడి కడుపడి వెడలెడి
యలుగువలెఁ దదీయభటుఁడు నటఁ బాఱి త్రుటిన్
జలమున మతిమంతునిఁ గొని
నిలిచె నతఁడు నృపునిమ్రోల నిశ్చలభక్తిన్. 13

గీ॥ అరుగుదెంచిన యామంత్రివరునిఁ గాంచి
హర్షపులకితగాత్రుఁడై యవనిపతి స
మర్థముగ రీతి మిగుల మర్యాదఁ జేసి
యాతఁ డుచితాసనాసీనుఁ డైనపిదప, 14

మ॥ "కనుగొంటే యిటు వీనియాగడము! లేఖన్ గాంచ నాశ్చర్యమున్
ఘనకోపంబును దీర్ఘయోజనముఁ గల్గన్వచ్చు నీకైన నెం
త నిరీక్షించిన నంతరార్థమును గానన్ లేక యే నింతయున్.
నిను రప్పించితి, నీకుఁ దోఁచని దిలన్ వీక్షింపమిన్ సుంతయున్ 15

కం॥ కను మాలేఖికనుం గల
ఘనభావము, వ్రాఁత తెంపు, గాఢత్వమ్మున్ !
గన నిందు దురాలోచన
మును దూరాలోచనంబుఁ బొడఁగట్టెవొకో ! 16

ఉ॥ 'లంజలలో సతిన్ గృహిణులన్ గన నెంచనసతిన్ సజీవుఁడ
య్యుం జనియున్నమర్త్యుఁని, ధనోన్నతుఁడౌ నిజు పేదఁ, బాండితీ
రంజనఁ గాలుకించుపసరమ్ము, సభన్ బిరుదొందు వేషి, గ
ర్దం జరియించుగార్దభముఁ దెల్పు మి వెల్లఁ బొసంగు దేశమున్ ! 17

కం॥ ఇన్నియుఁ బొసఁగిన దేశము
కన్నులకట్టెదుట మనకుఁ గనఁబడుచుఁ గదున్
మిన్నగఁ బ్రదర్శనం బడు
చున్నది మనపత్రికన్ నిలిచి, యూహింప నగున్, 18

చం॥ తెలియదు లేదు రా దనక దేశని గూర్చి పచింపు మన్న ని
చ్చలును సమగ్రతన్ దెలుపు శక్తియుతుం డగు మీదుమంత్రికిన్
తెలియక యున్న తత్పహిత దేశ ? మొకంటె నెఱుంగ కుండినన్
దెలుపుఁడు! నాకు మీ కపుడు తెల్పుదు నేను సవిస్తరంబుగన్ ' 19

కం॥ మన నెంచిరియు, మన నెంచిరియు
మన ముంచెను మనల నింప మది వంప కిటుల్ !
మన నొకనన్న లిఖింపగ
మన మొకు ధృతి నొందెనొక్కొ మనవెంగలికిన్ ! " 20

శా॥ తద్రీతిన్ బఠియించి నెమ్మిఁ దసనక్ర్రింబున్ విలోకించు నే
తద్రాజన్యుని చేతిలేఖఁ దగు తద్భావపత్రికస్థాదుల
య్యుద్దీప్తి ప్రతిమాన ధైర్యవిభవుండౌ మంత్రి యోచించియున్
భద్రోపాయముఁ గాంచలేక పడియెన్ బాధన్ క్షణం బాత్మలోన్ 21

కం॥ జన్యాంతోఁ డగ్గు వ్రాయుట
చే స్వాంతమునందు నుంతి చిడిముడి పడియున్
దా స్వచ్ఛసమాధానము
భాస్వత్స్థితి గాంచలేమిఁ బరికించి మదిన్. 22

శా॥ పర్యాలోచనఁ జేసి యర్థ మగు తేవర్ దత్సమాధానముల్
సూర్యుం డస్తనగంబుఁ జేరుటకు లోఁ జూపింతు నంచున్ సుధీ
వర్యుం డానృపమాళికిం దెలిపి యొప్పం జేసి తల్లేఖకన్
ధైర్యం బొప్పగఁ గొంచు నేఁగె ఘనచింతాభారచిత్తంబునన్ 23

## సంవర్ధనుఁడు

సీ॥ నూఁగుమీసలవాఁడు సోగకన్నులవాఁడు
పూర్ణచంద్రునిఁ బోలు మోమువాఁడు
వెడఁదవక్షమువాఁడు నిడుదబాహులవాఁడు
కంబునుం గేరుకంఠంబువాఁడు
విమలవేషమువాఁడు విగతదోషమువాఁడు
సంతతమందహాసమ్మువాఁడు
భవ్యరూపమువాఁడు దివ్యతేజమువాఁడు
నిష్ఠతరగభీరదృష్టివాఁడు

గీ॥ పూర్ణశుభలక్షణాన్వితమూర్తివాఁడు
సర్వజన నుత రమ్య వర్చస్సువాఁడు
రాజభవనంబుఁ జేరి యర్థాగతి ముదలఁ
బొంది వీరేంద్రకేసరి మ్రోల నిలిచి. 24

గీ॥ తనదు విహితమర్యాదల ధరణివిభుని
నెమ్మనముఁ జూఱఁగొని భక్తి నెగడఁ దన్ను
మంత్రి మతిమంతుసుతుఁడు సంవర్ధనుఁడుగ
నెఱుఁగఁ జేయుచుఁ గ్రమమున నిట్లు అనియె 25

కం॥ "మజ్జనకుఁ డుదయమునఁ దమ
పజ్జఁ గొనినలేఖకుఁ దగు బదులు నొసంగన్
సజ్జననుత ! ననుఁ బనుపుము
తజ్జయ మే నొంద మనము త్వరపడెడిఁ గదుర్. 26

శా॥ ఏభావంబున నాన్నృపాలతిలకుం డీరీతిగా వ్రాసినన్
క్షోభం బొంది క్షమాపణం బిడెడి యుక్తుల్ సూపి యాతేని ల
జ్జాభారంబునఁ గ్రుంగఁజేయ మది నుత్సాహంబు దీపింప నా
శోభానుప్రతిమాన తేజ! యిదు మేమోనాక నీ యానతిన్ 27

ఉ॥ పిన్న నటంచుఁ గాని పని పెద్ద దటంచును గాని, గౌరవం
బున్నిలఁబెట్టఁగాఁ గలుగు పోడిమి లేదని కాసి యెంచకే
తన్నరనాథు నొంచు తటిఁ దప్ప కొసంగుఁడు! తండ్రి యొప్పె మీ
రున్నను నమ్మి పంపినఁ బరుల్ వెఱఁగంద జయంబుఁ గాంచెదన్

మ॥ అవకాశం బొకయప్డుఁ బిన్నలకు నీయంబోక యున్నార లె
ట్లైవిధిన్ వృద్ధిని బొందనోపుదురు? తొల్లిన్ బెద్దలై యుందురే?
యవనీనాథకిరీటభూషితపదాబ్జా! వేగ సన్నంపుఁ డ
వ్యవధానస్థాన మీరు మెచ్చునటు చూపన్ నేర్తు నావ్యూహమున్"

కం॥శా॥ ♦ నానారీతుల నీగతిన్ నయభయానన్ భక్తినిన్ రక్తి నెం
తే నానిశ్చయమున్ వచించి యలధాత్రీశున్ సుతీవ్రాత్మునిన్,
దానంగీకృతినీయఁగన్ మనమునన్ బాధించు శంకాదులుం
బో నానిర్మలుఁ డెంతయేని నడుగన్ బూనెన్ మహాశామతిన్

మ॥ ధరణీనాథుఁడు దాని నెల్ల విని తద్ధైర్యోన్నతోత్సాహకా
ర్యరతుల్ గన్గొని మోదమందియును, ముఖ్యంబైన తద్వ్యాపృతిన్
వరధీశక్తిఁ గరమ్ముఁ జూపమిని బోవంజాలు సామ్రాజ్యభా
సురమర్యాదను గూర్చి పల్క నతఁడున్ సుంతేని యోచింపమిన్

ఉ॥ 'సాధ్యము గానియిట్టిపనిఁ జక్క నొనర్పఁగ నెంతయేనియున్
బాధ్యత యున్న మీజనకువంటివలంతులు కాకలంతులే

♦ గర్భస్థకందము :-
నానారీతుల నీగతి । నానిశ్చయమున్ వచించి యలధాత్రీశున్
దానంగీకృతి నీయఁగ । నానిర్మలుఁ డెంతయేని నడుగన్ బూనెన్

సాధ్యముసేయు ? టూరకయె సాగి కలంచి కలంగి దీనతన్
వధ్యశిలన్ బడన్ గనుచు వంతలఁ జెందుటె గాని వింతగన్ 32

ఉ॥ ఎంత వచించుచున్న నొకయింతయు లక్ష్యము లేక ధీరతన్
బంతము వీడ వేని, విను! బాహ్యుఁడు నీజనకుండు కాఁగ నీ
వెంతునఁ గొమ్ముఁ గార్యమును! భంగముకంటెను బ్రాణభంగమే
యెంతయు మేలు గాన, వధయే తగుశిక్ష జయింపలేనిచోన్" 33

మ॥ అని సంవర్ధను వైపు దన్నృపతి తైక్ష్ణ్యం బొప్ప నీక్షించుచుం
డ, నయం బొప్పఁగ దండ్రిబాధ్యతను గానం జేయుచున్నట్టి లే
ఖను నాతం డిడ, మంత్రిసమ్మతినిఁ దత్కార్యంబునన్ వాని దీ
క్షను గర్జించుఁ దదీయభూరమునుఁ డాశ్చర్యంబుతో ని ట్లనున్.

కం॥ "వలసిన పరికరములుఁ గా
వలసిన తతిఁ గొనుచు జయ మవారిగఁ గొని య
వ్వల సిగపువు వాడక నీ
వలసినశ్రమ తలఁగఁ గాన్క లందుము పెక్కుల్! 35

కం॥ వ్యర్థస్పర్ధలు లే కెట
వర్ధిలు సుయశఃప్రభావభావంబులతో
వర్ధిలు నాగరకముగ, సం
వర్ధన!" యనె భూమిజాని మానితరీతిన్.

కం॥ ఆ జ్యావిభునిప్రసన్నత
రాజ్యముఁ దన కొసఁగినట్లె రంజిలి యతఁడున్
బూజ్యుఁడు తనతండ్రికరుణ
రాజ్యము పూజ్యతను బెంపఁ బ్రీతినం బట్టెన్. 37

కం॥ నెల గడువు, సెలవునకు రూ
కలు వేయియు, రాణివిలువగలనగలును ని
శ్చలధృతి గలభటు లిరుల
కులుఁ దద్భరణంబు నృపునిఁ గాంక్షించి; కొనెన్,

కం. తండ్రికి బుధులకు నతులిడి
వాండ్ర కృపాశీస్సు లెల్లఁ బడసి యతండుఙ్
దీండ్ర మగుధృతినిఁ జనెఁ జెలి
కాండ్రనుఁ దా బయలువెడలి కౌతుక మెసఁగన్. 39

కం॥ లీలాపురి సీమలను జని
వీలగు చోటులను దాఁచి వీని సమస్తం
బాలోచనఁ సేయఁ దొడఁగె
జాలముఁ బన్నంగ వేగ జయముఁ గొనంగఙ్ 40

ఆ॥వె॥ వివిధజాతులందు వివిధస్థలములందు
వివిధవేషములను వెలసి కలసి
యచట నచట నలరు నాముఖ్యవిషయాళి
తనకు నెఱుకపఱుప జనులఁ బనిచి. 41

మ॥ బహువర్గాదులు రాజకీయములలోఁ బాల్గొంచు నం దొందు దు
స్సహాయత్నాదుల నొందు లోఁగొనుట కై సాగించుటల్ కాంచుచున్
గుహానారీతుల న స్వర్థమాస్థలములన్ గోమొందఁగా బోడ్రలై
న హితవ్రాతముఁ బంచి తా నెప్పుడుఁ దత్స్వార్థాళి గుర్తించుచున్ 42

శా॥ తా గుర్తించుచు యుక్తవేళలను దద్దన్ వార లేరీతిగా
సాగంగావలె నవ్విధుల్ తెలుపుచున్ జక్కంగ నేతత్పురిన్
వేగన్ వర్తిలి తాను బూనుకొను న వ్విఖ్యాతకార్యాన నెం
తేగాఢమ్ముగ సాయ మావిధులఁ దానేర్పాట్లు గావించుచున్ 43

ఆ॥వె॥ సకలవిధము లైన జనులందుఁ బనులందు
ఘనుల మధ్యములను ఖలుల యందు
భటునిమొదలు ప్రభునివఱకు సర్వజనాళి
స్వజనములను నిలిపె శక్తి మెఱయ 44

ఉ॥ ఏక్షణమందు నెచ్చోటుల నేమి పొసంగుచు నుండు దాని వా
రాక్షణ మక్షివీక్షణము లైనటులే యెఱుఁగన్ వచింపఁగా
శిక్షితులైనదక్షుల విశిష్టత నెన్నెడ నిల్పి తాను బ్ర
త్యక్షముగా నొనర్పఁ దగినట్టిపనుల్ బొనరింపఁ బూనెడిన్ 45

చం॥ స్థితిగతు లెల్లఁ లీలఁ గని స్వీయకృషిన్ ఘనరీతి సాయమా
స్థితి గతు లెల్లఁ బేర్చికొని దేవుఁడె సాయముగాఁ బ్రయత్నముల్
చతురత మీఱ ముందునకుఁ జాగఁగఁ జేసి యతం డెటెట్టో యా
చతురత మోవిభేదనముఁ జప్పఁగఁ జొచ్చె స్వధీప్రభాతతిన్ 46

చం॥ అతులదయాలవాల ! వినుతామలశీల మహానుకూల ! భ
క్తతతివిలోల ! యుద్ధపరతత్త్వవిశాల ! సుగారితూల సం
తతఘనవహ్నికీల ! దురితప్రకర ప్రవిదార ఖేల ! సం
తత మునిదేవపాల ! బలదర్పకకోసలబాల ! రాఘవా! 47

ఇది శ్రీరామానుకంపాకటాక్ష లబ్ధకవితాధారేయ
కౌండిన్యగోత్రపవిత్ర శ్రీముత్యవంశపయఃపారావా
రరాకాసుధానిలయ శ్రీకామేశ్వరాంబాసూర్య
నారాయణార్యతనయ విబుధవిధేయ శ్రీసు
బ్బరాయ ప్రణీత సంవర్ధన నామకావ్య
ప్రథమ సముల్లాసము సమాప్తము.

...* వీరి యితర గ్రంథములు *...


| | | |
|---|---|---|
| 1 | భక్తి తత్త్వ సుధాలహరి | 0—11—0 |
| 2 | హితైషిణి | 1—0—0 |
| 3 | నిశ్శ్రేయ సాసంపదము | 1—0—0 |
| 4 | విదుషి | 2—0—0 |

వలయువారు ;-

ముత్య సుబ్బారాయుడు, పాలకొల్లు
పశ్చిమ గోదావరి జిల్లా.

# సంవర్ధనము.

## ద్వితీయ సముల్లాసము.

కం॥ శ్రీకంఠాదిసమస్త
ప్రాకట ముని దేవ మర్త్య వందిత చరణా!
కాకుత్స్థకులాభరణా!
వ్యాకుల సంసారతరణ! ప్రథిత వితరణా! 1

### మాధుఃరి

మ॥ తనసాయంతనఘృష్టులన్ ప్రకృతి నుద్యల్లీల బంగారు కాం
తినిఁ బొందించుచు భాస్కరుం డరుణదీప్తిన్ సూనమాలాకృతిన్
ముని విప్రాళి కరాంజలుల్ గొనుచు, సమ్మోదాఢ్యరూపంబుతో
వనధిన్ దూఁకెను బశ్చిమాంతదితిజవ్రాతంబు క్షోభింపఁగన్ 2

చం॥ అరుణమనోజ్ఞరోచులు నభోంతరమం దెసఁగంగఁ బ్రాణులున్
ద్వరపడఁజొచ్చె స్వీయగృహావారముఁ జేరఁగ, భూరిహర్ష భా
సురమతి జారచోరతతి చొచ్చెఁ బ్రియత్నములందు, సందడుల్
వరలె సుమార్గణప్రతతి వారవిలాసిను లున్నవీధులన్ 3

కం॥ కింతుగ్వాణజడుని హృత్
పంకజమున భాతిఁదమము వ్యాపించె నిలన్
బంకజముఖినవ్వాన నది
బింక మిడలునట్లు తమముప్రీరెన్ జ్యోత్స్నన్ 4

సీ॥ రమ్యహర్మ్యాదుల రంగులకళలతో
ద్వారభూషలతళతళలతోఁ డ
మెలఁతలసంచారముల మిలమిలలతో
చీరసరిగ జిలజిలలతోఁ డఁ
బసిఁడిగాజుల మృదుధ్వనిగలగలలతో
గానవిద్యామోదకళలతోఁ డఁ
దాళనృత్యశ్రావ్యతతి కలకలలతో
విలువబట్టల బెళబెళలతోఁ డ

ఘల్లుమనునృత్యరవళిచే ఝల్లు మనుచు
విటమనము తల్లడిల్లి పెల్లుఁ బెనఁగొనంగ
నతులితాకర్షణీయదృశ్యముల మించి
పురిని వారాంగనావీథి పరిఢవిల్లె 5

కం॥ ఆవీథిఁ జేరి చిత్తముఁ
బావనగతి నిలిపి మరలి వచ్చెడిపురుషున్
బావనుని జేరి క్షేమము
గా వెలువడుఘనునిఁగాఁగ గణియింప నగున్ 6

మ॥ సఖులం గూడి నభోంగణంబునఁ గళల్ సాగించుశీతాంశుఁడున్
సఖులం గూడ గృహాంగణంబులఁ గళల్ సాగించుచంద్రాస్యలున్
సఖులం గూడ గృహంబు వెల్వడి కళల్ సాగించుచంచద్విటుల్
సఖులన్ మోస మొనర్చునీచులు గళల్ సాగింతు రవ్వీటిలోన్

శా॥ ఆలీలాసుమనోమనోజ్ఞఘనదృశ్యశ్రేణికిన్ ధామమౌ
నాలీలాపురిలో నెసంగు నలవారాఙ్గనావీథిలో
నాలోలాలకుఁడౌ సుభూషితుఁడు నూరాకారుఁ డొక్కండు తా
నేలా లీలఁ జరించుఁ నూఁగ నట నయ్యోగాత్ము లుబ్బూఁతలన్? 8

కం॥ విప్రగురోమ్మును నొప్పగు
గొప్పకనులు, భాగ్యలీల గోమున ఘనుఁడౌ
నప్పురుషవరునితీరును
నప్పోఁడిమి గనుచు వింత నారో వెలఁదుల్ 9

ఉ॥ 'పువ్విలుకాని మించి భ్రమ పుట్టఁగఁ జేయఁగఁ జాలు మేటియౌ
జవ్వనుఁ జేరి నిస్తులితసౌఖ్యము భాగ్యము నొంది యెంతయే
ని స్వరవర్ణనీయగుణుల నెల్లర మిన్నగ నన్నుఁ గాంచఁగా
నెవ్వతె నోముపండెనో కదే!' యను యొల్లు వింత నొందగన్

ఉ॥ నీలము దీప్తి నెగడు నెమ్మోయి భాసిలువాఁడు, గోలెమున్
బోలినపొట్టవాఁడు బాహువులం దోఁపుల్ గలవాఁడు మస్తకం
డాలము మేనివాఁడును ఘన మ్మగు మీసలవాఁడు నొ నొకం,
డాలలితాంగునిన్ బరిచయమ్ము గలట్టిఁడు వోలెఁ జేరుచున్ 11

మ॥ తనచాతుర్యకళావిలాసములఁ దద్దన్ దాను దద్వ్యాధిలో
ననయంబున్ వ్యయ మొందఁజేసెడిధనం, బాయాయివారాంగనా
ఘనతల్, వారల మంచిచెడ్డలనుఁ, దత్కాంతామహాసక్తులన్
వినిపించెన్ విని వీనివైఖరిఁ దమిన్ వీక్షింపఁగా నాతఁడున్ 12

సీ॥ "సంగీతవిద్యావిశారద శశిరేఖ
యందాల నద్వితీయాంగి చిత్ర
గానవిద్యాప్రమోదానకు మధు వాణి
హావభావాదుల కల్లోలము
శృంగారశాస్త్రవిశిష్టతఁ జంపక
నృత్యతాళాదుల నెన్న లీల
భావచమత్కారభాషల కలివేణి
యన్నిటిలో మిన్న యమరవాణి

యనుచు నావీథిలోనివారాంగనలను
ఘనతలను గూర్చి యతఁడు వర్ణనము సేయ
వినియు విననట్లు వినుచు నవ్వియమలుఁ డరిగె
ద్వారముల కాంతలను దృశ్యతతులఁ గనుచు 13

ఉ॥ చిక్కనఁ బాలుగారు నునుఁజెక్కులవారుఁ, గడానిమేనివా
రక్కజమైన మైపసల హాసగువారుఁ ననంగబాణముల్
మిక్కిలి మించు మించుఁగలమిన్నల నెల్లర మించి మించి తా
నొక్కపటంబు వ్రేలుగృహ మొందుఁ జోరం జనఁబోవున త్తతిన్

చం॥ అది గని నవ్వి నవ్వుఁ డుపహాసముఁ జేయుచు నాగృహంబులో
నదివఱ కెంత లెంకలు మహామహులు లేఁగిన నామెదర్శనం
బాదనమియుర్ ధనాఢ్యులును నూరక భంగముఁ బొంది వచ్చుటల్
మొదలగువానిఁగూర్చి పరిపూర్తిగఁ జెల్పఁగ వింటు నాతఁడున్

ఉ॥ 'ముద్రిత చిత్రమందుఁ గలపోఁడిమి వాడిమిఁ జూప నాకు సా
ముద్రికశాస్త్రమందుఁ గలబుద్ధిబలంబును బట్టి కూడ నే
తద్రమణీలలామయె యథావిధి నా కిపుడర్థగాఁ గడున్
భద్రముగాఁగఁ దోఁచెడినిఁ బల్కకు మన్యము నింక నాకడన్ 16

చం॥ కదిసిన నామె నే కదియఁగావలె, యత్నములం గడంగ నిం
పొదవఁగ నేఁ గడంగవలె నుండి కనుంగొను మీవు కోరుచోఁ
బొదలఁగ నేల దిట్టతనముల్ మెయిసొంపును నింపుఁ బెంపు న
మ్మదవతి వారకామినిని మా దనిపింపక యున్న లీలగన్!" 17

మ॥ అని యేమేమొ వచించి వానిఁ గొని గేహంబున్ బ్రవేశించి నె
స్తున ముల్లాసముఁ బెల్లుఁ జేర్పఁగలబొమ్మల్ శిల్పముల్ దృశ్యముల్
కను చంద్రార్కసుగాత్రి చూపినయమూల్యాంకైనసఘ్యాభిషితా
సనయుగ్మంబున వార లిద్దరును హృష్టస్వాంతులై వేఁచినన్ 18

ఆ॥వె॥ వేశ్యమాత వచ్చి వీర లిప్పురఁ గాంచి
ఏమి యేమొ పల్కి యింపుఁ గూర్చి
లోని కేఁగెఁ దనదులోనికోర్కులు పూర్తి
నేఁడె తీఱు నట్లు నెమ్మిఁ దలఁచి 19

ఆ॥వె॥ వేశ్యమాత గాని పెఱ లెవ్వరును గాని
వెలఁది గాని తుదకు విడెము గాని
కొంతసేపుదనుకఁ జెంతకు రామికి
నబ్బురంబు నంది రయ్యువురు 20

మ॥ అలినీలాలకయున్ సరోజపదరమ్యాకారయున్ బాలయున్
కులుకుంగుబ్బెతయున్ శశాంకముఖయున్ మోదప్రదాకారయున్
జలజాతాక్షియు స్వర్ణదేహయును భాస్వన్మోహనోల్లాస యా
నెలప్రాయంపుమిటారికత్తె యటగా నీక్షించి విభ్రాంతులై 21

కం॥ తత్సౌందర్యప్రభ నే
త్రోత్సవముగఁ గాంచి వార లోపిక విడి రే
తత్సంతోషాబ్ధిని వడిఁ
దత్సమయమునందు వింత దార్కొనుమదులన్ 22

శా॥ "ఆలావణ్యము, సోయగంబు రుచిరత్వాదుల్ తమిన్, జిత్రమం
దీలీలన్ గని, వచ్చి దీనముగ నియ్యేణాక్షిఁ బ్రార్థించియున్
బ్రాలేయాంశుముఖీతిరస్కృతమహాభంగంబులం బొందుచున్
గోలన్ గూలినవార లిందఱని వాక్కో శక్యమే యోరికిన్! 23

ఆ॥వె॥ ఇల్లుఁ ద్రొక్కనేల ? యిటు భంగపడనేల?
యంచు నేను తొల్లి యనఁగ లేదె ?
రూపధనమదంబు రూఢి నిట్టుల చేసె
నామె ననఁగ సంశయంబు గలదె ? " 24

కం॥ ఇటు లానవ్యుం డేమియు
స్ఫుటముగ మాటాడుచుండఁ జూచి కనలుతో
నట వేశ్యమాత యి ట్లను
పటుస్ఫూర్తియుఁ జనవుఁ దనర వానిఁ దెగడుచున్ 25

శా॥ “ఓహో! శ్యామలశాస్త్రిగా రిచట నేమో పల్కుచున్నారు! మీ
స్నేహం బీయన కెట్టు లబ్బినది? యేఁ జెప్పంగ నిం కేల? మీ
యూహన్ విత్తదు లంచుఁ దోఁప నిఁక నేఁడో మిమ్ము సంధింప నే
లా! హాసంబులఁ మీఱ చేరుదురుకాదా నైజనైచ్యంబునన్ 26

మ॥ పరవస్త్రంబుఁ బరాన్నముల్ బరజనైశ్వర్యంబుఁ గాకున్న నీ
కు రుచిం గూర్చునె? మేఁ కవన్నెపులివై క్రూరాత్ములన్ మేటివై
వరవిప్రాళిఁ జరించుచుండెదవు! నీ ఫక్కీల్ గనం గల్గు నె
వ్వరు నిన్ జేర్చరు, వీరిమైత్రి యెటు లబ్బం గలెనో నీ కిటన్ 27

మ॥ ధన మెంతుండిన నేమి? నిత్యము దరిద్రక్లిష్టవేషంబు యా
చన, దీనత్వము, మానహీన ఖలసంచారంబులున్ దప్ప వా
ర్ధన నీ వ్రాసినదుష్టమార్గ మెది? మోసం బన్న నీసొమ్మె నీ
కును మా వీధులు చక్కఁగా దొరికెఁ గాఁ గూర్పన్ ధనం బెంతయున్

మ॥ సబ లోద్యోగుల వర్గముఖ్యుల మహైశ్వర్యాంధులన్ బేరునన్
సొబగౌ వారల లోఁ గొనన్ గులటగాన్ జూపించుచున్ నీచమై
న బహుక్రూరగతిన్ జరించు చభిమానంబున్ బ్రభాగౌరవా
ళి బలిన్ వేసి నిజార్థముల్ కనెడి నీ లీలన్ మనన్ సేస్తమే! 29

కం॥ అప్రస్తుతసంభాషక !
యప్రాచ్యుఁడ! నిన్నుఁ బోలువధములవలనన్
విప్రకులంబు సమస్తము
క్షిప్రముగా నపయశంబుఁ జెందును గాదే! 30

శా॥ ఈ నాగయ్యలు చుట్టునున్ ముసురుకొంతే నై జమాధర్మవి
జ్ఞానాధీశ్వరు, నైన నాతఁడు భుజంగభ్రాజితుండౌ శివుం
డై నిల్చున్ విమలాత్ముఁడై దృఢత నుద్యచ్ఛ్రిత వాతాదులెం
తే నేచంగ నిజోన్నతిన్ వెలయు నద్రీంద్రంబుగన్ ద్రొక్కుచున్"

కం॥ సార్థకముగ నిటు పైదలి
స్పర్థను వచియించునట్టి వాక్యతతినిఁ దా
నర్థోక్తి నాఁపి యట సం
వర్థనుఁ డిటు పలుకఁ జొచ్చెఁ బాటవ మెసఁగన్ 32

మ॥ "అనఁగా నేఁటికి నన్యులన్ వృథగ? నీ వాలింపు మిద్వాక్య! నే
మనినన్ జీమలు దొల్చినన్ నగునె చుదిరిది? మద్వాని కే
మి! నవాభ్యున్నతి నేల నేలఁగలమీ మీనాక్షి నేఁ డెన్నఁ డే
లునొ? నా కట్టియదృష్టమబ్బునొ! వడిన్, లోలాక్షి! తెల్పంగదే"

మ॥ చతురుం డీగతి వేశ్యమాత ననుచున్ సర్వాంగ సౌందర్యభా
సితఁ బాగ్యస్థిత మోహనాంగి రుచిరస్మేరాననన్ దీవ్రికాం
క్షితలీలన్ గఱి వెల్లఁ దీఱఁ గనఁజొచ్చెన్ దృష్టి సారించి, ల
జ్జితయై తన్మదిరాక్షి లోపలికి వాసిం బోవ హాసంబునన్ 34

కం॥ తరమా యింతని దెలుపఁగఁ
గర మాడన్ వేశ్యమాత గను నచ్చెరువున్
బరమానందము నెపు డ
వ్వరమానిని యొప్పుకుంట వను నెవ్వసినేన్ 35

ఉ॥ పల్కెను వేశ్యమాత దనభారము నాఁటికిఁ దీఱునట్టులే
తుల్కుచు 'నామె నిప్పటికిఁ గోరినవారలు వేలు దాఁటినన్
గల్కిని నేను గూడ మమకారముతో బతిమాలియున్నఁ దా
నుల్కక పల్క కొక్కరిని నొప్పమిచే వ్యథ నొందుచుండితిన్ 36

కం॥ ఆకారణంబుచేత నె
యాకమలాననకు గర్వ మధికం బనుచు
వాకొనఁ దొడఁగిరి ప్రజ లే
నాకతమునఁ గుములుచుంటి నాత్మన్ మిగులన్ 37

కం॥ వేశ్యాలము గావున ననా
వశ్యక మని యెంచఁబోక వరపురుషతతిన్
వశ్యుల నొనరిచికొని ధన
రాశ్యాదులఁ బెంపవలదె రమణ దలిర్పన్ 38

కం॥ విద్యను రూపున గానమునఁ
జోద్యముగా ధనబలముల నుంతయుఁ దుల లే
కుద్యద్వ్యశ మొందిన మా
మాద్యగ్గజగామిని యిటు మగ్గుట తగవే ?" 39

కం॥ ఈ రీతిగ ననుచుండిన
వారాంగన నాఁపి యతఁడు పలుకఁగఁజనెఁ ద
త్స్త్రీగోష్ఠా గ్తాంబులు
కా రమణులు వింత నంది యలరున వినఁగన్ 40

కం॥ "పోరామిచెలిని దరియుట
పోరామిని నల్లె దరియఁ బోరామియు వా
పోరామియుఁ జనకుంటకు
ధీరగుణము లంటఁ దలఁప దీనం గాదె ! 41

ఉ॥ నా కిది యెల్లఁ గూడదు, ధనమ్మున కిట్లుమనమ్ము లమ్మటల్
వాకొనువాని కూఁకొనుచుఁ బైకముఁ జేకొనుటల్, కరమ్మునఁదా
నాకరణుల్ దలంగి సుగుణాకర యూనెడఁ గొందు, లేనిచో
నాకథ నాది, పోవుదు" నన విని వృద్ధయు సమ్మదమ్మునన్ 42

కం॥ "మామాధురి గుణగణముల
నేమియు మీ రెఱుఁగకుంట నీ మాదిరిగా
మీ మనమునఁ దోఁచిన య
ట్లో మాటలఁ బలుకుచుంటి, రిద్ధచరిత్రా!" 43

కం॥ అని పైదలి యనుచుండఁగ
విని లోపల నుండి వెలఁది వెలువడుచు విడె
మ్మొసఁగె నతని కాతఁడు
తనతనువును మనసు మఱచి తత్పరతఁ గనన్ 44

చం॥ మొదటను జేబులోపలి యమూల్యమణీయుత హేమమాల నిం
పొదవఁగఁ బైకిఁదీసి మెడ నుంచెను దత్సరసాగ్రగణ్యుఁ డ
మ్ముదమునఁ జెల్వచెల్వము సముత్థితలీలల వృద్ధి నొందఁగా
ముదితకరమ్ము ముద్దుచుఁ బొంగె నతండు సురేంద్రుఁ డైనటుల్

ఆ॥ ఇష్టగోష్ఠిఁ బ్రేమ పెల్లు కొంతతడవు,
జరుగు పిదప లేచి సారసాక్షి
యాయితంబుఁ జేసె నప్పు డల్పాహార
ములను వారి కచట మోద మలర. 46

కం॥ శ్యామలుఁ డత్యుద్వేగముఁ
బ్రేమంబునుఁ దనర మొదలువెట్టె సకలమున్
దా మెసవఁగ, సంవర్ధనుఁ
డేమియుఁ దాఁ దాఁక కుండ నిట్లు వచించెన్ 47

కం॥ "పండ్లను పాలను గాకే
తిండ్లను నే నుంతయేనిఁ దినుట యితరమా
యిండ్లను మానితి నొకపది
యేండ్లకుఁ బూర్వంబునుండి, యిది నియమ మగున్" 48

మ॥ అని యాతం డనుచుండ, మాధురియుఁ బ్రశ్నానీకముల్ వైచి యా
యన కాయూరను నాత్మబంధువులు లే రంచున్, సదా తద్విధం
బున నాయూరను నామ్మికె నిలఁ దలంపుల్ వింటుఁ దా నేనొత్తోఁ
చినయాలోచనఁ గూర్చి యిట్టు లనఁజొచ్చెన్ బ్రేమ పెంపొందగన్

మ॥ "పగభూమీసుర భోజనాదులను శుంభల్లీలఁ బెట్టించుచుం
దుచు మా రాజ్యపుమంత్రి ధీరమణి, సంతోషంబునో వేనవే
లుమమర్యాదల నొంది వత్సరు సతం బున్నన్నినా ళ్లిరుఁ బో
యి రసోదంచితభోజనాదు లచటన్ హేలాగతిం జేయుఁడీ 50

చ॥ ఒకటను వేదఘోషలు నిఁకొక్కెట శాస్త్రవివాదముల్ మఱొ
క్కకయెడ ధ్యానతీవ్రతలు నొక్కెట దివ్యకళావిలాసముల్
ప్రకటితలీల భాసిలుచు భాసురభూసురవర్యభూషణ
ప్రకరసుశోభితం బయి విరాజిలు మంత్రిగృహంబు నిచ్చలున్ 51

మ॥ విబుధవ్రాతముపై, సువిప్రతతిపై, విద్యాళిపై, విశ్రుత
ప్రబలశ్రద్ధ గలట్టి నిస్తులకుటుంబం బాసహోమంత్రి, దే
గు బసం జేసిన, నెన్నినాళ్లయినఁ దీరుల్ మార కున్నట్ట బల్
సొబగౌ గౌరవమే యొసంగునఁట సంతుష్టాంతరంగంబుతోన్, 52

కం॥ నవయౌవనశోభితయును
నవివాహిత యేకపుత్రి యామినియును, సుం
త్రివరుఁడు, నాతనిభార్యయుఁ
బ్రివిమలమతి స్వాయముగా నె వర్తింతు రటన్."

## విత్ర

శా॥ ఆ లీలాపురిలో, సురేశదిశలో, హర్మ్యంబుమధ్యంబులో
హేలాపూరితమై యొసంగుగదిలో, వ్యాప్తోషదాంచన్మణీ
జాలాలంకృతమోహనాసనములో సద్భార్యయా మిత్రితో
లీలన్ భాషణఁజేయు ధీరమణి యోలిన్ యోజనామగ్నుఁడై 54

శా॥ నిశ్శబ్దం బట భంగమొంద మగనిన్ వీక్షించి యామిత్రియున్
నిశ్శంకమ్మునఁ బల్కెఁ జొచ్చె సుతపాణిగ్రాహసంబంధమై
"దుశ్శీలంపుమహాపవాదముల కెందున్ దావు రాకుండ వే
నిశ్శేషంబుగఁ దేల్పఁగావలె నెదేనిన్ మంచిసంబంధమున్ 55

ఉ॥ పాపయు రూప మొందినది, ప్రాంచితవిద్యల నాటితేత, ను
ద్దీపక మయ్యె ధీపటిమ, దీనివివాహము నింక నాఁపగా
నీపయి నోప, దేవరుఁడు నింతకు నెమ్మది నచ్చుచుంట లే
దేపగిదిన్ బొనర్పఁగల మీతనయాకరపీడన మ్మికన్ ! 56

గీ॥ విత్తహారకలు వివాహవేళయందు
నపయశశ్శోభయకారికల్ యౌవ్వనమున
మొదటఁ దుద దుఃఖకారికల్ పూర్ణముగను
హృదయదారికల్ దారిక లెప్పుడుఁ బితకు. 57

గీ॥ గుండెపైఁ బితకుఁ దుపాకిగుండు దుహిత
కరము శిరమున వరలెడిభరము దుహిత
యాత్మజను గూర్చి వెలయుబాధ్యతలు పితల
కమిత మపరిమేయము ననంత మగును గాదె! 58

శా॥ రూపం బుండిన విద్య యుండ, దదియున్ రూఢంబుగాఁ గల్గిచో
నేపున్ బెంపునుఁ గల్గ దావరుని, కెట్లో నివ్వి పొల్పొందుచో
నే పూర్వోత్తరపశ్చిమాంతములనో యింపొందు దూరమ్మునన్
జూపుల్ ప్రాపులు దుర్ఘటం బగుగతిన్, రూపించు టెట్లో వరున్ ?

గీ॥ వరునిభోగ్యభాగ్యాదు లెవ్వరికి వలయు ?
చాలదొకో మన కున్నయైశ్వర్య మెల్ల !
భవ్యవిద్యాగుణమ్ము లేర్పడినఁ జాలుఁ
జూపునకు నందునట్టిసమీపభూమి 60

కం॥ చెప్పుట మఱచితి, మిన్నగ
నప్పాకుల నిన్న మొన్న నగపడె నంతే
నొప్పుగ సంవర్ధనుఁ డన
నప్పుడిమిఁ గంటిరొక్కొ యావంతైనన్ ! 61

శా॥ వేదంబందును శాస్త్రపాళినిఁ గళావిజ్ఞానమం దన్యదు
ర్భేదప్రజ్ఞ నెసంగి యున్న స్మరరూపిన్ మేటిసంవర్ధనున్
మోదం బొప్పఁగఁ గాంచి యెల్ల రట నేపుణ్యాత్ముపుత్త్రుండుగా
ప్రాదుర్భావము నందె నీతఁ డని యచ్చం బొంది రెంతేనియున్"

కం॥ మిత్రాసతి యిటు లేమో
యాత్రముతోఁ బలుకుచుండ నాలించి, లతా
గాత్రినిఁ గని యలజడి చే
మాత్రము వల దనుచు మంత్రి మాటాడె నిటుల్ 63

సీ॥ "తూలమున్ దూల నేయు వాతూల మట్లు
హాసముచేతను విమలసాహసముచేతఁ
పిన్నలను మిన్నల నతండు విజయ మొందె
పరులు వినియునుఁ గనియుఁ జూపఱులు పొగడ. 64

సీ॥ స్మరుని రూపాన దితిజఘస్మరుని సిరి
సుధను వాక్ప్రవాహమున వసుధను ధృతిని
గురుని విద్యల నమరారిగురుని శక్తి
మించుఁ గాంతి నతఁడు మించు నించుమించు 65

సీ॥ అతనుఁ బోలురూపము పొల్చు నతనిఁ గాంచి
యరసి తెలిసితి నతనియాఖ్యాన మెల్ల
వినినవిశేషమును వినిపింతు విశదరీతి
నిప్పు డొప్పుగ వినుము, పూర్ణేందువదన! 66

కం॥ అన్నిట మనకన్నెకుఁ దగి
యున్నాఁ డని యెన్ని వానియున్నచరిత్రం
బున్నటు తెలిసికొని తెలుపు
మన్నాఁడఁ బురోహితవరు, నతఁడును వినిచెన్ 67

కం॥ కులగోత్రసూత్రబలములఁ
గలుములఁ జననస్థలాదికముల సకలమున్
దెలిసితి నాతనివలననె
పలుతెఱఁగులఁ దగినవరుఁడె, పలుకు లిఁకేలా ? 68

పంచ॥ అనేకదేశదృశ్యపాళి నంచితానుభూతులన్
ఘనప్రపంచలీలలన్ బ్రగాఢరీతిఁ జూడఁగా
మనంబు పుట్టి సంచరించుమార్గమందు నిచ్చటన్
గనంబడెన్ ధనంబుమాత్రఁ గల్గ దింతవానికిన్ 69

కం॥ ఇంతకు మనస్వాంతములను
జింతించుచునుంటి మిట్లు, చిన్నది మదిలో
నెంతలు తలంచుచున్నదొ
యింతయును నెఱుంగకుండ నెట్లు కడఁగుటల్ ? ” 70

కం॥ సాంద్రప్రేమంబున సచి
వేంద్రుఁడు వచియించుదాని నెల్లను విని సం
చంద్రాననయును బిట్టు న
తంద్రిత్వః పలికె నిట్లు తద్విషయమ్మై 71

ఉ॥ “ఆమెయె నాకుఁ జూపినది యాతనిపోఁడిము లెన్నొ మాఱు లా
మోమును బట్టి యామెకునుఁ బూర్తిగ నెమ్మన ముండి నట్టులే
నామదిఁ దోఁచుచున్న దయినన్ గనఁగావలె వానిచిత్తమున్
స్వామికటాక్షమున్ దలఁచుభంగిని గార్యము రూప మొందఁగన్

క॥ మెఱియల మీఱెడివారలఁ
బురుషుల గాంతలను వానిబుద్ధిఁ బరీక్షన్
జరుపఁగ నంపితి, వాగలు
నురుధీవిపులుం డటంచు నొప్పిరి మిగులన్ " 73

ఉ॥ ఇట్లనుచున్న మిత్రుఁ గని యెంతయు మోదము మేలమీఱఁగా
నిట్లను 'మంత్రివర్యుఁ డతఁ డెంతయునున్ సుముఖుండు గాఁగ నీ
పట్ల మెలంగువాఁ డని యవశ్యము లౌ విషయమ్ము లెల్లఁ దా
నెట్లొ యెఱింగికొంటి నని యెంతయుఁ బల్కెఁబురోహితుండు తాన్

శా॥ ఆసంవర్ధనుఁ డైన, యామిని సుసౌమ్యాకారసంవర్ధనా
భ్యాసాదుల్ కని పెండ్లి సంగతి చెవింబ డ్డాదిగా నెంతొ యు
ల్లాసంబున్ గనుపట్టఁ జేయు నని, వైశ్యం బట్లు కావింపఁగా
నాసన్ తొందర వెట్టు నాతఁ డటు చేయంబోలు నెభ్భంగినిన్ 75

క॥ మిక్కిలి చదువరి, బహుజను
లెక్కువ మక్కువలఁ జేరుహితమణి మనకున్
జక్కనిముఖ్యుం, డాతని
నెక్కరణిన్ నమ్మకుంట యీ విషయమునన్! 76

క॥ శ్రుత్యంతరవిషయమ్ముల
నత్యంతముఁ దెలుపుచు మన యావాసములన్
నిత్యముఁ దిరుగుచుఁ జనియెడి
సత్యాఖ్యపురోహితవరుఁ జాల నెఱుఁగవే! 77

గీ॥ చక్కఁ గనియె సంవర్ధను జాతకమును
తెలియునట వానిఁ దద్బంధువులనుఁ గొంత
యరసెనట యట్లె మావిషయమ్ము లెల్ల
నింక నేటికి సంశయ, మిందు మనకు ? 78

ఉ॥ ఏనును సమ్మకమ్ము కలయిద్ధచరిత్రుల గూఢచారులన్
వానిఁ బరీక్ష సల్పుటకు వానిశుభాశుభముల్ కనుంగొనం
గా నియమించితిన్, దలఁపఁగాఁ దగు నన్ని యెఱింగి, యింతలో
నేను స్వయమ్ముగాఁ గనఁగ నెన్నియొ యున్నవి యిందుముందుగన్

శా॥ ఏ నాలస్యము సేయుచున్న నతఁ డెందే నేగెడున్, దొందరన్
బూనన్ రా దిటువంటికార్యముల సంపూర్ణంబుగా నెంచ, కె
ట్లే నాధీరుని మంచిచెడ్డలను నే నీక్షించి యెట్లొప్పునొ న
ట్లే నల్పొప్పఁగఁ జేయఁగా నగును సర్వేశున్ మదిన్ నమ్ముచున్"

## సత్యావధాని

మ॥ దిశలం దున్నసమస్తఖేటముల దీప్తిన్ మ్రింగి తానే నిరం
కుశతన్ దీవ్రకరాళిఁ బ్రాణులఁ దలంకుం బొందఁగాఁ జేసి, క
ర్కశుఁడై భానుఁడు నిస్తులప్రభల మేఘశ్రేణినిం ద్రోలుచున్
నిశితప్రజ్ఞ జగంబు లేలు ఘనతన్ గ్రీష్మర్తుమధ్యంబునన్ 81

శా॥ మందేహార్దనదక్షుఁ డౌరవి నభోమధ్యంబునం గ్రాలుచుం
డం, దీవ్రాతపతప్తులై చలువచోట్లం జేరఁగాఁ బ్రాణు లేఁ
గం, దోఁపంగఁ బురాణముల్ కథలు వేడ్కల్ గొంద ఱీక్షింప ని
ద్రం దూగాడుచుఁ గొంద ఱుండ, నొకమర్త్యశ్రేష్ఠుఁ డా యొండలోన్

గీ॥ వెనుక ముందులఁ బ్రక్కల వెదకి కనుచుఁ
జెమ్మటలుఁ గ్రమ్మగాఁ గడుశీఘ్రగతిని
యోజనానిమగ్నుఁ డగు నయ్యువకుఁ డెలమి
నాఁగె క్షణ మాడ నొక మేడద్వారమందు 83

కం॥ చిన్నదియు, సుధామయమున
నున్నదియు, నెన్నఁ దగిన నూత్నకళలతో
నున్నదియు, మిన్నగా నుతిఁ
గన్నది, సత్యావధాని ఘనహర్మ్య మటన్ 84

సీ॥ వేదశాస్త్రపురాణవివిధభావార్థప్ర
బోధనచాతురి మునుఁగఁ గోరి
మంత్రతంత్రానీకమర్మప్రకారప్ర
వచనపటిమ మేలు వడయఁ గోరి
జ్యోతిషప్రశ్నప్రశస్తిసక్తినిఁ బొంది
భవితవ్యవృత్తశ్రవణముఁ గోరి
వివిధభాషావిశేషవినోదగాథావి
చిత్రలీలలఁ దృప్తిఁ జెందఁ గోరి

మహితభువనమోహనసుధామధురవివిధ
వాగమృతమోదపూర్ణతఁ బడయఁ గోరి
స్త్రీపురుషబాలబాలికల్ చేర మిగులఁ
గిక్కిరిసి యుండు నామేడ రేవగళ్లు. 85

కం॥ తద్వీధిని నడచి యువకుఁడు
తద్వేశ్మములోనఁ జేరి ద్వారముచెంతన్
విద్వద్గోష్ఠుల నుండిన
తద్విభునిం బిలిచె నేకతము భాషింపన్ 86

సీ॥ లోనిగదిలోని కేఁగి యాలోన నొకట
స్వర్ణపీఠసుఖాసీను లై సపిదప
సావధానంబుగా విను మంచు యువకుఁ
డనియె నీరీతి నాత్రాన నతఁడు వినఁగ 87

ఉ॥ "ఓమహనీయ! రూప్యముల నొక్కసహస్రము మీఁగు కొన్న నా
యామిని నాకు భార్యయగు నట్లొనరించి ననున్ సతంబు ది
వ్యామలసౌఖ్యజాలముల నందఁగఁ జేసితి రీరు భవ్యల
క్ష్మీ, స్మయరమ్యహర్మ్యముల మేలిహిరణ్మయ కుట్టిమంబులన్ 88

కం॥ అజ్ఞానమె మేలునకుఁ గృ
తజ్ఞతఁ జూపింపకుంట ధరణీస్థలిపై
విజ్ఞప్రకరప్రవినుత
సుజ్ఞాన ! కృతజ్ఞుఁడఁ దమసుకృతికి నెంతేన్ 89

ఉ॥ ఆసచివుండు న న్నెఱుఁగ నంపినచారుల మోసగించుచున్
భాసురలీల వా రతనిపక్షను నన్నుగుఱించి పల్కఁ నేఁ
జేసినయత్నసంతతికి శ్రీవిభుసాయము లేకయున్నచో
నాసరి కట్లు కాఁగలదె న్యాయ్యము వల్కెడిచో, బుధోత్తమా!

కం॥ స్వామీ ! మీచే నాచే
నామంత్రివరుండు పనుచు నా చారులచే
నా మిత్ర మిత్రతతిచే
నా మెలఁతం బడయఁ గంటి నందఱచేతన్ 91

ఉ॥ మేలునుఁ జేయనేరుతురు మేదిని నెవ్వరుఁ గాని, యేరి కా
మేలును నిల్పుకోఁ గలుగునేటితనమ్ములు లేకపోవుచో
శ్రీలలనామనోహరుఁడుఁ జేయఁగఁ జాలునె సాయ మింతయే!
నోలి నదృష్టహీనుని సమున్నతుఁ జేయఁగ శక్యమే యెటన్! 92

ఉ॥ ఎత్తఱి సంపఁగిం గనిన నిట్టె నఖమ్ములఁ ద్రుంతు రాకులన్
గుత్తులఁ, బూలరాణి యని గొప్పవహించినయాగులాబి తా
నొత్తగు ముండ్లమధ్యమున నుండుటఁ గోయుదు, రేరుఁ బూవునే
మెత్తనివారి మొత్తుటలు మేదిని సాజముగాదె యేరికిన్! 93

మ॥ తొలి నన్నున్ ధనహీనుఁగాఁ నెఱిఁగి సంతోషానఁ బెండ్లాడినన్
దొలి రేయిన్ నగ లేమి లేమికి వగన్ దూఁగాడు నాలేమకై
దొలియామమ్మున నే గృహమ్ము విడి శక్తుల్ సూపి యెట్లో నగల్
దులలే నన్నిటి తెల్లవాఱుసరి కందున్ జేర్చి నే నిచ్చితిన్ 94

కం॥ పతి యిడినసొమ్ములని స
స్మృతిఁ జెలులం జెప్పుకొనఁగ మదిఁ గలఁచుచు ని
ట్టి తెఱఁగు వహించియుండును!
సత మిది సాజంబు కాదె చంద్రముఖులలోన్ 95

మ॥ మఱునాఁ డానగఁ దెల్లఁ బెట్టికొని శుంభల్లీలమైఁ దోడిపం
కరుహాక్షీతతిలో మెలంగుతఱిఁ దత్కాంతల్ నగల్ పొందుస
వ్వైరవున్ దెల్పు మటంచు నామెనుఁ గడున్ వేధింపఁగా నాఁటిరా
తిరి నన్నామె యనేకరీతులుగ వేధించెన్ వడిన్ దెల్పఁగన్ 96

ఉ॥ నెచ్చెలు లెల్ల యామినిని నిస్తులరీతిని భాధవెట్టుటని
మచ్చిక నన్నుఁ జేరి బతిమాలియుఁ బట్టును వట్టి యెట్టులో
చిచ్చునఁ బెట్టినంతపనిఁ జేసినఁ జెప్పితి తేనిగీమునన్
మ్రుచ్చిలిఁ దెచ్చినాఁడను పరుల్వినఁ బ్రాణము వోవు నంచిఁకన్

ఉ॥ కూరిమిఁ జేరి నారి యిటు కోరెనుగా యని చోరశాస్త్రపున్
నేరుపు మీఱ నేను ధృతినిన్ నృపుగేహము సొచ్చి చాతురిన్
వారలఁ గన్నుఁబ్రామి విలువల్ గలయానగ లిన్ని తెచ్చితిం
బో! రమణీలలామ కిటు పోలునె నన్ వెలిసేయ నీగతిన్! 98

ఉ॥ మానిని కుల్కుపల్కులు చమత్కృతియున్ గణనీయకౌశలం
బే నివి కాంచి చొక్కి మది యించుక నిల్వక ముందువెన్కలన్
గానక చెప్పివైచితిని, కాంతయు నెచ్చెలు లడ్డ యొత్తిడిన్
దాను వచించియుండు, నయినన్ మనపుట్టి మునింగె నీగతిన్ 99

ఉ॥ నీటను నూనెబొట్టువలె నిస్తులరీతిని వ్యాప్తినొంది యా
మాటలు కోట దాఁటి నృపమాళి చెవిం బడ, నల్ల నుల్లుచున్
వాటపుధాటి సూటి సరపాలకుఁ డాజ్ఞ నొసంగె నన్ వడిన్
బాటవ మొప్ప బద్ధుని నొనర్చుచుఁ దేరఁగ భృత్యపాళికిన్ 100

ఉ॥ ఏఁ దమయొద్ద దాఁచినవి యిర్వదివందలరూప్యముల్ తమిన్
వే దయసేయ నెట్లొ తెలివిన్ బురి వెల్వడి పాఱిపోదు, భా
గ్యోదయ ! ధారణిన్ బ్రతుకె యుండిన సౌఖ్యము లుండు, లేనిచో
నేదొ గతిన్ మనన్ దగు, నిఁ కేటికి వంతల నిందుఁ గుందుఁటల్!"

ఆ॥ సాధ్వసంబు మీఱ సంవర్ధనుం డిటు
పలుకుచుండ వింతఁబడుచు వినుచుఁ
జాలఁ గుపితదృష్టి సత్యావధాని వ
చించె నిట్లు కరుణ నెంచకుండ 102

కం॥ "తులువవు! విలువయుఁ జెడె నీ
వలనన్ వడి నాది కూడఁ, బలుకాకివి ! వి
ద్యలు నిన్నుఁ జేరి చెడెఁ బా
ములు తాఁకినయట్టిపాలఁబోలెన్ లీలన్ 103

కం॥ ఎవఁ డెఱుఁగును నీసొమ్ములు
భువిఁ ద్వద్దారిద్ర్యసత్యమునుఁ దెలియనివాఁ
డెవఁ డిందు ? నీవు నాకు ధ
నవిశాలము లిచ్చు టన్న నవ్వరె యెవరున్ ! 104

కం॥ దురదృష్టవంతునకు ని
ద్ధర మేలును జేయవశమె ధాతకునైనన్ !
గరమును వరలెడి సిరులను
సరి దొరలన్ ద్రోచికొంటి జడమతి వగుచున్ !" 105

కం॥ అని గద్దించుచుఁ బలుకఁగఁ
గని నిస్పృహఁ జెంది యతఁడుఁ గ్రక్కునఁ జని వీ
థినిఁ బడి యదృశ్యమయ్యెను
గనువారలు చిత్ర మొందఁగాఁ ద్రుటిలోనన్ 106

కం॥ 'క్షణ మాఁగ నాతనికి ర
క్షణ మాడక్ గలుగ దన్న ఘనభీతిని శి
క్షణమాత్రి ముండు నని తత్
క్షణ మాచిత్తంబు చెదరెఁ జన ని' మ్మనుచున్ 107

ఆ॥ వడిగ నచ్చోటు వీడి వాకిట జనములు
వేచి యున్నచోట వేగఁ జేరి
ముఖ్యము లగు పనుల ముందు కొందఱితొంద
రలనుఁ దీర్చి పిదప ప్రతిభ వఱల 108

కం॥ క్లిష్ట మగు శ్లోకతతులను
స్పష్టముగా బోధఁజేసె జనముల కచటన్
దుష్టియు నిష్టముఁ దనర వి
శిష్టత సత్యావధాని చీఁకటి వఱకున్ 109

కం॥ సాయంసమయం బగుటయు
నాయన సాయాహ్నవిధుల కాలస్యం బౌ
చాయల భయపడి జన మప్పు
డాయిలు వీడ్కొంచు వెడలి రాదినమునకున్ 110

గీ॥ ఇంతలోపల నాఇంటిమెదుట నాఁగె
జోడుగుఱ్ఱాలశకటంబు సొంపు మీఱి
దానిలోపల నుండి యిద్దఱు సుగాత్రు
లరిగి వానికి నతిఁ జేసి రతులభక్తి 111

గీ॥ మహిళమధ్య మెన్న మహి 'ళ'మధ్య మెంతొ
చక్షురానందదాయి యాఁజన్నదోయి
ఘనసువర్ణగేయంబును ఘనసువర్ణ
గేయ మగు లేమకాయమ్ము కేవలమ్ము 112

మ॥ కలసౌందర్యసమస్తమేక మయి యాకంజాక్షి యామాదిరిన్
గళలన్ జిమ్మెడి దర్శనీయవిమలాకారానకున్ దోఁడు ని
స్తులమౌ కాంచనభూషణాళి వెలదుస్తుల్ కీవియుం బొల్చి ప్ర
ష్టల దిగ్భ్రాంతులఁ జేయుచున్న దను చంచద్రూప యాబాలికన్

కం॥ మీలను బోలువిపులనే
త్రాలున్ జంద్రసఖముఖంబు భ్రాజితరూపం
బాలావణ్యప్రభయును
గాలాహిని బోలు వేణి గ్రాలెడిబాలన్ 114

కం॥ సర్వాంగరమ్యతలును సు
పర్వాంగన మించుచున్న బాలామణి నా
పర్వేందుముఖికి సేవల
నిర్వర్తించెడి నెలంత నెమ్మినిఁ గనుచున్ 115

కం॥ దీవనలిడి యావిబుధుఁడు
వేవేగము వేశ్మమున వివిక్తపు గదికిన్
రావించి గారవంబున
నావెలఁదులఁ గూరుచుండ నాజ్ఞాపించెన్ 116

మ॥ దిననాథుండు తలంగుపద్మమటు మూర్తిభావముం బొందియుం
డిన సంతాపరసాధిదేవత యనన్ జెన్నొందుచున్నట్టి యా
యెన లేనట్టి గుణస్వరూపఖనిఁ దా నీక్షించి సత్యావదా
ని నిజప్రేమ మృదూక్తి నామెమనమున్ దేర్పంగ యత్నించుచున్

ఉ॥ "నీమధురోక్తి నీ తెలివి నిస్తులరూపకళాప్రశస్తినిన్
యామిని! నీదుజీవిత మనంతసుఖాంబుధివీచిడోలలై
మే మొనరించినట్టికృషి మే లగు సత్ఫలమై యొసంగ కి
ట్లీమహితవ్యథన్ బడుట దెంతయు జంపపుకోఁత మాకిఁకన్ 118

శా॥ ఆ సంవర్ధనుబాహ్యారూపమును విద్యున్ దత్కాళానీకమూ
హాసంబున్ గని మోసమందుట నమూల్యంబైన నీజీవితం
బాసర్వాస్యము వాతఁ గూలుచు సవార్యం బుగ్రమూ ఘోర మ
న్యాసాధ్యంబును నై నదుస్థితి నసహ్యాం బొటఁ, బద్మేక్షణా! 119

ఉ॥ తావకభావిజీవితవిధాన మె ట్లుగ మాఱునో, జపం
బే విధిఁ జేసి యైన నిపు డింత పెనంగెడిచిక్కుఁ ద్రోవఁగా
నావలనన్ బొసంగునో, కనన్ ననుఁ దావకమాతకోరుటన్
రావలె నిట్టివేళ నని రా నొనరించితి నిన్నుఁ, బైదలీ! 120

మ॥ పరసర్గాదుల నొంచు టందుఁ దనదౌవర్గంబుదార్ఢ్యంబుగా
వరలం జేయఁ బ్రియుక్తియుక్తను సంవర్తించు చౌకొక్కటన్
సరిగా నింటికి రామి మీజనకుఁ, డీచాయన్ బనుల్ పోవు సం
చురుతాపంబున నీదుతల్లి యని, యెట్లో పోవ నన్ గోరెడిన్

కం॥ జతనముఁ గావించియు నీ
పతనము రాకుండ నిన్నుఁ బాలించెడి ది
ట్టతనము వీలుపడమి నీ
రతనముఁ బోలెడిచరిత్ర రమణిఁ దలంగెన్ 122

సీ॥ విఘ్నేశకాలమై వెలయుఁ బ్రాతఃకాల
మాదిపంచమభాగ మహమ్ము నందు
కౌమారకాలమై క్రాలు సంగవకాల
మలరు రెండవ పంచమాంశ మందు
వైష్ణవకాలమై పరఁగు మధ్యాహ్నంబు
నల తృతీయపుఁ బంచ మాంశ మందు
పైతృతకాల మివ్వగ నపరాహ్ణాంబు
చాతుర్థపంచమాంశ మహ మందు

దేవతాకాల మహాకాంతదివ్యకాల
మదియె దేవీసమార్చన కర్తవ్య మగుట
నిట్టివేళ నిర్ణర మ్మంటి నెట్టు లైన
సాయమును జేయ దేవీవిశాలకరుణ 123

కం॥ దేవీపూజను మొద లిడి
కావించెద నిప్పు డేను, గడవఱకును నీ
వీవేళ యుండు టర్హం
బీ వెలఁదికి వలయు నేని నేఁగఁగవచ్చున్ 124

ఆ॥వె॥ రెండు మూఁడు గడియ లుండవలసియుండు
నరిగి పనులు తీఱినంత వచ్చి
కలసిపోవ నగును కా కిల్లు పనిలేక
యున్న నామెకూడ నుండవచ్చు 125

కం॥ అంకిలి సెప్పక మది గల
యంకిలి మాయంగ దేవి నర్చించిన నీ
యంకిలిఁ బాసెదు వడి నో
పంకజముఖి! కూరుచుండు భక్తి దలిర్పన్ 126

శా॥ ఏ దేవీకరుణాకటాక్షములచే నీబ్రహ్మరుద్రాదు లెం
తే దక్షత్వమునన్ స్వకర్మముల హాయిన్ వర్తిలన్ నేస్తురో
యాదివ్యామల భవ్యరూపరుచిరం బాదృష్టి నీక్షించి నీ
దౌర్దైన్యమ్మును గాపుఁగాక, ద్విరదోద్యద్గామినీ! యామినీ!

కం॥ ఇటు పలికి పుడమివేలుపు
స్ఫుట మగుమంత్రాళి మిగులఁ జొక్కపు రీతిన్
బటులీలఁ జదివి మొదలిడె
నటు పిమ్మట దేవిపూజ నార్భాటముగన్ 128

కం॥ దివ్య మగుశ్లోకరాజిని
శ్రావ్యముగాఁ జదివి పూజ సలిపి జపమునన్
భవ్యగతిఁ నిలిచి తడవుగ
గవ్యక్షీరము నివేదనముఁ చేసి పారిన్ 129

కం॥ ఒకగడియ యయినతటిఁ బ్రి
క్కటిఁ దిరుగుచుఁ గాంత నొంటిగాఁ గని తా నిం
చుక దేవీకరుణాసూ
చకముగఁ జని కుంకుమప్రసాదంబులతోన్ 130

శా॥ పూజాకుంకుమ బొట్టువెట్టుచుఁ గరంబున్ లాగి హస్తంబునన్
దా జాఱన్ విడుచున్ బ్రసాదమును, లోనన్ గైకొనం బల్లి యెం
తె జాలిం బడుచున్ సుగాత్రిగతిఁ క్కె, యేణాక్షి యంసంబుపై
నోజన్ దట్టుచు భీతి వద్దనుచు స్థైర్యోత్సాహముల్ గూర్చుచున్

శా॥ "శ్రీదేవీకరుణాకటాక్షముల నీ చిక్కుల్ వడిన్ వీడి తేఁ
డే దాక్షిణ్యము మీఱ నీపతినిఁ దా నీక్షించునట్లున్ నినున్
భూదేవుండునుఁ బ్రేమఁ గాంచఁగ జపంబున్ బ్రీక్షఁ గావింపగా
నే దీక్షన్ వహియింతు, దేవియును నిల్లు పల్కెనాయాత్మలోన్

మ॥ అని యాకోమలిపైఁ బ్రిపై నిమిరి ప్రేమాన్వితుఁడుంబోలెఁ, గ
ష్టనికాయం బిట్టు నీకు రాఁదగునె, బిడ్డా!' యంచు నాబాలపైఁ
దనహస్తంబును వైచి దగ్గఱకు దట్టం జేర్చి, 'నా ప్రేజ్ఞచే
తను గాపాడెద నిన్న' టంచుఁ దమి వక్త్రం బెత్తి ముద్దాడఁబోన్

కం॥ అదరున బెదరుచు సుదతియుఁ
బదములు తడఁబడఁగఁ బెదవి వణఁకఁ గనులఁ గెం
పు దనర మేనుఁ జెమర్పఁగ
నొదుఁగుచు నోపికను వీడి యూరక కనినన్. 134

శా॥ "నీనైజం బయినట్టిమంకుతనమే నీ విందునన్ దేక నా
యానన్ నిల్పెడిచో సదా ముదము సొమ్మా నీకు, లేదన్నచో
స్వీనెచ్చ్యం బిక నేరికిం గలుగ, దో నీరేజపత్త్రేక్షణా!
పోనీఁబోకుము కాల" మంచు వడి నబ్బోటిన్ గడున్ బట్టఁబోఁ

కం॥ విడివడి తడఁబడి దడఁ గొని
గడగడ నొడలెల్ల వడఁకఁ గడుఁజిడిముడితో
నెడఁదఁగల బెడద కినుమడి
నడచెడి చెడుగొడవ కడలి నడుమఁ దెగడుచున్ 136

కం॥ "నాస్థితియును నీ స్థితియును
నీస్థితి నాస్థను వహింప నేస్థితి నీ కా
నాస్థితి నీ హృదయంబున
సుస్థిరముగ నెఱిఁగికొనియె చొచ్చితివె యిటుల్ ?" 137

కం॥ అని పొగడుచుఁ గనుగొను యా
మిసిఁ గని విబుధవరుఁడు స్మేరాననుఁడై
'ననుఁ గూర్చి యేమి పలికెదవు
జనముల నమ్మింపలేవు చాలింతి వనుచున్' 138

ద్వి॥ ఇవ్విధి నవ్వుచు నవ్విభుఁ డనఁగ । నవ్వారవర్తిని యివ్వగం బలికె

కం॥ "మతి నిర్మలగతి నుంచుట
యితరులకుఁ మేలుసేయు టెంచఁ గనేడిచో
నితరులకంటెను నీకే
హితశాంతిసుఖప్రదంబు, హేలం గనుమా! 140

శా॥ శావింపంబడు కార్యరాజి నితరుల్ కన్గొంట లే దంచు లో
భావం బొందుటె మార్గ్య, మీవు కనినన్ బ్రాల్మాలినం గూడఁ ద
ద్భావంబుల్ పనులున్ వెలింబడు తొలిన్ వ్యాప్తంబులై లీల నెం
తే వృద్ధిన్ నినుఁ దత్ఫలంబుఁ గనఁగా నేఁచున్ సమర్థంబులై

కం॥ దుర్భావము నెమ్మదిఁ బ్రా
దుర్భావము గనుటవలన దోష మ్మెపుడున్
దుర్భావచక్రవర్తీ!
నిర్భరముగ నీకుఁగాదె నిజ మంచెడిచోన్! 142

చం॥ పెదవిని దాటుమాట పృథివిన్ వడి దాటు నటంట యంత్రి మిం
పొదవఁగఁ జాటుఁ గ్రిమ్మఱఁ దదుస్థలఁ బల్కుచు, నట్టిరీతి నే
మదిఁ గలయోజనల్ తెలుపుయూన్యలఁ బట్టి యెఱుంగ నేమదిన్
బొదలుతలంపులున్ జననముం గనునంత నె పృథ్వి దాటుటల్

చం॥ ధ్వనులతరంగముల్ వలెనె భావతరంగములున్ జనించునం
తనె జగమెల్ల వ్యాప్తమయి తత్ఫల మొందఁగఁజేయు నీ వెఱిం
గినఁ గనకున్న, నేపరునికిన్ దెలియంబడ దంచు నెంచ కా
త్మను ఖలవృత్తిశూన్యముగ మార్పుము, పుణ్యజనాగ్రగణ్యుఁడా!

కం॥ నీ విద్యాపటిమంబుల
నీవెల్లల మోసగించుటే శక్యంబా
నీవిద్యల నీ కొసఁగిన
యావిశ్వేశుని మొఱఁగు టెట్లు తరంబౌ ? 145

మ॥ ఎలమిన్ సర్వగసచ్చిదుత్తమవిశుద్ధైకాత్మ యూతాఁ దద
న్యులకున్ జేసెడి కీడు మేల్గతఁడె పొందున్, దాను ప్రత్యేకతన్
నిలఁగా లేఁడు నరుండు సుంతయును, నన్నింటన్ బ్రపంచంబు నం
దలి సంబంధము లుంట, నీ కొఱకె నీ దౌష్ట్యంబు వీడన్ వలెన్''

చం॥ అనఁగఁ గురంగి పైని బడు నట్టిపులింబలెఁ జూచుచుండఁ గ్ర
క్కున జలజాక్షి పైఁ బడుచుఁ గుయ్యిడకుండగ నోటగుడ్డలన్
జొనుపుచుఁ గాలుసేతులను సూటిగఁ గట్టి యతండు మూల నుం
డినగది దాఁచి, యెంతయు వడిన్ బిలిపించెను భృత్యు నొక్కనిన్

కం॥ వేగమె శ్యామలమిత్రినిఁ
బేఁగా నాజ్ఞప్తిఁజేసి తెచ్చినపిదపన్
లోఁగొని యాతనిమనమును
లోఁగొను రూప్యము లిడి తుత్రిటిలోఁ బదినూర్లన్ 148

మ॥ అతిగూఢంబుగ వేగ మీసుదతిఁ బ్రాణాంతంబుఁ గావింపమిన్
మితిలేనట్టివ్యథాళి నేఁ బడుదు, దీనిన్ వేగఁ గొంపొమ్ము ! స
మ్మతి నీలేమ నగల్ క్రిమాన విభజింపంబోలు నీ వేనుఁ ద
త్పితకున్ తెల్పుదు వీడు వీడి యెటొ యార్తిఁ బోయెనం చెట్టులో”

## అపమర్శము

శా॥ “అమ్మా! మాధురి! యిద్ది మంకుతనమో! యాత్యంతిక మ్మాసతీ
త్వమ్మో! ప్రేమయొ! నాదుకర్మమొ! కథాభాగంబులం దేఁడ నే
నిమ్మాడ్కిన్ గనఁ, గూడగుడ్డయును లే కెన్నాళ్ళు నీ వుందుఁ? బ్రా
ణమ్మే పోయిన వెన్క నింక నిలఁ గానన్ సౌఖ్య మే ముండెడిని?

మ॥ బలవంతుల్ ధనవంతులాన్ విమలరూపభ్రాజు లుద్యోగవం
తుల సంఖ్యాకులు కోరినన్ వినక రంతుం జేసి నీ వెట్టులో
యఁలసంవర్ధను నిచ్చగించుటకు లో హర్షంబె కా కిద్ది యీ
సిలువుం గూర్చి హరించు హేతు వని నాచిత్తంబునన్ దోఁచెనే ?

కం॥ సరిగా రెండుదినంబుల
వఱ కీ విటు మాను నెడలఁ బ్రాణమె పోవున్
ధర నాపై నీకుఁ గనఁ గల
వరఫల మది యేదొ తెలుపు, పంకజనయనా !

శా॥ ఆతం డొక్కదినంబు కూడ మనగేహంబందు లేఁ డయ్యొ సం
ప్రీతిన్ ! నూతన మయ్యెఁ బట్టణగతుల్! నే లేదొ కీ డేదొ త
చ్చేతంబుం గనదయ్యె! లేని యెడలన్ జేకొన్న యాశ్యామలుం
లాతుల్ లేరొకొ! పల్లెటూరిపశు వేలా నీకు! శాతోదరీ 143

క॥ నెలయాలికి నొకమగఁడునుఁ
గలఁ గనుటకు నొక్కగతియుఁ గలుగుట వింతే!
వెలఁదులు నవ్వరె యెవరికిఁ
దెలియని జడుకొఱకు నిట్లు తిప్పలు వడుటన్! 154

మ॥ ధన మవ్వారిగ నుంటఁ గన్గొనుచు నేతత్స్వామలుం డెట్లొ యా
తని భ్రమించి ధనంబుఁ గైకొనియెనో! తన్మంత్రియింటన్ శుభో
జనముల్ చేయుచు నిన్నతండు విడెనో! చాలున్, మహామేయుఁ జే
కొనఁగాఁ గలిగితి వెంచి యెంచి! తుల నీకుం గల్గునే యెచ్చటన్!

శా॥ విద్యారూపకళావిలాసతతులన్ విఖ్యాతఁగా జేయుచో
హృద్యాకారంబుల నెల్లఁ గూర్చి నను సంప్రీతాత్మగాఁ జేయు దం
చుద్వల్లీలల నీకు నే విడితి నా కున్నట్టియైశ్వర్యమున్
బోద్వాం బొప్పఁగ నన్నుఁ గూర్చితి విటుల్ నూనంబుగా నల్వరన్

ఆ॥ వె॥ ఆటవెలఁది ముందుఁ దేటగీతి తగల
చంపకోత్పలములు సాటి గాసి
మధురమృదుసుగంధి మత్తేభగామిని
వీవె యిట్టులు మ్రగ్గ నెంతవింత! 157

మ॥ హృదయాహ్లాదంబున మేటినాయకమణుల్, కోరఁగంటిదృష్టిన్ గళా
స్పదులున్, బొమ్మమొగిడ్పులన్ బాగుత్తమైశ్వర్యపరిభాశోభితుల్
పదవిన్యాసములన్ సమర్పజనులున్ బాదమ్ములన్ వ్రాలి నో
మదిరాక్షీ! యిటు లేల నేలఁ బడ నెప్పో నీ ప్రభావోన్నతిన్!"

ఆ॥వె॥ బహువిధముల నిట్లు వాకొనుచున్న యా
వేశ్యమాత యెదుటఁ బృథివి మీఁద
మూర్తిఁ గొన్నయట్టిపూర్తి యార్తియొ నాఁ బ
డుండె మాధురి కడురూఢి మెఱయు 159

మ॥ నగ లందంబులు వీడి తిండి మొదలంటన్ వీడి జీర్ణస్థితిన్
మిగులన్ మాసిన చేలమున్ గటుఁగడున్ దీనంపుదృగ్జాల మొ
ప్ప గవాక్షమ్మునె చూచుచున్న కృశ మావక్త్రిన్, బ్రాణావళి
ష్టగతిన్ మానమునన్ బరుండె నగజన్ స్వాంతంబునన్ నిల్పుచున్

కం॥ 'మాధురి! మాధురి!' యనుచున్
వీధిని వినఁబడుట వినుచు, విలు విడు ఖగమై
బాధలు మటుమాయము గా
మాధురి వడిఁ దలుపుఁ గెఱచి మాన్యునిఁ గనుచున్ 161

చం॥ పదముల వ్రాలి యశ్రుతతి వానిని క్షాళనముం బొనర్చి స
మ్మదమున లోఁ దమం బెడలిపోవఁగ వానికర మ్ము రమ్ము నం
దదుముచు లోన నున్న గదియందునఁ జేర్చుచుఁ బ్రేమ సేమ మిం
పొదవఁగఁ బృచ్ఛఁజేసి మహితోన్నతి నాతనిపజ్జ నిల్చెనన్ 162

శా॥ తా నీచోటును వీడి యున్నది మొదల్ తత్పంకజాతాక్షి సుం
తే నిద్రాహృతిభూషణాదికము లే కిమ్మాడ్కి నేకాగ్రతన్
దా నేలం బడియుండుటల్ వినుచుఁ దద్దస్ దేర్చుచున్ స్నానమున్
బానం బొప్పిదపన్ వచించెఁగధ సర్వం బాసరోజాక్షికిన్ 163

శా॥ ఆసంవర్ధనుఁ డట్లు యామిని వివాహం బాడు టాలించి యం
తే సంతోషముఁ జెందె మాధురి, ధరిత్రీంద్రాజ్ఞ నాలించుటన్
ద్రాసం బొందుచుఁ దద్విముక్తి నిడ నార్తత్రాణపారీణుఁడౌ
నాసర్వేశుఁడుఁ గూడఁ జాలఁ డని యత్యంతవ్యథాపూర్ణ, కాన్

గీ॥ మూసియున్నట్టితలుపులఁ ద్రోసికొనుచు
వేశ్యమాత యాఁపినఁ గూడ వేగ మలర
వచ్చి శ్యామలశాస్త్రి సంవర్ధను నటఁ
గాంచి హర్షింప శ్యామలుఁ గాంచి యతఁడు 165

కం॥ "నే వచియింపఁగ శక్యమె
నావిషయం బీతఁ డొందిన శ్రమంబును, నే
నావిధి యామినిఁ గైకొన
నీవిప్రుఁడె కతము, కొనిన నేమి ధనంబుల్ ! 166

కం॥ సత్యావధానికిని నా
కత్యంతము మైత్రిఁ గూర్చి యాతఁ డమాత్యున్
జాత్యభిమానవరిష్ఠు న
పత్యము నా కీయఁ జేసె వాక్చాతురి చేస్ "

కం॥ అని యాతం డను చుండఁగ
గని శ్యామలునొడలి పైని గలదెబ్బల నా
వనజాక్షి 'యవ్వి యేగతి
జనియించిన' వంచు నడిగె సరభసరీతిన్ 168

కం॥ అదరుచు బదులిడె నాతఁడు
విదుర వనయుగమున నుండి నేలకు రాత్రిన్
బెదరునఁ బడుటఁ దగిలె నని
యది విని సంవర్ధనుఁడు హసియించి యనెన్. 169

ఉ॥ "జ్యోతిషమందు నా కితరశాస్త్రములంబలెఁ బ్రజ్ఞ యుంటచే
నీతఁడు దెబ్బ లెట్లు వడె నిప్పుడు తెల్పఁగ నేర్తు, రాత్రియే
యీతఁడు నింకఁ గొందఱును నింతి నొకర్తుకఁ గొంచుఁ బోవుచో
నీతని వారిఁ గొట్టి వనజేక్షణఁ గైకొని పోయి రవ్వరో 170

కం॥ 'కా దని యుందువె, నెచ్చెలి, !
యేదియు నిందుల' " నటంచు నెంతయు మృదుహా
సాదుల నచ్చిక నతఁ డన
వాదింపక శ్యామలుండు పలికెడి నిట్టుల్ 171

గీ॥ "ఇదివఱకె కాంచి యుంటి నే నెన్నొగతుల
నీదుసర్వశాస్త్రప్రజ్ఞ నిశిత మనుచుఁ
పక్షరాజకీయాదులు ప్రబలుచోట్ల
నిట్టిభంగంబు లుండు, నిం దేమి వింత ? 172

గీ॥ ఆశయంబులు గొప్పవై యలరుఁ గాని
యాచరణమందుఁ గల్గుటే యరిది యెందుఁ
పక్షరాజకీయాదులు పరఁగుచోట్ల
సాజ మిది. దీని మార్పంగ శక్య మగునె ? 173

మ॥ అధికారాదుల నొందు, టందు నధికారానీకముల్ నిల్పుటం
దధికారాదుల నిర్వహించుటను, సాహాయ్యంబు గావించున
య్యధిమిత్రాళికి మేలు చూపుటల, నన్యంబైనపక్షాదులన్
విధిగా లోకువ నుంచు టందు, నెటు పృథ్విన్ నిల్చు సద్ధర్మముల్

కం॥ ఏతద్రీతుల నధికృతి
చేతులఁ గలవారె సేయఁ, జిత్రమె యధికా
రేతరవర్గమువారల
చేతము లెన్నొ యధర్మసేనుల మనుటల్ ! 175

మ॥ అధికారేతరవర్గమందలియమేయప్రాభవోపేతు లి
వ్విధికిన్ నీస్థితిఁ దెచ్చి రాసచివుపై బీరాన, నాటేని కా
విధివిశ్వాసము పెంచురీతులు బిగన్ బెర్గొందె, నీపైసదు
ష్పృథ మవ్వారలయత్నమందు మిగులన్ సాయంబుగా నయ్యెడిన్

శా॥ ఈరీతిన్ మనువారివర్తనమునం దెన్నెన్ని యనర్థంబులో
ధీరోదాత్తతతుల్ మణింగెడినొ యార్తిన్ నిస్సహాయస్థితిన్
స్ఫారప్రాభవు లౌచు నెందఱు శఠుల్ భవ్యాధికారాదులన్
మీఱం గల్గి దురాగతాదుల ధరన్ వేధింతురో, లెక్కయే!

మ॥ పరవర్గాళి నభూతకల్పనలచే వంపం బ్రియత్నించు నె
వ్వరు స్వల్పం బగుహేతువే దొరుక నుబ్బన్ జేయరే యెన్నొమా
దిరులన్! వారును వీరు పోరుతఱినిన్ డెల్విన్ దృతీయుండు మీ
ఱి రథంబెక్కెడి! ధర్మ మేడ నిఁక వర్గీయంపు రాజ్యంబులోన్! 178

మ॥ ప్రిజలన్ వీలయినట్టిరీతులుగఁ దద్వర్గోపయోగాదులం
దుఁ జరింపన్ జన వాడుపట్లఁ బ్రిజలందున్ బుట్టి పెంపొందు న
క్కజ మౌ నాశనకారణం బగుకుమార్గ శ్రేణు లెన్నెన్నొ య
య్యజుఁడేనిన్ వివరింపశక్యమొకొ! యేలా కల్గుశాంత్యున్నతుల్

కం॥ నాయము నన్యాయము నని
యేమెడ నిది గౌరవంబు ని దగౌరవమం
చీయిలఁదలంకు సోమరి
కే యున్నతికలుగ నేర్చు నేవిషయమునన్? 180

కం॥ సరి! యీసగాగముల కే
మి! రయంబుగ రమ్మ! నిన్ను మేకొని బంధిం
ప రభసమున భటు లట సిలి
చిరి, నిన్ గొంపోప నేనుఁ జేరితి నిటకున్" 181

మ॥ అని యాశ్యాములుఁ పన్న, మాధురియు నత్యంతవ్యథాపూర్ణయై
'ధన మెంతెంతలు గొంటి పేఘనుసిరొమ్ముప్ నీవు! విశ్వాసము
గనఁగా వర్గాకొ! నూఱురూక లివె వేగ్గె కొంచు నోర్గి బటా
ళినిఁ బోద్రోలు' మటంచు రూప్యములఁ జెల్లింపంగ నప్పుడుఁన్

ఆ॥వె॥ "ఒప్పగించుకొఱకె యొక్క నూఱియంగ
నొప్పఁజెప్పి పంప నొక్క నూఱె!
యేది కష్టతరము యించు కంత గ్రహించి
యన్యరీతి సేయు" మన్న నామె 183

మ॥ మఱియొ కేఁబది రూకలిచ్చుకొని యమ్మాన్యాత్మ యవ్వానిజె
చ్చెఱ నవ్వీధికిఁ గొంచుఁబోయి భటరాజిన్ గాంచి యచ్చోటని
వ్వేరనుం బొందును మైనసంగు నగలన్ వేయైదు వేల్ రూకలన్
ధరఁ బెంపొందెడి వాని వారికిడె నాత్రం బొప్ప లంచంబుగన్

కం॥ ఏణనయన యెటులో భట
శ్రేణిన్ శ్యామలు దయార్ద్రచిత్తులఁ జేయన్
బ్రాణేశ్వరునికిఁ బ్రాణ
త్రాణ మ్మిడ మాట నిచ్చి తరలిరి వారల్ 185

శా॥ ఆసీమంతిని లోని కేఁగి సకలం బామూలచూడంబుగా
నాసంవర్ధనధీరు కర్ణముల వేయన్ నవ్వి యాతండు 'సం
త్రాసం బీగతి నొంద నేమి ఫల మొందం గల్గు? సవ్వార లిం
దే సంచారము సేయ కెట్లు సన నా నీచోరుఁ గొంపోవకే?'

మ॥ అని యామాధురి గొన్నయాత్రమునకై యాతం డటన్ మందలిం
చి నయాపిమ్మట ధైర్యవాక్యముల నౌచిత్యంబు పొల్పొంద నా
మెను నుత్సాహినిగా నొనర్చి పురికిన్ మెల్లంగఁ దా నేఁగి యం
దునఁ గొన్నింటిని ముఖ్యకార్యములఁ బొత్తుం జేసి రాఁ గోరినన్

శా॥ 'ఈవాతావరణమ్మునందుఁ బురిలో నేమూలకున్ సుంతియున్
బోవన్ భావ్యము కాదు, పోవ ససుపుల్ పోవున్, వడిన్ జాతురిన్
బోవన్ మేలు పురమ్ము దాఁటి' యని యంభోజాక్షి పల్కంగ స
ద్భావం బొప్పఁగ నాతఁ డామెను ధృతిన్ భాసిల్లఁగాఁ జేయుచున్

మ॥ "'అతిసంతృప్తికరంబుగాఁ బిత్రృధనం బ్జాక్షి కెం తుండినన్
బతిసంపాదన మంచుఁ గొంత ధనమో బంగారమో లేనిచో
సతి నూనత్వము నొందు నొక్కొకతఱిన్ సాధ్యంబు గాకున్న స
మ్మతి నొందన్ జనుఁగాక సాధ్య మయినం బాట్లేల నీరీతిగన్?'

కం॥ కడు నిటు పడఁతుక యెడఁదం
జిడిముడి భావంబు రగులఁ జేయుటకొఱకై
తడయక జడియక నేనే
కడఁగుచు యామినిని నిట్టిగతి నడపితినా! 190

కం॥ ఒకపని సాధించెడిపూ
నికమై నిటు లాసుగాత్రి నేనే యీదా
రికిఁ దెచ్చి యిటుల నడిపితి
వికలాత్మవు కాక వేచి విను తద్విధముఞ్ 191

కం॥ చింతలకు మదినిఁ దావిడు
చింతలు నంతలుఁగఁ బెంచి యెంచ కితర మా
చింతల మానుచు మాధవు
చింతల మను చుండు, మగుడఁ జేరుదు వడిగన్ 192

ఆ॥వె॥ ఎదురు పలుకఁబోక ఎదురు చూచుచు నుండు
మేను వచ్చుదనుక నిటనె ధృతిని
సుగుణనిలయ వేని చొక్కమీశ్వరభక్తి
విజయ మొంది వత్తు వేగ మేను" 193

శా॥ ఎన్నోరీతుల నచ్చఁటఁజిక్కి తన కేయిక్కట్టు రానేర దం
చన్నారీమణి నమ్మఁజేయుచు నతం డచ్చోటికిఞ్ వచ్చుదాఁ
క న్నించం బగుకాంతిరత్నముఁ గనంగా వట్టటం చెన్నియే
వన్నెల్ తిన్నగ మిన్న వల్కి యతఁ డప్పట్టస్ బ్రయాణంబు కాఞ్

కం॥ ఎదురాడ నోడియును దన
మది నేమియుఁ దోఁచ కామె మానన మెనసి, తా
నెద నీశు నిలిపె వేడును
నడనున నాతనికి సుఖజయాయువు లీయన్

చం॥ ఘనబలశిక్షితోగ్రదశకంధర కంధరనీలదేహ దే
హసియమునాతిరిక్త విమలాత్మక యాత్మకధావిమోహితా
త్మనుపమధీర ధీరవిబుధా విబుధాధిపసేవ్యపాద పా
దనిహతిరక్షితోపలవిధప్రమదా ప్రమదాసురాంతకా! 196

ద్వితీయ సముల్లాసము సమాప్తము

# సంవర్ధనము.

## తృతీయ సముల్లాసము

కం॥ శ్రీమద్దివ్యమృదుకటా
క్షామృతసంపోషితాఖిలాశ్రితనికర
క్షేమా! సీతాకామా!
ప్రేమాన్వితసుగుణధామ! విబుధస్తోమా! 1

## సమాధానము

చం॥ మనసచివుండు ధీరమణి మాన్యకుమారికిఁ బెండ్లియౌటయున్
బెనిమిటి ఘోర చోరమణి వీఁకను బంధితుఁ డౌటయున్ నరేం
ద్రుని కతఁ డెంచు ద్రోహమును రోయుచు రాజసభాసదుల్ రయం
బున నురిఁ దీయ నెన్నుటయుఁ బుట్టె విచిత్రము గాఁగ నింతలోన్

కం॥ నిశ్చింత మున్నవాఁ డఁట!
నిశ్చయముగ సర్వశాస్త్రనిపుణుం డఁట! తా
నాశ్చర్య మొప్ప సకలవి
పశ్చిల్లోకనుతిఁ గన్నవాఁ డఁట మిగులన్! 3

కం॥ వింతల వింతగ నింతలు
నింతటిలోఁ గాంతు మంచు నెంచితి మొక్కొ!
యింతటి పండితమండనుఁ
డింత యకృత్యంబు చేసి యిటు లౌటేమో! 4

ఉ॥ శ్యామలశాస్త్రివంటి ఖలు లాతనికిన్ హితులంట, యెప్పుడున్
వేమఱు నిందు నందుఁ గడుఁ బెద్దపనుల్ గలవాఁడు వోలె నే
యామము సంచరించునఁట, యంతటిపండితుఁ డైనవాని కి
క్లేమిటికిన్ విధించె విధి యిందునియందలికందుమాదిరిన్ ! 5

ఆ॥వె॥ ఉరికి ముందు దోషి కొక్క కోరికనిచ్చు
చుంటఁ గలదు కాదె యుర్వియందు !
నటులె యితని కీయ నధిపునిసభలోనఁ
బలుకఁ గోరెనంట పావుగంట 6

ఆ॥వె॥ అమరుకంబువోలి యమరంబునుం బోలి
యిద్ధకావ్య మిద్దియే నతండు
మృతికి ముందుఁ బలుక మతిఁ బూనెనో ! కాక
సచివుసాయమునకు సమయ మిడెనో ! 7

చం॥ సకలం బైన ప్రజావళిన్ నిలిచి జస్వాంతుండు గా నున్న యె
న్నికలం గూర్చి ప్రబోధమున్ సలుపఁగా నేఁ డెల్లు నేర్పాటయై
ప్రకటింపంబడి యుంట నాసభనె సంభాషింప నాజ్ఞప్తి వా
నికి నీయంబడి యుండు నాతఁ డనుదానిన్ వాని వీక్షింపఁగన్”

మ॥ ఇటు లొక్కొక్కరితో నొకళ్లను, చటన్ హేలాగతిన్ మర్త్యుల
చ్చట వారెల్లరు గుంపులై సభను గాంచం బోయి, రానాఁడు కా
కటు లేనాఁడును లక్షలాది యటు మర్త్యశ్రేణు వింపొంద కుం
డుట నాశ్చర్యముఁ బొంది రెల్లరును బిట్టున్ దత్సభావ్యాప్తికిన్

మ॥ అలసంవర్ధను సైన్యమందలిజనం బాడాడ సామాన్యమ
ర్త్యులలీలన్ జరియించుచున్ సభను మార్పున్ బొందు వేషాల ని
స్తులసంఖ్యాకులు చేరియుండుట నటన్ సొంపున్ వహించెన్ సభా
స్థల, మీసంగతి నే రెఱుంగమిని నాశ్చర్యంబు పెంపొందెడిన్ 10

గీ॥ వివిధ వర్గైక్య సూచక విజయకేత
నమ్ము సమ్మోద మిడుచు నున్నతుల వెలయ
మహితదూరశ్రవణయంత్రసహిత మగుచుఁ
బటువిశాలత మించె సభాస్థలంబు 11

గీ॥ బహువిధసువర్ణతోరణపంక్తి యనఁటి
కంబములు, నంద మగు మేలుకట్లు, సుజన
గణ్యమై యొప్పు భూర్యలంకార తతులు
మీఁటె సభఁజేరి కనువారు కేరి పొగడ 12

మ॥ చివురాకుంగమియున్ బ్రసూనములు వాసిన్ బొల్చు లేఁగొమ్మలు
ద్దవిడిన్ రమ్యతఁ దావు లెల్లెడల వ్యాప్తంబౌ నటుల్ చేసి, ని
ల్వ, విచిత్రం బగు సాలభంజికలు జీవచ్చిత్రముల్ వోలి మ
ర్త్యవితానమ్ముల పై సుగంధజల ముద్యల్లీలన్మెఁ జల్లెడిన్ 13

గీ॥ కాంతిమంతంబును ఘనంబుఁ గాచమయము
గడు నమూల్యములౌ ననేకవిధము లగు
వర్ణములఁ జిమ్ముచున్న రూపములు వ్రేలెఁ
బందిరిని నిందు నందుఁ జూపఱులు బ్రమయ 14

గీ॥ వివిధవర్గనాయకులవి, విశ్రుతులవి,
విజయగాథావళిస్మృతిఁ బెంచున నియుఁ
జిత్రచిత్రంబు లందందుఁ జెలఁగి జనుల
నిస్తులానందలహరినిన్ దేల్చె మిగుల 15

కం॥ ఘనమోద మొసఁగ నెల్లరు
జనములు నాసభను జేరి సమత వినంగాఁ
గనఁగనుఁ దగు నేర్పాటులు
దనరింపఁగఁబడియె నచటఁ దత్‌జ్ఞులు మెచ్చన్ 16

మ॥ జయరావమ్ములు మిన్నుముట్ట నమితోత్సాహప్రమోదంబులున్
నయ మొప్పన్ గవిగాయకుల్ పొగడ నానందంబు దీపింప నా
శయముల్ ధీరులు బిగ్గ వల్క నటకున్ సర్వంసహాకాంతుఁ డెం
తయు శ్రీవిన్ బరివారయుక్తుఁ డగుచున్ నల్వొప్ప నేఁతెంచినన్

క॥ రాకాశశిగాకకు నీ
రాకర మేకరణిఁ గెరలు నాకరణిని మో
దాకర మగు నాసభ ఘో
షాకలితం బగుచుఁ గెరలె నాసమయమునన్ 18

మ॥ నవభావోదయకారియై కువలయానందంబు నొందించు రా
జువలెన్ దానును మిత్రమిత్రుఁడయి సత్ స్తోమప్రయుక్తుండునున్
గవిసంప్రీతుఁడు మర్త్యహృత్కువలయానందప్రదుండున్ దిదృ
క్షువినోదుండును హైమదుండు నయి రాజున్ బొల్చెడిన్ దత్సభన్

శా॥ ధీరుల్ ముఖ్యులు నాయకుల్ మొదట దీప్తిన్ గొన్ని యంశంబులన్
స్ఫారప్రాభవు లౌచుఁ బల్కుపిదపన్ సంవర్ధనుం డా సభన్
గోరెన్ బల్కఁగ స్వల్పకాల మురికిన్ బూర్వంబునా వించు న
వ్వీరగ్రామణి వేగ మాపని సమాప్తిన్ జేయఁగాఁ బంచుచున్ 10

క॥ 'పశ్చాత్తాపము నిచట వి
పశ్చిల్లోకమునఁ దెలియఁబఱచుచుఁ బిదపన్
నిశ్చింత మసువు వీడఁగ
దుశ్చరితుఁడు తలఁచె ననుచుఁ దోఁచెడి ననియెన్' 21

శా॥ ధీరాకారుని మారసుందరునిఁ దత్తేజోవిరాజగ్ఘనున్
వీరాగ్రేసరుఁ బండితున్ ఘనకళావిస్ఫారు సంవర్ధనున్
స్మేరాస్యున్ గని యట్టిభవ్యునికి తన్నిచత్వమున్ బూనఁగా
నేరీతిన్ విధి కూర్చెనో యనుచు వా రెంతేని చింతింపఁగన్ 22

మ॥ ఘను సంవర్ధను సద్యశోధను మహాకార్యంబునం దెచ్చి భృ
త్యనికాయంబు సభాస్థలమ్మునకు మధ్యంబందు నిల్వంగఁ బె
ట్టిన, నాతేఁడును వానిరమ్యతనుఁ గుంఠీభూతచేతంబునుం
గని వింతం గొని పల్కఁ గోరునది పల్కం బంపఁగా నాతఁడున్

మ॥ "ఇల నేధార్మికు కార్యమందు ఘనయోగీంద్రాళి దుస్సాధ స
ద్బల మేపొందఁగ పట్టి మర్కట, శిలా, వ, హర్మ్యంబు, జం, త్వభ్రగా
దులు సైతంబు నిజాన్యసద్గుణతతిన్ దూర్ణంబుగా సాయమై
గెలువం జేసెనొ! యట్టిరాఘవుని భక్తిన్ గొల్తు మచ్ఛక్తికిన్"

క॥ ప్రార్థించి రాము సీతలు స
మర్థతమై సభను జేని మంత్రి నితరులన్
సార్థకముగఁ జూచుచు సం
వర్ధనుఁ డీరీతి నచటఁ బలుకఁగఁ దొడఁగెన్

మ॥ "తనదోషంబునుఁ దానె కాంచ శివుఁడే, తద్దోష మన్యప్రజల్
గనఁగాఁ జేయఁగఁ గాంచుచో ఘనుఁ, డెటుల్ గాంచంగఁ జేయంగఁ గూ
డ నిజాహంకృతి నన్యులన్ వెతలవెట్టం జూడ నీచుం డగున్
దన దా దోషఫలంబు నన్యులనుఁ గానం జేయువాఁ డెవ్వఁడో!

ఉ॥ ఉన్నది యున్నరీతిఁ గలయుత్తమవాక్యములో 'నిసత్యమే
యెన్నిక నెన్నికొంచు నటు లెవ్వరు పల్కిన నల్క నుల్కకీ
తెన్నున నిస్తులాశయమతిన్ నిలఁగల్గిన ధీరు లున్నచో
మన్నతులా మహామహునిమంజుపదద్వయికిన్ గడుంగడున్ 27

శా॥ మీయాజ్ఞప్తిని మీపురంబున నె మీమీమధ్యమంబందు మీ
రేయేదానినిఁ జూపఁ గోరి రవియే యిచ్చోటఁ జూపన్ మహా
మేయుం డైనమదీయనేత నను నెమ్మిం బంప నేఁ బూనితిన్
వ్రాయంగాఁబడువానిఁ జూపమిని నే బద్ధుండ శిష్టార్యుఁడన్ 28

శా॥ నా కీయంబడినట్టిస్వల్పసమయానన్ బూర్తిగాఁ దెల్పుదున్
గా కాలో నను నాఁపఁ జూచుటయుఁ బూనన్‌రాని యుద్వేగముల్
జీకాకుల్ గనుచుంటయుల్ దగదు నేఁ జెప్పంగనైన యున్న దా
దాఁకల్, బూర్తిగఁ దేల్చుపిష్టటనుఁ ద్వాదాభవాళిఁ దెల్పం దగున్

కం॥ మామంత్రిసమాధానం
బే మని యిడునో కనంగ నెంతయుఁ దమితో
నో, మతిభంగపఱుపనో,
యీమాదిరిప్రశ్న లడిగి రెంతయు వింతల్ ! 30

ఉ॥ 'లంజలలో సతిల్, గృహిణులం గననౌ ససతిన్, సజీవుఁ డ
య్యుం జని యున్నమర్త్యుఁని, ధనోన్నతుఁ డౌనిఱుపేద, పాండితీ
రంజనఁ గ్రాలు కించుపసరమ్ము, సభన్ బిరు దొందువేపి, గ
ద్దెం జరియించుగార్దభము,ఁ దెల్పు మిఁ వెల్లఁ బొసంగు దేశముల్ !

కం॥ న్నియుఁ బొసఁగిన దేశము
కన్నులకట్టెదుటఁ మనకుఁ గనఁబడుచుఁ గడున్
మిన్నగఁ బ్రదర్శనం బిడు
చున్నది మనప్రక్క నిలిచి, యూహింప నగున్ 32

చం॥ తెలియుదు లేదు గా దనక దేనినిఁ గూర్చి వచింపు మన్న ని
చ్చలును సమగ్రతన్ దెలుపుశక్తి యుతుం డగుమీదుమంత్రికిన్
దెలియక యున్నె తత్సహితదేశ ? మొకంట నెఱుంగ కుండినన్
దెలుపుఁడు నాకు! మీ కపుడు తెల్పుదు నేను సవిస్తరంబుగన్'

కం॥ అని యిటు మీ రడిగిన యీ
ఘన మగు ప్రశ్నాళి కొంతకఠినతరం బై
కనఁబడినఁ గొందఱకు ధర
వినుతుఁడు మామంత్రి కొక్కపెద్దవిషయమే ? 34

మ॥ బదు లీలేఖకు మామహాసచివుఁడే వాక్రువ్వ వాంఛించినా
రిది యే మంతవిశేషసంగతిగ వా రెంచంగ లేకుంటచే
నిది యెట్లేని ముగింపు బాలకుఁడ వౌ నీ వంచు నాతం డిటుల్
ముదలన్ జేయుటచేఁ గడంగితిని నేఁ బూర్ణంబుగా దీనికిన్ 35

క॥ ఇఁక నేఁ దెల్పఁగఁ బూనెద
నొకఁ డొకఁడును మీర లడిగి యుండినవానిం
బ్రకటనకు వినుచు వానిని
నొకఁ డొకఁడును వ్రాసి యొసఁగుఁ డొప్పినయట్టుల్ " 36

క॥ నిశ్చేష్టత వా రెల్లరు
సాశ్చర్యమనస్కు లౌచు సతినిశ్చలులై
నిశ్చింత మతఁడు పలుకువ
చశ్చయముల వినఁదొడఁగిరి సద్దు తొలఁగుచున్

శా॥ తా నాయూరనుఁ జేరియుంట మొదలే తత్కాలపర్యంత మెం
తే నీచత్వ,మహోన్నతుల్ పొసఁగఁ దా నెట్లెట్లు వర్తించె న
ద్దానిన్ బూర్ణముగా సమస్తజను లాస్థన్ వింత నాలింప నెం
తే నేర్పొప్ప వచించి యాపయి సతం డీరీతిగాఁ బల్కెడిన్ 38

## అంజలిలో సతి

క॥ "సామాన్యాంభోజనయన
సామాన్యముగా మెలంగుజాడలు సకలం
బే మాన్యాత్ములు నెఱుఁగరె
తా మాన్యధనాపహరణతత్పర యనుచున్

క॥ నమ్మింతు నెమ్మి నెల్లర
నమ్మను క్రిమ్మలఁ గరమ్ము నమ్మిన నేనిన్
నెమ్మది యిడ, దటుకనఁబడ
దిమ్మహి నెమ్మదిగఁ గ్రిమ్ము నెల్లరసొమ్ముల్ 40

కం॥ రోవెలఁది రోసి చని, పో
రో, వెలఁ దిటవైనఁ తమసిరుల్ స్థలములు వో
రోవెలది రోయఁగా, 'నిసి
రో! వెలఁదికిఁ గరుణలేదురో!' యనుచు విటుల్ 41

ఆ॥వె॥ గోడపైని వేసికొన్నసున్నమ దైన
వెలవెలంది కిడినవిత్త మైన
మరల వచ్చునంట నురివడి బ్రదుకుట
యబ్ధిఁ బడినసూఁది యగుపడుట కద!

శా॥ ఏ నీమాధురి కిచ్చియున్నది లవం, బీకాంత నాకోస మెం
తేనిన్ విత్తము ధారపోసినది, యే నీలేమకుఁ జెంగటన్
లే నష్టంతయు లంక నామహిజపోల్కిన్ ముక్తసౌఖ్యాళియౌ
నే నామంత్రిసుతన్ గ్రహింప విని యెంతే మోదమే పొందెడిన్?

మ॥ ఇది యెల్లన్ గపటం బటం చయిన ముం దెట్లైన నాయొద్దఁదాఁ
బదివే లింతకు లాగనేర్తు నను దుర్భావంబుచే నైన న
మ్మదిరాక్షీమణి యిట్లు చేసె నని యేమాత్రంబు తద్రామ నె
మ్మది నే నీకథనే నెఱుంగఁ గలయేమాన్యుండునుం బల్కునే?

గీ॥ తాను వలచినదే రంభ తాను మునిఁగి
నదియె గంగ యటంచు బల్కుదురుగాదె!
నాపలుకు లిట్లు కలవో యన్యగతిఁ గలవో
ధీవిశాలురు కాంచినఁ దెలియ దొక్కొ! 45

మ॥ పతి సౌఖ్యంబె స్వకీయ మంచుఁ బతికై భాగ్యంబుఁ బ్రాణంబు స
మ్మతి నర్పించి నిజేశునందుఁ బరమాత్మన్ గాంచి మోదంబునన్
మతినైర్మల్య మొనర్చి సర్వజనసంభావ్యత్వముం బొందు నా
సతియే కాదె పతివ్రతామణి యశస్సౌభాగ్యమ్ము పొల్చెడిన్!

కం॥ పతిసేవైకప్రాణము
మతినైర్మల్యము స్వధర్మమర్మజ్ఞత సం
పతమోదహృదయమును గల
సతి యేతుల మందు నైన సన్నుతి కెక్కున్ ! 47

కం॥ లంజలలో సతి యన నీ
కంజానన యనుచుఁ బలుకఁగాఁ జన దొక్కొ
రంజన మొందెడువిధు లి
న్నం జేకొన కాశయమున నమ్మి నిలువటన్!

## గృహిణి : లందసతి

మ॥ తన ప్రాణేశ్వరు ప్రాణమై వెలయునాత్మన్ బెండ్లియై యుంటచే
తను హిందూసతి సుంతయో నితరచింతన్ దన్మనఃకాంతు వీ
డ్కొనఁగా నెంచుటయే నసహ్యమగుఁ గ్రొ కొంచెటన్ దిరస్కారదృ
ష్టినిఁ గొంచేని తటస్థమానె, పతియో శిష్టుండుగా నుండుటన్ !

ఆ॥వె॥ ప్రాణనాథుఁ గాఁగ వనితయుఁ బతికూడ
ప్రాణనాయికగఁ బరస్పరంబు
పలుకుకొనుచు నుంట బాహ్యాసేతువు లెవ్వి
పాయఁ జేయఁగలవె వారిప్రేమ ?

ఉ॥ ఆతనియందుఁ గాంతఁ సతియందు నతండును సర్వమూర్తినిన్
బ్రీతిని గాంచుటన్ గనరు భీతిని స్నేహిక మైన యొట్టి శా
ఖాతతి వచ్చినన్ రవియుఁ దత్ప్రభరీతిని జంద్రచంద్రికన్
భాతిని నేకమోదమున భాసిలుచుందురి సదాశయంబులన్ 51

చం॥ ఉరుసుఖదాయకంబయిన యొక్క యచేతన మందు భార్య న
శ్వరపతి కాంచఁ డెల్లెడఁ బ్రభన్ దనమానవతన్ స్థిరంబుగా
ధర నెలకొల్ప సాయమని తత్పతి నెంచెడి, నామె గూడ నీ
శ్వరునిగ నాథు నెంచి యతిసన్నుత గాఁ భువనత్రయంబునన్

కం॥ సతులు సతీఘనలక్షణ
వతులై పురుషాళి పురుష వరసద్గుణసం
యుతులై వృద్ధిని గనునెడఁ
బ్రతిలేని ముదబ్ధిఁ దేలుఁ బ్రతిదేశంబున్ 53

చం॥ ధనము, ఋణమ్ము, దోషమును, దానము, మాన, మగౌరవంబు, నా
స్తను, గృహలోపముల్, హృదయతాపము, గేహరహస్యముల్, సుమం
త్రినిచయముల్ బయల్పఱుపరాని యెఱింగి సతీ పతుల్ సతం
బును వెలయన్ వలెన్ బరులపోఁడిమి నోర్చి సమున్నతస్థితిన్ 54

మ॥ పతిసేవాదుల దాసి, యుక్తులను దెల్పన్ మంత్రిణిన్, క్షాంతిలో
క్షితి, విందీయఁగ మాత, రూపున రమన్, శృంగారవేళన్ లస
చ్ఛ్రీయుక్ప్రాభవ రంభఁ బోలుచుఁ బతిన్ సౌఖ్యంబులన్ దేల్చు త
త్సతిచే మన్ననలందుచుండుట కదా భాగ్యాత్మ మింపొందెడిన్ ?

చం॥ ఇఁక మనకుండ నెవ్వతె యిరోన్నటుఁ బ్రాణము పోవుమాదిరిన్
దనకును దద్రహస్యతతి దగ్గయుఁదా వెలిసేయు, నామెయే,
స్ఫుటము గృహంబునం దసతి, పూర్తిగఁ దత్పతిజీవితోన్నతిన్
బటుగతిఁ గూల్పఁగా వలఁతిఁ గానగ యోజనఁ జేసి చూడుఁడీ!

చం॥ తెలియక చేసెనో యిటులు తెల్పి నొసర్చెనో యెట్టులైన నే
బలిసదువాఁత పట్టినది భాగ్య మదీయరహస్య మీఁగతిన్
వెలి నొసరించి యుంట, గృహిణీఘనధర్మ మటంచుఁ బల్కఁగాఁ
దలమగు నోర్పు యెవ్వరికిఁ ? తద్గుణులు మెత్తురె యిట్టిచేఁతకున్ ?

గీ॥ గృహిణులందున నీపని కేవలంబు
కానిపని యూట నియ్యది గర్హితంబు
సంశయము లేదు కాని యీ సమయమందు
నొక్కవిషయమ్ముఁ జెప్పుట యొప్పు నిచట 58

కం॥ ఈగతి నవసరమున కిటు
ప్రాగల్భ్యమునన్ వచింపవలసినను నిజం
బే గణియించిన నిటు లను
టాగడ మాముక్కుపచ్చలారనిపడుచుల్ 59

మ॥ అదియే యీడునఁ బూరుషుండు లవమే నాత్మీయ మన్యంబునుం
మదిలో నారయ లేనివెంగలిగ నున్నన్, లేమ కీయీడునన్
బొగలుల్ బాధ్యత లెన్నొ, యామెకును సొంపుంబ్రసంపూర్ణ
మదసింహోపమధీరుఁ డిప్పుఁగలసామర్థ్యంబు దీపించెడిన్, 60

చం॥ అదియునుఁ గాక చౌర్యవిషయం బిప్పటి వేగమువ్యాప్తి నొందని
య్యదనను సాయ మయ్యెను మదాజ్ఞను మద్భటగాణి, దానసే
యిది యిటు ప్రాఁకి యిక్కరణి నింతలు పుట్టి చెలంగెఁ గాని యీ
సుదతియె కాదు కేవలము నూటి కత మిప్పటి నాయవస్థల్ 61

ఉ॥ పాపము! దైవికంబుగ నవార్యముగా నొకదాని పైని నొం
డీపగిదిన్ బయిం బడుచు నెంతయునున్ గలఁగించుచుంట చే
నాపసికూన జీవితము నంతయు రోసి పవిత్రస్థ గౌ
రీపదపద్మసన్నిధి నురిన్ గొనఁ బోయిచిరి మద్భటావళుల్ 62

ఉ॥ నిత్యమునామె వెన్కఁ గను నెప్పు మెలంగు మదీయభృత్యుఁడుం
సత్యవధానియింట భటసంజ్ఞ మెలంగుచు నొకప్పుఁడైన మ
ద్భృత్యుఁడు నింకఁ గొందఱునుఁ దీవ్రముగాఁ బడి మోఁది శ్యామలన్
భీత్యనుకంపితాత్మ యగు బేలనుఁ బోయిచిరి నాఁటి రాత్రిని 63

ఉ॥ కాయముగాయమొందఁ దలకాయయుఁ గాయలుఁగాయ శ్యామలుం
డాయతభీతిన్ బఱవ, యామినిఁ బాలునియింట నుండి వే
గాయము మొనర్పఁ గొంచుఁ జనుమగ్గల నొప్పిరిఁ బట్టి బిట్టు పా
హాయతశక్తిఁ గట్టిరి మదాజ్ఞ మెలంగెడిమద్భటావళుల్. 64

గీ॥ ఆభటులె చెలికత్తెల నామె కిచ్చి
జరుగుకథ నెల్ల నామెకు నెఱుకబఱచి
యతులదయఁ బేర్చి తేర్చుచు నలరఁజేసి
రోకగృహంబునఁ జేర్చి యత్యుత్తమగతి. 65

మ॥ అతిరమ్యోత్తమహర్మ్యమందుఁ గన నానాయామినీరామ సం
తతనారీచరణాంబుజాతయుగదత్తస్వాంతసీమన్ సమం
చితశీరోన్నతసన్నుతామలలసచ్ఛ్రీలాభిరామన్ మహా
చతురపార్థివభవ్యధామ గతకష్టస్తోమయా లేమనున్" 66

## సజీవుఁడయ్యెంజనియున్న మర్త్యుఁడు

చం॥ ఒకవిషయమ్ము చెప్పుతఱి నొక్కవిధమ్మున వర్ణమొందుచున్
బ్రకటితలీల మాఱెడిసభాస్థలమందలి మంత్రివక్త్రి మ
ద్యుతులుప్పఁ దట్టు కాంచుచు ననంతముగా వచియింపఁ జొచ్చె ద
త్సకలము వారు నిశ్చలితసంభ్రమమోదములన్ గనుంగొనన్ 67

చం॥ "సరి మనమంత్రి నీరమణిచంద్రుఁడు నేలఁ బవళ్ళ రాజకా
ర్యరతనలందు మున్గుచు ననంతమతిన్ మనుచుంటె కాని తా
నరయునె స్వీయగేహవిషయమ్ము లవంతయుఁ? గాంచి యున్నచో
వరలునె యింతలింతలుగఁ బ్రాణమందు గృహంబులోపలన్? 68

చం॥ తనతనయావివాహవిధిఁ దప్పక తాను మనంబుఁ ద్రిప్పి యా
తనఁ బడి నమ్రకమ్ము గలతద్గ్జలస్సు విషయంబు మోపి త
ద్ఘనులు వచింపు వానిని బ్రిగాఢత నమ్మి వివాహమెల్లొ యి
ష్టమున నొనరించి కర్తిసులగఁ బోయిఁ దగుత్రాణె రాజకార్యముల్

చం॥ తనదుహితృవ్యథాసుఖవిధమ్ముల మార్పుల, శత్రుతుల్య లో
తనదు హంతాళిదోహము యథావిధిఁ గాంచమి నేతిమగ్రించిం
తన దుహితన్వ సీతన విధమ్మున మెం డయిపోవ మంత్రి యా
తనఁ దుహినాంశుమాళి విశదప్రగురీతిని దెల్ప నేర్చునే. 70

ఉ॥ అల్లునిచౌర్యకార్యవిషయమ్ము చెవిం బడ. నట్లుసేయునే
యల్లుఁ డటంచు నంత మది నారసి, దుస్థితి గాంచి, పెల్లుసం
ధిల్లెడిముఖ్యకార్యములఁ దీర్చి, కరమ్మునుఁ బోవఁ గష్టమై
తల్లడమొంది, యెంతయును దత్సచివాగ్రణి తెల్లఁబోయెడిన్

ఆ॥వె॥ ఇమ్ము దప్పి వచ్చి యిమ్ము దప్పఁ ఘటిల్ల
వెనుబడంగ నేల వెనుబడంగ
నేల యనుచు ధృతిని నితరకార్యములందు
మనుచు స్థితిగతులనుఁ గనుచు నుండె 72

ఉ॥ ఆతఁడు పాటునొందుతఱికైకను ముందున రాయతివర్గ మొం
తో తమి నల్లి పేర్చి యిడువ్యూహము ఛేదముసేయు లేక తా
నాతత భక్తిఁ జేరి వినయమ్మునఁ బ్రార్థన జేసెనంట భూ
నేతను భూరిసత్త్వుఁ గణించుచుఁ బ్రోవఁగ సల్పు నిత్యమున్ 73

ఉ॥ యామిని యామినీసమయమందున సత్త్వవిధానిగీమునన్
గోమునఁ జేరుటల్ ద్విజుఁడు కోమలిభంగము నొందుభంగినిన్
వామను వామమార్గమునఁ బ్రాణముఁ దీయఁగఁ బంచు టెప్పు డా
లేమవితాకు లేమయిన లీల నెఱుంగునె మంత్రియిప్పుడున్? 74

శా॥ ఈమీ ధీరమణుండు ధీరమణి మీ రేరీతి గావింతురో
యామాడ్కిన్ వినఁ గాని ముఖ్యతరకార్యాసక్తుఁడై పోలఁ డా
నేమాత్రంబునుఁ బూర్వమందు వినెనే? యెన్నో ప్రయత్నాలయం
దామిత్రాసతి సల్పుచున్నఁ గనెనే యామంత్రిసాయం బటన్ 75

చం॥ తనసుత భావిజీవితవిధంబు నెఱుంగఁగ దాసితోడఁ వి
ప్రునిదరి కేఁగి యుండి గృహమున్ మఱి చేరమి, నామె యప్పుడే
చనెననియాతఁడంటయును, జాననుఁ గానఁగఁ దానుబానువం
తను నెఱిగించె మిత్రి యయినన్ సచివుం డిటఁ జిక్కె నీగతిన్

కం॥ అట నాదాసియు మిత్రుకు
నటు లాయామినిని వారియావాసమునం
దటు లొంటరి వీడ్కొని వ
చ్చుటఁ దెల్పదు జనులనింద సుడివడుభీతిన్ 77

ఉ॥ ఇంతకు నింత యేకమతి నెంతయు వంతల వింత నందు చే
మంత మెదుర్కొనం గలిగె నాసచివాగ్రిణి శత్రుతంత్ర మీ
చింతను వీడి, ? దీని గను చింతను దానిని వీడి యెట్లు లే
జెంతను దా నిరాశఁ గడుఁ జెందుటె కాని నిజమ్ము పల్కుచోన్!

మ॥ అధికారంబుల నూనఁ బోవుతఱి నేయాదర్శముల్ పల్కి ర
వ్విధి వర్తించినఁ గాళ్లపైఁ బడి ప్రజల్ వేఁ గ్రమ్మఱం బిల్వరే
యధికారంబుల ముందుఁ బొందుతఱి నేహస్తంబునం బిల్చి ర
వ్విధి ? నెన్నంబడు టన్న నీచత బ్రజల్ వేధించి ప్రార్థించుటే ?

మ॥ వశమే తెల్పఁగ, వీరు వర్గములఁ గూర్పం బెంప నుంపన్ సిరం
కుశతన్ ద్రొల్లిట వారిలబ్ధి కయి చేకొన్నట్టిదుర్మార్గక
ర్కశరీతుల్, తుది నెన్నికల తఱిని వారల్ పొందుకష్టాళి, బా
లిశమార్గంబులు,? ధర్మమే జయసుఖాళిన్ దెచ్చె తద్భావికిన్ 80

మ॥ వడికొంపల్ కడుఁ గాలుచున్నతఱి నార్పన్ బూని భావిన్ బదం
పడి త్రివ్వన్ జను మూర్ఖభాతిఁ దొలి దుర్భావంబులన్ దీప్తిఁగో
ల్పడి, యేలా ప్రజ కంత నెన్నికలవేళన్ మేల్లఁ జూపింపఁగా !
నడుసుం ద్రొక్కఁగనేల కాల్గడుగ నేలా తెల్పి యేపొందుచోన్!

ఆ॥వె। ఇంటిపనుల మాని ఒంటివ్యాపృతి మాని
నిద్రఁ దిండి మాని నెలవు మాని
మానితయు ధనంబు మాని యెన్నికలందు
నలఁగ నేలఁ దొలుతఁ దెలివి గలుగ ! 82

చం॥ తనదు కుటుంబసౌఖ్యధనధర్మము లెన్నికలన్ దలంగుచున్
మను టది త్యాగశీలమహిమం బగునో, సిరతాధికారలా

భనిచయవృద్ధికై కొను నవార్యదురాశయె యానో, కాంచుఁ డ
య్యనుపమబాధ ధర్మపథమందుఁ గొనన్ జగ మెల్ల మెచ్చదే!

కం॥ అందఱు మైత్రినిఁ బొందఁగ
నెం దెటు మాటాడ నెవ్వఁ డెటు లెంచునొ యం
చెందునుఁ బొందనిమందులు
నుందురు కొందఱిల వ్యర్థు లురుబాధ్యతలన్! 84

చం॥ వలసినరీతి వర్తిలఁ బ్రిభావము నేని ప్రయత్నమేని లే
కలసత మూఢతన్ జడత నన్యమనస్కత నున్నయేనరున్
గలిగినఁ గూడ లేనిగతిగాఁ దనదేశమునున్ గుటుంబమున్
దలఁచు, నతండె సూన్మతుఁడు తప్పక జీవనమున్న ధారుణిన్!

చం॥ కృప కలదేని దీనతనుఁ గ్రిందయి కుండెడిదీనపాళిపై
నపరిమితప్రయత్నమున నర్హసమర్థత లెల్ల నొందున
ట్టిపగిది వారిఁ దేర్చుట కడిందియు మే లగుఁ గాని ముందుగాఁ
జపలత గట్టె వారి కిడఁ జయ్యనఁ గుంటవె రాజ్యచక్రముల్!

చం॥ అవసర మంచుఁ జేకొనిన నయ్యధికారులగొప్పస్వేచ్ఛశ
క్తివిరహితత్వమూర్ఖతలఁ గేవల మీ ప్రజలందు, నందె తా
నవిరళలీల మున్గుటను నాగృహమందును,ఁ గల్గి లేని వా
నివలె మెలంగుధీరమణినిన్ బలుకం దగు నున్న లే మిగన్

## ధనోన్నతుఁడౌ నిఱుపేద

ఉ॥ సంపద లెన్ని యున్న జనసంఘములం గడుమైత్రి యున్నఁ దా
నింపుగ వానిఁ బెంపఁ గడుహీనపథమ్ములఁ ద్రొక్కుదుష్టుఁ డౌ
తెంపరి శ్యామలాఖ్యుని విధిన్ మనుచుండుట, పెద్దలున్ సదా
పెంపున వారిస్వార్థ మయి పీనిని వాడుట యెంత గర్హ్యముల్?

మ॥ ఇటు లీవర్గము లొక్కదాని నొకఁ డెంతే హెచ్చఁగా దౌష్ట్యలం
పట్టులై వారలలోన దేశమున దుర్భావంబులన్ బెట్టుఁ బెం!

చుటఁ బోనాడుచు సర్వమర్త్యులు సదా సుజ్ఞానులై దేశ మం
తట సౌభాగ్యముఁ బెంపఁగాఁ దగదె నూత్నం బైనసూత్రంబులన్

మ॥ సతమున్ స్వార్థమె సర్వకర్మములలో సాధింపగాఁ జూచుచున్
తతధీశక్తుల దేశభక్తునిగతిన్ గన్పట్టుదుర్మార్గప
ద్ధతులన్ మానుచు మానవత్వవిమలాదర్శప్రకారంబె యా
దృతి వర్తిల్లుచు వర్థిలన్వలె జనుల్ దీప్తప్రభాజాలురై 90

శా॥ భోగ్యాహారవిహారసంతతుల బెంపుం జేయఁ బోట్లాడుచున్
యోగ్యంబౌ తమమానవత్వమును మర్త్యుల్ వీడి సౌజన్యమే
మృగ్యం బై చన జంతుపాళివలె నెమ్మిన్ దుష్టతన్ నిల్వ సౌ
భాగ్యం బేక్రియ దేశమొందుఁ గడు దౌర్భాగ్యంబెకాకెప్పుడున్।

మ॥ ధన మవ్వారిగ నున్న శ్యామలుఁడు తత్ప్రంగిన్ మహానీచతన్
మనఁగా నేఁటికి వేశ్యవాటికను జీర్ణం బైన వస్త్రాళితో
కననౌ నావిటునొక్కఁడై సగతి భిక్షన్ జేయుచున్ బొట్టకేన్
దినఁగా నేరక హేయ మాపని యెడేనిన్ బైసక్రై చేయుచున్ ।92

మ॥ తినగాఁ దిండికిఁ గట్ట బట్టకు మహార్తిన్ దోఁచుచున్ నల్వూరం
బును మర్యాదయు లేక నిత్యము దరిద్రుండట్లు దైన్యంబుఁ గ
ష్టనికాయంను హైన్యమున్ గడుఘనాశన్ బూనునా శ్యామలున్
ధనసంయుక్తదరిద్రుఁ డంచుఁ బలుకన్ దప్పేమి? యొప్పేయగున్

మ॥ ధనమున్ ధార్మికరీతిఁ గూర్పవలె, సద్జ్ఞానంబులన్ దాని స
ద్వినియోగంబును లీలఁ జేయుచుసుఖాప్తి గ్రాలుచుండన్వలెన్
దనివిన్ శాంతినిఁ గూర్చు నిర్వ్యధని నిత్యం బిందు నందున్ సుఖం
బునుఁ బొందఁ గనకున్న చోఁ గడు వ్యథాపూర్ణంబు తానుర్వియున్

మ॥ ధనసంపాదన మాత్రహేతు వగుచున్ ధర్మప్రకారప్రవ
ర్తనమున్ వీడఁగఁ జేయువిద్యఁ గని యర్థం బాగతిన్ బొందుటే
ఘనసామర్థ్యముగాఁ దలంచుశఠుఁ డెక్కాలంబునన్ వేరుపు
ర్వు నిజం బెంచఁ గ దేశభద్రతకు సంపూజ్యప్రభావాప్తికిన్

మ॥ భగవద్గీతయు దైవభక్తియుఁ బ్రజావర్గంబులం దెల్లెడన్.
మిగులన్ వ్యాప్తములయ్యె, మోసమె యెటన్ విస్తారమై మిన్నుము
ట్టెఁగడున్ వర్తనమం దదేమొ ఖలులై డిందన్ బ్రపంచేద్ధశాం
తి! గభీరాత్ములు మేల్కొనన్ వలెఁ గడున్ వే మేల్కొనన్ మేదినిన్

## పాండితీరంజనఁ గ్రాలు కించుపసరమ్ము

శా॥ విద్యావంతులు విత్తవంతులును సంవేద్యార్థమే నాఁడు తా
రాద్యంతంబు నెఱింగి వర్తిలుచు హృద్యస్ఫూర్తి బోధింపరో
చోద్యం బొప్పఁగ నీజగంబు నశియించున్ నాఁడె ప్రోద్యద్ఘనా
విద్యాధ్వాంతసమావృతం బగుచు విద్వేషాలవాలంబునై 79

మ॥ మనయీసత్యవధాని యన్నిటను శుంభత్పండితుం డయ్యు నా
తనిదృష్టిన్ బొనరింపరాని యొకకృత్యం బున్నదే? పూనకుం
డినయేదుర్గుణముల్ గనంబడునె? దుర్నీతిప్రభాపూర్ణుఁ డీ
తనితుల్యున్ గననేర్తుమే శతుని హర్తన్ గోముఖవ్యాఘ్రమున్!

చం॥ ఎడపక వేయిరూకలకు నెన్నో యసత్యము లాడి యామినిన్
నడిఁ గొనఁజేసె నన్నుఁ గడు నమ్మిక దాఁచిన రెండు వేలనున్
జడియక దొంగిలించె, గురునమ్రితఁ జేరినబాలశీల మ
ట్లడపఁగఁ బూని సాగమి లతాంగిని హత్యనుఁ జేయ నంపెడిన్ 99

మ॥ భగవత్తత్త్వముఁ గాంచఁ జేయఁగల యద్వైతప్రభావంబునం
దు గభీరుం డయి యన్యశాస్త్రములనెందున్ నేర్వ నానందమున్
జగమున్ దానునుఁ బొందుఁగాని, యితరుల్ శాస్త్రంబులన్ నేర్చుకొం
ట గుఱిన్ నేర్వనివాఁడు కత్తిఁ గొనుట్లై నాశంబె కల్గించెడిన్ 100

చ॥ ధన మెటు వచ్చు నాగతిని ధార్మికబోధన లేని మార్చుచున్
దన కెటు లాభ మబ్బు నని నమ్మినొ తద్గతి సంచరించి య
మ్మనుగడయే ఘనమ్మని సమర్థనఁ జేసెడి నాయకుల్ కవుల్
ఘనులు నెసంగ నేగతినిఁ గాంచు మతమ్మును దేశ మున్నతిన్

శా॥ ఘోరవ్యాధులతో జగద్వ్యధలఁ జీకున్ గూర్చు దుష్టక్రియన్
ధీరోదాత్తుఁడుఁగా గనంబడుచు నా తెల్విన్ గుమార్గాదిసం
చారాళిన్ మని తత్సమర్థనల నిచ్చున్ వాఁడు నీచాత్మునిన్
స్ఫారప్రజ్ఞ మెయిన్ బ్రభుత్వములుమచ్చున్ మాపు చుండన్ వలెన్

కం॥ ఛందముల నేర్చి ఖలబుధుఁ
డందలిసారంబుఁ గనక హానిదుఁడు నగున్
చందనము మోయు గాడిద
యందలివిలువను గ్రహింప కఱచెడిభంగిన్ 103

కం॥ అజ్ఞునికంటెను నీచత
విజ్ఞుఁడు వర్తించునెడల విజ్ఞానఫలం
బజ్ఞేయము నన్యాయము
సుజ్ఞానావశ్యకతయు సుడిసి నశించున్ 104

శా॥ నీచుం డైన మను పండితున్ పశు వనన్ విన్నంత నే యుల్కుచున్
నీచత్వంబునుఁ బూని యీపశువు గ్లానిన్ జెందునప్పోల్కి, కెం
దే చాయన్ దనధర్మముస దలఁగ కెంతేఁ గ్రాలు నద్దాని సం
కోచం బందక ధర్మహీననరుతోఁ గూర్మిన్ సరింబోచ్చుటన్ 105

గీ॥ ఎలమిఁ బండితపశువుగా నెన్ను టర్హ
మిలను సత్యావధాని నెన్నని గతుల
విజ్ఞుఁ డైన నీచత మెలంగువీనివలనఁ
గాక గీ డేమి భువికి నజ్ఞానివలనఁ ? 106

## సభన్ బిఱుఁదొందు వేపి

ఉ॥ రాజసభాంతరాళముల రాణఁ దలిర్పఁగ గౌరవాదులన్
రాజితలీల నందు కవినాయక పండితులున్ నియోజితుల్
బూజగు నేగుణంబులకుఁ బొందుదురో సభలందుఁ దద్గుణ
భ్రాజితులై సమస్తవిధవర్తనలందు నెసంగు టొప్పగున్ 107

శా॥ నేతృత్వంబునుఁ బొందినంతనె కడున్ వేధించు రొమ్మెక్కియె
న్నో తెయ్ తక్కుల భూరమాధికరణాద్యుత్కామినుల్ కాని సం
పూతుండౌ విమలోన్నతిన్ వెలయు సంపూర్ణాత్మ విజ్ఞాని వి
ఖ్యాతిన్ మాధవులీలఁ, గ్రిందయివిపాస్య శ్రేణి నల్గన్ గడున్ 108

కం॥ మా పతి ప్రాపున లచ్చియె
యేపున ఘన గౌరవమున నెసఁగెడుఁగాకె
ట్లోపును లక్ష్మీశదాసుం
డీపగిదిన్ లోక మేల నిద్ధ విమలతన్ ! 113

శా॥ ఈ యుద్యోగులు ధర్మమార్గముల నెంతే భంగ మొందించు రా
ష్ట్రైయున్నారన, గాళ్ళొకొక్కతటి జంత్వానీక కండూతినిన్
గాయంజేసెడి, నవ్విపైఁ బడిననే శాధించెడింగాని వీ
రో యన్యాయకృతి ప్రవీణులును గర్వోన్మత్తులున్ మత్తులున్ !

శా॥ ఉద్యోగంబుల హెచ్చుజీతముల మర్త్యుల్ పొందుచుంగూడ నే
సద్యోలాభమొ యెంచి లంచముల నిచ్చన్ బొంది పేరాసమై
నుద్యోగంబుల జేయరానిపను లెన్నో చేయుచున్ ద్రోహులై
చోద్యంబొప్పఁగదొంగహాసముల హెచ్చున్గాంత్రువారే సభన్

మ॥ మిగులన్ బాధ్యతఁ బాలనంబు సలుపన్ మేకొన్నయుద్యోగి భూ
రిగభీరత్వము విద్యయున్ క్షమయు సంతృప్తిన్ వివేకంబు నే
ర్పుఁ గడున్ గల్గి బలోత్సుకప్రభల నింపుం బెంపు లేకున్నచో
జగమున్ దానును రాజ్యచక్రమును ధ్వంసం బౌఁ గ్రమక్షీణతన్

మ॥ ఉడునాథుండు దినేశునొద్దఁ గడుఁ గాంత్యుష్ణాదులన్ గొంచుఁ దా
నిడు మర్త్యాళికి శైత్యకామముఖమా నేమో కొన్ని యారీతిగా
నొడయం డేయవకాశ మిచ్చు నవియే యుద్యోగి మర్త్యాళికై
యిడ కన్యం బిడి భీతిధుం డగుచు నెన్నే లంచముల్ లాగెడిన్

చం॥ కపటిగ నెన్నొ లంచములఁ గాంచి ప్రజాళికి తేని కైన ద్రో
హపుగతి నెందు వర్తిలి ధనార్జనసేయుచు సిగ్గులేక బి

ట్టపయశ మంచు నెంచక సభాంతరమందుఁ బ్రజాళియందు మ
ర్త్యాపగిది సంచరించుఁగడయూర నియోజితుఁ డెంత మొండియో!

మ॥ నను బంధించుభటాళి మాధురికడన్ లంచంబు వే లందుచున్
నను వీడ్కొంచుఁ దలంగి వచ్చి రిట, నే నల్యాప్పుఁగా బాలుచో
గనలే మైతిమి చోరు నంచు నిచటన్ గల్లల్ కదున్ బల్కరే!
ఘనవిద్రోహులు తేనికిం బ్రజల కెక్కాలాన నీదృగ్భటుల్!

శా॥ ఆయుద్యోగులు నేను ద్రోహి నని బ్రహ్మాండంబులన్ వ్రీల్చునె
న్నే యత్నంబుల నాదు నేరమును నెంతేఁ బెంచి యీతేనిచే
నీయాజ్ఞప్తి నొసంగఁ జేసిరిగదా యీ మంత్రిపై నీర్ష్యచే!
హాయిన్ గూర్చెడి కల్లహాసముల లేరా వారలి ప్తిసభన్! 116

మ॥ శునకం బెంతయు నీచమౌ గుణతతిన్ జూపట్టినంగూడ నెం
దును విశ్వాసమునందుఁ బేర్వడుఁ గదా! ద్రోహాల నన్నింటిలో
మనుజుల్ నేఁ డిటుఁద్రోఁకలన్ ముడుచు నిమ్మర్త్యాళి కేతత్సభన్
శునకౌపమ్యముఁగూర్పనామనమునొచ్చున్ హెచ్చుతచ్చింతనన్

## గద్దెంజరియించు గార్దభము

మ॥ నరనాథుండు స్వకీయరాజ్యమున నన్యంపైన రాజ్యంబునన్
జనుగం బోయెడివానినిన్ జరుగుకష్టంబున్ గనంగావలెన్
నరచారోత్కరచక్షువై, యటులు కానన్ లేనిమంత్రిప్రభుల్
ధర భంగంబుల నొందుచుందురు వ్యథాధారాప్రకంపాత్ములై

మ॥ తనచుట్టుం గలమర్త్యాలం దెవనిస్వాంతం బెట్టిదో, యెవ్వఁ డె
ట్టి నిదానంబున నుండువాఁడో, యెవఁ డేరేవన్ వచింపంగ నే
ర్చునో చక్కంగనువాఁడె తేఁడు; పరుఁడేరూపంబునన్ మోసగిం
చునో యారీతిని మోసమొందు నతఁడే సూ, ప్రమోదు ధాత్రీస్థలిన్

శా॥ ఏ దేశంబున నెట్టికాలమున నేయేరీతు లర్థంబులో
యా దేశంబున నట్టికాలముల నాయాధర్మరీతిప్రబో

ధాదుల్ సేయక కేవలంబు పరదేశానీకధర్మాను కా
రాదుల్ చేసిన నెట్లు దేశమున శాంత్యానందముల్ నిల్చెడిన్ ?

కం॥ కనవలె ననేక రీతులఁ
దన యధికృతిలో నెసంగు తత్త్వగతులన్
దనవా రని నమ్మెటులై
నను నమ్మమి తోఁచుటయును నరపతికిడుమల్ 121

మ॥ కర ముద్యోగులు నమ్మియుండఁ దగి దక్షత్వంబు పొల్పొంద నే
ర్పరు లాధీరుల గూఢచారుల గ్రహింపం గల్గి వేర్వేఱ నె
ల్లరు సత్యస్థితులన్ గ్రహించుకొని తెల్పన్ జేఁడు నారాళిచే
వరధీశక్తిని సత్యశోధనము సల్పన్ లేమిఁ గీడే యగున్ 122

మ॥ ప్రజలం దేయొకవంత తోఁచినను దద్బాధన్ స్వకీయంబుగా
సుజనస్తుత్యనృపాలుఁ డెంచి వడిఁ బో జూచుట ప్రయత్నంబులన్
నిజకారుణ్యముచేతఁ బ్రేమను జనానీకాత్మరాజ్యంబు నే
లు జయాఢ్యుం డయి, కేవలాసిని ప్రజన్ లోఁగొన్నఁదా నిల్చునే!

మ॥ దశశీర్షామలవాగ్విభాకలితుఁడై తద్వేదశీర్షప్రస
క్తిశుభత్వం బది లేమి రావణుఁడు ధాత్రిన్ లోకవిద్రావణా
యశమున్ బొంది నశించెఁ గావున వివేకానందదంబైన వే
దశిరోబోధితమార్గముం గనక వంతల్ దీఱునే యెరికిన్ ? 125

చం॥ మనుజుల యందునైక్యతయు మంజులతన్ సువివేకముస్ శమం
బనుపమలీలఁ బెంపఁగలఁ యోగమశీర్షప థంబు జొచ్చు వో
ఘనతరమౌ సమస్యలు వికావికలై సన గాఁ బ్రమోదవా
ర్ధిని జన మెల్లఁ దేలరొకొ ప్రేమరసైక విభాపప్రపూర్ణులై !125

మ॥ సరిగా వర్తిలుమంచి చెష్టలనుఁ గాంచం గల్గి స్వార్థంబు లే
కురుమర్యాదల స్వీయధర్మముల నెంతో శ్రద్ధ వర్తింప కి
ద్ధరణిన్ సంతకముల్. బొనర్పఁగల మంత్రంబట్లు లుద్యోగులున్
నరనాథుల్ మనుచున్న శాంతియెటు కానన్ వచ్చు వంతల్ వినా?

ఉ॥ వర్గము లెన్ని యున్న జనవారము మోదముఁ బెంచు శక్తులన్
నిర్గతముం బొనర్చుచు వినిర్మలరీతి నెసంగి దుష్టసం
సర్గము లేక స్వీయవిధిఁ జాగి పరస్పరవృద్ధిఁ గోరుచో
స్వర్గమె యై మహీతలము భాసిలదొక్కొ ప్రమోదధామమై ! 127

మ॥ వినుఁడే నామతిమంతుపుత్రుడఁ బురిన్ వీడ్కొంచు నిక్కార్య మిం
దున సాధింపఁగ వచ్చి యుంటి నిటు లిందున్ వాడ మా రాణి తా
ల్చునగల్ తెచ్చితి, నెంచురీతిగఁ బనుల్ పూర్ణంబుగా నయ్యె దై
వనియోగంబున, నెంచి చూడు మిట భూపా! కీడు మేల్పిందునన్

శా॥ ఏరీతిన్ భవదీయసౌధమున కే నేతెంచి యే మేమి నే
నీరీతిన్ గొనిపోవఁ గల్గితినొ లో నింతేని యూహింపకే
మీ రుద్యోగులు చూపుపత్త్రముల నెమ్మిన్ నమ్మి శిక్షింతు, రీ
ఘోరం బాగతి నెంద ఱొందిరొ వితాకున్ మీ యనాలోచన్ ?

కం॥ నాఁ డట మీ రడిగిన యా
యేడవయఁశమున బదులు నే వచియింపన్
నేఁ డిట నవసర మనుకొన
జాడలు తెలియంగ నగుటఁ జక్క నెఱిగినన్. 130

మ॥ వరమానీంద్రనుతపరిపూతపథభాస్వచ్చారి వీరేంద్రకే
సరి ముద్రం బడి నా కొసంగఁబడు నాజ్ఞాపత్త్రముల్ గాంచు మో
ధరణీనాయక! ఈసభాస్థలిని మద్రితూర్థమై లక్ష లుం
డిరి మత్సైనికు లన్యవేషముల మన్నేత్రాజ్ఞఁ బాలింపఁగన్" 131

## అభినందనము.

మ॥ కడు నిశ్శబ్దముగా నియుక్తగతిఁ దైక్ష్ణ్యం బుప్పతిల్లన్ నిలం
బడి శాతాయుధహస్తు లెందఱొ సభామధ్యంబునం, దంతనే
వడిఁ గూర్చుంచిరి, నాటకంబువలె జస్వాంతుండు నేతత్ప్రిజల్
పడ దిగ్భ్రాంతి నశాంతి నుంతయు సభాభాగంబునన్ దోపమిన్

మ॥ అతినిర్విణ్ణగతిన్ సభాసదులు తేఁ డాకాంక్ష నీక్షించి రు
ద్ధృతవీరేంద్ర హరీంద్రదత్త విలసల్లేఖాలలామున్ మహో
ద్ధతసంవర్ధననామ సద్విజకులోద్దాముఁ యశఃకాము సం
స్తుతవిద్యాగుణధాము నిస్తులిత సద్రూపప్రభారామునిన్. 133

శా॥ ఆ నిశ్శబ్దము భంగ మొందగ మహోద్యత్ప్రీమ జన్వాంత పృ
థ్వీనాథుండు వచించె మంత్రిసుతు తెల్విన్ మెచ్చుచుఁ దండ్రి నెం
తేనిఁ మించఁగఁ జాలు ధీవిపులుఁ డం చీరీతి సుస్వల్పకా
లానర్ వింతగ నింత చిత్రకథ లీలన్ వ్రాలం జేయుటన్. 134

శా॥ "నే రూపింపఁగఁ గోరియున్న విషయానీకంబు రామాపురిన్
ధారాళంబుగ నుంట వింట, నవి తద్రాజన్య చిత్తంబునన్
దేరం గోరియె యట్లు వ్రాసితిమి, యీదృగ్భంగి వర్తిల్లె, నే
నారాజ్యంబునఁ దెల్పగోరినవి వ్యాఖ్యానింతు మీరల్ వినన్ 135

మ॥ అతిసౌందర్యరమాలలాము యగు వారాంగనన్ గూడ ను
ద్ధతలీలన్ బురమధ్యమందుఁ గలసౌధంబందుఁ దా నొక్కఁడే
మతిమంతుం డెప్డు డేఁగుచుండునఁట, భామారత్న మా వేశ్య యు
యితరున్ గైకొన, దామెయే యసతులం దిట్టలు యోజించిన

మ॥ మతిమంతుఁ ధృతిమంతు వెప్పుడిని నమ్మం గల్గు నమ్మేదినీ
పతి యమ్మంత్రిని సర్వవేళలను దద్వ్యాకార్యావ్యత్యాస్వాదనా
రతినై స్వీయగృహంబునం దునుపఁ దద్రాజ్యకరిమ్మున్ గర
ర్మితఁ బొందంగనియుండుటఁ, గులట శంకానాశంబు యిల్లాండ్రలోన్

మ॥ నృపుకంటెఁ గల రాజ్యకార్యముల నన్నింటను మహామంత్రియే
యుపయుక్తుండయి కర్తయై విభుఁడునయ్యూ భోక్తయైయుండుటన్
విపరీతంబె యనామకుం డయినఁ జేనిన్ మన్న లేకున్న య
ట్లుపమింపన్ గడుఁ గీలుబొమ్మగ నతం డుంటన్ మహామంత్రికిన్!

శా॥ కాంతాస్యందన చందనాస్తపహితభాగ్యం బంత యాజేని దం
డెం తేఁ జొక్కి సుఖించు ధీయుతుఁడు మంత్రీంద్రుండునై యుంటచే

సుంతే జంకఁగ నేల వి_త్తయుతుండై చూపట్టినన్ బేదయౌఁ
జింతింపన్ నృపుఁ డన్న; నున్న,విభవశ్రీభో_క్త కా కుంటచేన్!139

ఉ॥ భాసురపాండితీగరిమ భవ్యమతి ప్రతిభావిభూతి గా
ర్వ్యాసమునై పుణీపటిమ నన్నిట మిన్నగ వన్నెఁ గన్నవాఁ
డాసచిపుండు నమ్మిన ధరాధిపు మోసముఁ జేసి తత్పతిన్
వాసిగఁ గొన్న వేసడముఁ బండితకాసర మన్న దోసమే ? 140

చం॥ తగులుచు నీచకార్యముల దాని నెవండు నెఱుంగ రంచు నేఁ
దగుదు నటంచు నగ్రమగుస్థానమునన్ సభయందుఁ బొంది య
వ్వగ నటు నివ్వటిల్లు సచివప్రవరుల్ సభయందుఁ బొల్పు వే
పిగ ననరాదె, నీచుఁ డయి వి లస్థానము నాక్రమించుటన్! 141

చం॥ తనగృహమందు రాజ్యమునఁ దస్కరయు న_ర్తిలుచున్న దేని నెం
చనుఁ గన దిద్దలేక కడుఁ జక్కఁగ గడెను గ్రొలుచుండు నా
ఘనన్నృపు గడ్డెఁ గ్రొలు నొకగాడిదగా వచియింపఁ బోలదే!
యనుపమ రాజ్యమున్ పడుట నష్టలు గదెను లేమి యెందులన్!

మ॥ ఎకసక్కెమ్ముగ నిట్లు తెల్పుటను నే కీర్తి నానాఁడు తే
లికనున్ వ్రాసితి, నొక్కచిత్రకథ యుం బన్ని సంవర్ణనం
బొక రీతిం దెలివిన నిరూపణము సేయున్ దీసి, నీరెంటిలో
బ్రకటం బౌగితిఁ గాంచఁగా నగుచు భావ్యం బేదో మీరెల్లరున్"

కం॥ అని జన్యాగ్రాం పనుపుయుఁ
గని సంపస్థనుఁ డమేయగౌరవమున ని
ట్లని బదులు పలుకఁ దొడఁగెను
కని సభ్యులు వింత నందఁ గౌతుక మెసఁగన్. 144

శా॥ "ఆసౌధంబున నున్న లేమ విషకన్యన్ గూర్చి యీభూపుఁ డిం
దీసా రొప్ప వచించుచున్న, దతఁ డెన్నేమాఱు ల గ్రేఁగుఁ దా
నాసౌధంబున కెందు కేని, బురమధ్యంబందునం గ్రాలు నే
యాసౌధం బది మంత్రి వేశ్య యగుచో నారీతి! నూహింపుఁడీ!145

శా॥ దిక్చక్రమ్ముల నద్వితీయగతి దీప్తిన్ గాంచు విజ్ఞానమున్
వాక్చాతుర్యము శాస్త్రపాండితియు దివ్యప్రౌఢియుం బ్రౌఢస
మ్యక్చింతన్ గలనాడుతండ్రిపయి నీర్ష్యన్ గాక యె ట్లొప్పు నీ
దృక్చండప్రవిమర్శనంబు, నిజమున్ దెల్పన్ గనం గోరు చోన్ !146

గీ॥ ఇట్టి యీర్ష్యాజనిత మైనవట్టిదుష్ప
వార్తమీఁదనే యాధారపడును కాఁడు!
యన్యవిషయంబు లెల్ల బిట్టరసి చూడు!"
ననుచు లీలగ ఖండించె నవ్విబుధుఁడు.

ఉ॥ "మీరలు కోరి యుండినవి మేమసమంజసతిం జూపఁగా
నేరక, చేరి, మేము మిము నెమ్మని జూపఁగఁ గోరుకొన్నచో
మీరలు వానిఁ దెల్పగఁ దమిన్ జతనం బొనరింప భావ్య మో
సారవిచారధీర ! సువిశాలగభీరమనోబ్జభాస్కరా! 147

మ॥ అమితంబౌ తనరాజభక్తి నతులంబౌ దేశభక్తిన్ స్వగే
హము దేహమ్మును లెక్కసేయని మహాత్యాగంబునన్ శత్రునా
గ్రము స్థానంబుఁ గొనంగఁ బన్నిడికుతంత్రశ్రేణినిన్ జీల్పయ
త్నములన్ మున్ను గభీరు ధీరమణికిన్ మద్వందనస్తోమముల్ 148

మ॥ కడు మోమోటమి నాదినుండియు స్వవర్గంబందు నుద్యోగ మి
చ్చెడి చో నీచుల శక్తిహీనతతినిన్ జేర్పించి యుంటన్ గదుం
గడుఁ గష్టంబయి స్వీయరక్షణపరాక్రాంతిప్రతీకారముల్
కడగండ్లన్ గడుఁ బొంది యుండిరిగుభూకాంతుండు దన్మంత్రియున్

ఉ॥ ధర్మపథంబునన్ జయముఁ దార్కొనలేనిజనంబు లాశతో
ధర్మము వీడి యన్యులనధఃకరణం బొనరింపఁ గోరి యే
కర్మము లేనివారి బలిగాఁ గొని యున్నతి నొందఁ గోరి దు
ష్కర్మముఁ బూని ధూర్తులయి కారియఁ బెట్టుదు రెల్ల దేశములన్

చ॥ అపఁడుశ మంది, యున్నబల మంతయుఁ గోల్పడియున్న వైరితో
నపరిమితంపుశౌర్యమున నహంక్తికమార్గము చే నెదుర్చ్చవ

ర్గపువడి నాఁపనోపఁ గడుఁ గష్టము నొందెడుమంత్రి తేననే
నిపు డుపయుక్త మీఁగతిని నింత యొనర్చుటఁ జింత యయ్యెడిన్

గీ॥ ఒక రొకరియున్నతిని జూచి యోర్వలేక
యొక రొకరిఁ గ్రిందు చేయఁగా నూని యిట్లు
హీనగతి నెల్ల రుంటచే నిట్లు నేను
జయము నొందితి లేనిచో శక్య మగునె? 153

ఉ॥ ఏరికి వారు ధర్మగతి నెంతయు నిల్చి పరస్పరోన్నత
స్ఫారమతిన్ స్వదేశఘనభాగ్యవివర్ధనకారు లైనచో
నేరికి దుర్నిరీక్ష్యగతి నెంతయు దేశము వన్నె కెక్కు దు
ర్వారపరాక్రమోగ్రబలభాసురమై కడు నగ్రగణ్యమై 154

శా॥ చింతింపన్ బ్రభునాజ్ఞయున్ జనకునాశీర్వాదమున్ రుక్మిణీ
కాంతామేయకృపాకటాక్షము మహోగ్రం బలంబీయ నే
నింతల్ చేయఁగ వీలుగాంచినదిగా కేనంతశక్తుండనే!
పంతం బూనకుఁ డేనవార్యగతి సల్పన్ బూనునాచేష్టలన్ 155

చం॥ అని క్షణ మూరకుండిన సభాంతర మందలి మర్త్యులందు స్తో
త్రనినద మప్రమేయజయరావము భూమినభోంతరంబు నిం
డ, నతులరక్తి నాన్నృపుఁడు నవ్యసుమంబుల మాలచేత నా
తనిఁ గడు గౌరవించెను ముదంబున నెల్లరు మేర మీఱఁగన్ 156

కం॥ బహువిధపక్షములందలి
మహితులు సంవర్ధనుని సమంజసవిద్యా
మహిమకు మోహితులై హిత
విహితముదాఁ బొగడి రతని వేనోళ్ల సభన్ 157

గీ॥ నరపతియు వివిధప్రజానాయకులును
హితిము ప్రియమునుఁ దనర వీరేంద్రకేస

రికి లిఖించిరి చిన్న లేఖక నొకండు
నుభయమైతిరియుఁ జిరకాల మొప్పురీతి 158

శా॥ తద్విద్వద్విభవమ్ముఁ దద్విమలతన్ దద్ధర్మమన్మజ్ఞతల్
దద్విఖ్యాతవచో విలాసరుచి నేతచ్చాతురీరీతులల్
దద్వైశద్యము నొంది యెల్లరునుఁ దద్దన్ దిక్కుకోఁ బెద్ద లే
తద్విరిష్ణుని నుంపఁ గోరి రొకయబ్బం బచ్చటల్ లేఖకల్ 146

మ॥ తతదీప్తిల్ గొని యేఁగె రామపురి కేతన్మంత్రి, రాజాజ్ఞ, ను
ద్ధతమౌ వైభవ మొప్పఁ గానుకలతోఁ దద్యామినీమాధురీ
యుతు విద్యాన్వితు సద్యశఃకలితు భవ్యోల్లాససంపూతు న
మ్మతిమన్మంత్రిసుతున్ బ్రియాసహితు సమ్యక్సద్గుణత్రాణనిల్

## మంగళమహా శ్రీ

శ్రీనగభవాధిప ప్రాచి ప్రాసరసీరుహావిశేషతరిమోహకరనాయకా !
దీనజనపాల పరిదీప్తగుణజాల మునిదేవగణగోల రణభీకరా!
మానిజనకీర్తిత సమస్తవిధసద్గుణ సమగ్రచరితాన్వితబలాకరా !
భానుకులతేజ శ్రితపాలిరఘురాజ జనరంజక రామ విభుమా రామా!

ఇది శ్రీరామానుకంపాకటాక్షులగు కవితార్ధ్యరేయ కౌండిన్య
గోత్రపవిత్ర విప్రకులాలంకార శ్రీ ముత్యవంశపయఃపారా
వారరాకాసుధానిలయ శ్రీకామేశ్వరాంబా
సూర్యనారాయణ గుణ గేయ తనయ
విబుధవిధేయ శ్రీసుబ్బరాయప్రణీత
సంవర్ధననామకావ్య తృతీయ
సముల్లాసము సర్వశ్రేయము
సంపూర్ణము.

# తప్పొప్పుల పట్టిక,

| పుట | పంక్తి | తప్పు | ఒప్పు |
|---|---|---|---|
| (1) | 9 | సమంజసలు | సమంజసము |
| (2) | 5 | భేషా | దేషా |
| (2) | 10 | ధేర్చు | దేర్చు |
| (2) | 11 | శక్తి | సక్తి |
| (2) | 15 | న్క్త్రైయిత | శోభిల్లునీక్త్రైత |
| (2) | 16 | గ్రినీ | గ్రిణీ! |
| (3) | 2 | గన్యము | గమ్యము |
| (3) | 3 | తుతి | తుది |
| (3) | 6 | దివ్వా | దివ్యా |
| (3) | 12 | లఘు | లగు |
| (8) | 22 | విమర | విమల |
| (9) | 5 | బ్రాంత | భ్రాంత |
| (12) | 5 | భృసం | భృశం |
| (13) | 3 | ద్యపాప్తి | ద్యతాప్తి |
| (14) | 15 | సప్ప | సత్ప |
| (15) | 8 | దావాహ్ని | దావవహ్ని |
| (16) | 3 | మనసును | మనస్తను |
| (16) | 16 | గరిమ | గరిష్ఠుఁ |
| ,, | 20 | మహార్త | మహాత్త |
| ,, | 22 | లాతగన్ | లైతగన్ |
| (17) | 3 | నిషతర్ధ | నిషదర్ధ |
| ,, | 17 | హృనయా | హృదయా |
| (18) | 3 | గుర్లిల | ఘుర్లిన |
| ,, | 7 | ద్గనినిఁ | ద్గతినిన్ |
| 3 | 5 | తత్ర్ధలుల | తత్స్థలుల |
| ,, | 6 | కక్షణ | కర్షణ |
| 13 | 2 | బ్రాజితు | భ్రాజితు |
| 17 | 2 | బనుచు | బనుచున్ |
| 21 | 21 | పొల్సు | పొల్చు |

| | | | |
|---|---|---|---|
| 24 | 10 | కర్కాస్పుడై | |
| 25 | 2 | ప్రిజోధ | ప్రాబ |
| 26 | 6 | పఙ్ఞ | పజ్జ |
| 28 | 17 | దృరదృష్ట | దురదృష్ట |
| 31 | 23 | పైతృత | పైతృక |
| 35 | 6 | తదు స్థల | తదు క్షల |
| 38 | 8 | గెఱచి | దెఱచి |
| 45 | 17 | విఃపొంక | లింపొంద |
| 46 | 18 | నసియు | నవియు |
| 47 | 1 | మెఃన్ను | మిన్ను |
| 49 | 13 | న్నియు | ఇన్నియు |
| ,, | 14 | ట్రిదుట | కట్టెదుట |
| 52 | 3 | పత | తత |
| 54 | 11 | పుటి | పుట్టి |
| 56 | 9 | నరాయతి | నరాతి |
| 59 | 17 | కాయంను | కాయంబును |
| 61 | 2 | తెల్విన్ | తెవ్విన్ |
| ,, | 10 | జ్ఞాన | జ్ఞాన |
| ,, | 16 | బోచ్నుట | బోల్చుట |
| 62 | 10 | జంతాన్వీక | జీనానీక |
| ,, | 18 | గభీరత్వము | గభీరత్వము |
| ,, | 24 | భీతిధుండు | భీతిదుండు |
| 63 | 4 | నల్యాత్ప | నల్వొప్ప |
| 66 | 8 | లానర్ | లానక్ |
| ,, | 26 | మంత్రీంధ్రుడు | మంత్రీంద్రుడు |
| 68 | 10 | వెమ్మని | నెమ్మది |
| 69 | 12 | గ్రింబలం | గ్రింబాబలం |
| ,, | 22 | డాబాగడి | గాబాగడి |
| 70 | 3 | మన్మజ్ఞ | మర్మజ్ఞ |
| ,, | 10 | పన్మంద్రి | మన్మంత్రి |